ఆంధ్రసచిత్రవార

పత్రిక

౪౦ పై.


20-2-70



[illegible]

ప్రతి సంవత్సరం ఆంధ్ర సచిత్ర వారపత్రిక సినిమా బాలెట్ నిర్వహిస్తున్న విషయం పాఠకులకు తెలిసినదే. ఈ సంవత్సరం సినిమా బాలెట్ నిర్వహణలో 'సింథాల్' టాయిలెట్ సబ్బు తయారుచేసే గోద్రెజ్ సోప్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు కూడా పాల్గొంటున్నారు.

ఆంధ్రసచిత్రవార పత్రిక సింథాల్ పోటీ



మొదటి బహుమతి రు 2000

రెండవ బహుమతి రు 750

మూడవ బహుమతి రు 500

ఇంకా ఆకర్షణీయమైన 25 కన్సొలేషన్ బహుమతులు

అంతేకాక బాలెట్ నిర్వహణ మరింత ఆకర్షణీయంగా ఉండటానికి ఒక పోటీని కూడా సంకల్పించడం జరుగుతోంది. పోటీలో నెగ్గినవారికి ఎన్నో బహుమతులు ఇవ్వబడతాయి. వాటి వివరాలను ఈ పేజీలో చూడవచ్చు.


ఈ పోటీలో పాఠకులందరూ ఉత్సాహంతో పాల్గొని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాము.

పోటీ నిబంధనలు

● ఈ పోటీలో పాల్గొనడానికి ప్రవేశరుసుము లేదు. ఒకరు ఎన్ని ఎంట్రీలనైనా పంపవచ్చును. కానీ ఒక పోటీదారునికి ఒక బహుమతికి మాత్రమే అర్హత ఉంటుంది ● ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంచికలలో ప్రచురించిన బాలెట్ పత్రాన్నే ఉపయోగించాలి ● పూర్తిచేసిన ప్రతి బాలెట్ పత్రంతో ఒక సింథాల్ సబ్బు (పెద్దది లేక మీడియం) రేపర్‌ను జతపరచి పంపాలి ● పోటీకి గడువు తేది 28-2-1970. ● గోద్రెజ్ సోప్స్ ప్రయివేట్ లిమిటెడ్, వారి వ్యాపార ప్రకటన సంస్థలు, ఆంధ్రసచిత్రవారపత్రికలలోని ఉద్యోగులు ఈ పోటీలో పాల్గొనటానికి అర్హులు కారు ● న్యాయ నిర్ణేతల నిర్ణయం ఒకటే

మూడవ పేజీ చూడండి

ఈ 25 కన్సొలేషన్ బహుమతులు పొందినవారిలో పదిమందికి ఆంధ్రసచిత్రవారపత్రిక మూడు నెలలపాటు ఉచితంగా పంపబడుతుంది. మిగతా పదిహేను మందికి గోద్రెజ్ సబ్బులు, అలంకరణ సామగ్రి గల ఆకర్షణీయమైన బహుమతి పాకెట్లు అందజేయబడతాయి.



యుద్ధరంగంలో అగ్నిజ్వాలలమధ్య ఆత్మీయులైన యిద్దరు ఆదర్శ జీవుల ప్రణయగాథ
అన్నపూర్ణా పిక్చర్సు
జై జవాన్
దర్శకత్వం
డి. యోగానంద్
నిర్మాత
దుక్కిపాటి మధుసూదనరావు
SARASWATA NIKETAN
VETAPALEM

ఉత్తరాలు

క థ లు

'ప్రయాణం'లాంటి కథ గత దశాబ్దంలోగా రాలేదని మా భావన.

ప్రకాష్—విజయలక్ష్మి—ప్రభావతి (హైదరాబాద్)

*　　*　　*

"అద్దె బతుకు" అన్న కథ చాల బాగుంది. 'మనుష్యులు—మమతలు' సీరియల్ కథను ఈవారం చాల చక్కగా నడిపించారు.

యరబాటి నారాయణరావు, (పెద్దవలి)

వ్యా సా లు

మా కార్యాలయానికి అందిన ఉత్తరాన్ని యథాతథంగా వేస్తున్నాము. —సం.

"మత కుల వ్యవస్థ లేని దేశం భారతదేశం" అని పటాటోపంగా చెప్పుకోవటమేకాని తీరా చూస్తే మన్కు అది ఆచరణలో ఎక్కడా కనిపించదు. భేదాలు పాటించొద్దు అంటూ ధర్మోపన్యాసాలు ఇస్తూనే కుల విచక్షణతోనే తమకులం వారిని ఉన్నత పదవుల్లోకిఎక్కించడం మన రాష్ట్రంలోనే కలదు. అది తెలంగాణాలో మరింత హెచ్చుగా ఉంది.

తెలంగాణా సమస్య గూర్చి మీరు నిర్వహించిన వ్యాస రచన పోటీలు తృతీయ బహుమతి నొందిన శ్రీమతి టి. వినోదా కృష్ణగారి వ్యాసం నన్ను ఈ వుత్తరానికి ప్రేరేపించింది వారి వ్యాసం ఆలోచనాత్మకంగా ఉందికాని మరింత వివరంగా ఉంటే బాగుండేది. ఆ సమస్యను స్త్రీలే చక్కగా అర్థం చేసుకోగలరనేది నా వ్యాసం ఋజువు చేస్తోంది.

ప్రత్యేక తెలంగాణా ఏర్పడితే అగ్ర కులాల వారి అధికారంలో క్రింది తరగతులవారు అణచి వేయబడతారని వారు తమ వ్యాసంలో పేర్కొన్న అంశం వగ్న సత్యం. వారు ఈ అంశంగూర్చి మరింత వివరిస్తే బాగుండేదేమో.

తెలంగాణాలో అగ్ర కులాలవారి నియంతృత్వ అధికారం కొనసాగుతుందనే కఠిన సత్యాన్ని ఎవరూ కాదనలేరు. ఒకప్పుడు బ్రాహ్మణులు క్రింది తరగతి ప్రజలపై అధికారం చెలాయించగా ఇప్పుడు వారు కూడా రెడ్డి, వెలమ దొరల నియంతృత్వ అధికారంలో క్రింది తరగతుల్లో ఒకరైనారు. రజాకార్లకు భయపడి చచ్చిన పాముల్లా ఆ కాలంలో నడిచిన రెడ్డి, వెలమ దొరలు ఈనాడు అవకాశవాదంతో పైకి వచ్చి దిగువ కులాలవారిని అణగద్రొక్కుతూ తమ అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలనుకొంటున్నారు.

ఈనాడు ఉభయ తెలంగాణా ప్రజల సమితిల్లోనూ కీలకమైన పదవుల్లో రెడ్డి, వెలమ దొరలే ఉండటం ఇందుకు నిదర్శనం. ప్రత్యేక తెలంగాణా ఏర్పడితే పదవులకోసం ఇప్పుడే గాలి మేడలు కడుతూ చిన్నపదవినుంచి పెద్ద పదవిదాకా తమ కులాల వారినే భర్తీ చేసుకోవడమే ఈ రాబందుల అధికార దాహం, అవకాశవాదం తెలుపుతుంది.

చివరకు ఆ మధ్య పోటీ తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి ప్రివెంటివ్ డిటెన్షన్ క్రింద అరెస్టు కాగా ఆయన స్థానంలో ప్రసిద్ధ కవి, స్వాతంత్ర్యయోధుడు శ్రీ కాళోజీ నారాయణరావ్‌ను ఎన్నుకోవాలని కొందరు సూచించారట. కాని ఆ స్థానం మరొక కులంవారికి పోనివ్వడం ఇష్టంలేక కాబోలు మరొక "రెడ్డి" ని ఎన్నుకొన్నారు.

దీనికి వ్యతిరేకంగా వ్రాస్తున్న నేను "ఆంధ్ర" ప్రాంతానికి చెందిన వ్యక్తిని అనుకోవడం పొరపాటు. నూటికి నూరు పైసలు తెలంగాణాకు చెందిన యువతినే. ఈ వ్యాసాన్ని అందిస్తూ పై కులాలవారు ఉత్తరాలవర్షం కురిపించగలరని అందుకు సంపాదకులు తట్టుకోజాలమని ఈ వ్యాసం ప్రకటించడం మానుకొంటారని నాకు తెలుసు. కాని ఈ రాబందులకు చిన్న కులాలవారు ఎలా బలైపోతున్నారో చూసి ఆవేదన భరించలేక రాస్తున్నాను. అంతేకాని ఆ కులాలకు చెందినవారిపై ద్వేషభావంతో కాదు.

ఒకవిధంగా ఆలోచనలు రేకెత్తించిన వ్యాసం రాయడానికి కారకురాలైన శ్రీమతి టి. వినోదా కృష్ణగారికి నా కృతజ్ఞతలు...

చంద్రలేఖ, (హైద్రాబాదు)

ఒ క వి జ్ఞ ప్తి

ఆంధ్రప్రదేశ్‌లో సరయిన విద్యాసౌకర్యాలు లేక ఎందరో పట్టభద్రులు ఎంతో కర్చులకి లోనయి ఉత్తర, మధ్య భారతదేశ ప్రాంతాలకి వెళ్లి చదువు కొనటం రెండు దశాబ్దాలుగా చూస్తున్నాము. ఈ ప్రాంతాలలో విద్యాభ్యాసం ప్రాంతీయ భాషలలో జరగటం మొదలవటం వల్ల ఇక్కడ సౌకర్యాలు కూడా తగ్గిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో తగినన్ని విద్యాసౌకర్యాలు ఎందుకు లేవు? మనది ప్రజాస్వామ్యం

సవ్యమైన పెంపకానికి రక్తి
బోర్న్‌విటా శక్తి!



ఎదిగే వయసులోని చదువుకొనే పిల్లలకు రోజువారీ భోజనంవలన
చేకూరే శక్తి చాలదు. వారికి కలిగే శక్తి అంతా చదువుల్లో ఆటల్లో
హరింపు అయిపోతుంది. పిల్లల సవ్యమైన పెంపకానికి సరియైన
పోషణకు అధిక శక్తి చాల అవసరం. తగిన శక్తిని
సమకూర్చేందుకు వారికి ప్రతిరోజూ బోర్న్‌విటా
ఇవ్వాలి. బోర్న్‌విటాతో పిల్లలు ఆరోగ్యంగా
ఉత్సాహంగా ఉండగలరు.
రుచికరమైన శక్తి పోషకమైన బోర్న్‌విటా కోకో, పాలు,
మాల్ట్, పంచదారల సంతులిత మిశ్రమము. మరి దీనిని,
తయారుచేసేవారు—క్యాడ్‌బరీస్



శక్తి, ఉత్సాహం — మరియు రుచికోసం క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా!

ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి' ఆంధ్ర సచిత్ర వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము.— సం॥

కొత్తగా కథలు రాసేవారికి ఒక అపూర్వ అవకాశం

మీ రచనలు పత్రికలలో ప్రచురింప బడక పోవటానికి, వాటిలో ఏవో కొన్ని చిన్న చిన్న లోపాలు వుండటమే కారణం. ఇటువంటి లోపాలను ప్రఖ్యాత రచయితల సహకారంతో సరిదిద్దుకొనటానికీ, వారి సలహాలు పొందటానికీ "స్నేహాలయ"లో సభ్యులుగా చేరండి

వివిధ ప్రాంతాలలోని రచయితలు, విద్యావంతులు, నటులు, కళాకారులలో కలం స్నేహానికి, వ్యక్తిగత పరిచయానికి స్నేహాలయ సభ్యత్వం ఒక చక్కని మార్గం. వివరాలకు 30 పైసల స్టాంపులు పంపుతూ 'ఎం వి ఎస్ బ్రహ్మ, ఆర్గనైజర్. స్నేహాలయ, 16–3–10, పూర్ణానందంపేట, విజయవాడ 3' అని వ్రాయండి.

ఉత్తరాలు

ప్రజాస్వామ్యంలో అందరికీ సమానమయిన అవకాశాలు ఉండాలి. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకి తగినన్ని అవకాశాలు లేవు.

తగినన్ని అవకాశాలలో ఏర్పడేందుకు కావలసిన చర్యలు తీసుకోమని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్యాభివృద్ధిపట్ల శ్రద్ధ ఉన వారందరిని ఉద్దేశించి ఈ విజ్ఞప్తి చెయ్యబడుతోంది.

రాజకీయ, పరిపాలనాధికారులకి

పరిశ్రమలలో, వ్యవసాయంలో జరుగుతున్న అభివృద్ధి మీ ప్రజ్ఞని నిరూపిస్తున్నాయి. అయితే, ఉన్నత విద్యాభ్యాసానికి కావలసిన సౌకర్యాలని నెలకొలిపే ప్రయత్నాలు లోపిస్తున్నాయని అనక తప్పదు. ఉత్తర రాష్ట్రాలలో పట్టభద్రానంతరం లభించే అవకాశాల లెక్కలు సేకరిస్తే మన రాష్ట్రం ఎంత వెనుకబడిఉందో తెలుస్తుంది. తక్కిన రాష్ట్రాలతో సరితూగేట్లయినా చూడవలెనని మిమ్మల్ని కోరుతున్నాము. అది జరిగిన నాడు ఆంధ్రులు గర్వించదగిన నాడు కాగలదు.

విద్యావేత్తలకి

ప్రస్తుతం పరీక్షల పద్ధతిలో కొన్ని లోపాలవల్ల ఎందరో ఉన్నత విద్యాభ్యాసానికి నోచుకోవటంలేదు. ఉన్నత విద్యాభ్యాస సౌకర్యాలు విరివిగా అందరికీ లభించే ఉదారమయిన విధానాన్ని మీరు అనుసరించాలి. కేవలం పరీక్షలలో క్లాసులని గురించి పట్టించుకుంటే ఎందరో విద్యార్థులకి తగినన్ని అవకాశాలు దొరకకుండా పోతాయి.

ఉపాధ్యాయులకి

ఉజ్వలమయిన విద్యాభ్యాసం తర్వాత మీలో ఎందరో ఉపాధ్యాయవృత్తిని స్వీకరించారు. ఇది గొప్ప వృత్తి. కానీ, నేటి కాలేజిలలోని పరిస్థితులవల్ల మీ విద్య రాణించటంలేదు. పట్టభద్రానంతరం విద్యాభ్యాసం ఉంటే కాని మీ కృషి ఫలించదు. దానిని ఏర్పాటు చెయ్యటానికి మీరు తోడ్పడాలి.

తలిదండ్రులకి

స్వంత రాష్ట్రంలో మీ బిడ్డలకి ఉన్నత విద్యాభ్యాస సౌకర్యం లభించేందుకు తగిన కృషిని మీరూ చెయ్యాలి.

దాతలకి

పట్టభద్ర స్థాయికే కాక పయిస్థాయిలకి కూడా విద్యాసౌకర్యాలు కలిగించే ఉదారదానాలు మీరు చెయ్యగలరని ఆశిస్తున్నాము. ఇంత దానం చేసినవారు మరికొంత కూడా చెయ్యాలని మా కోరిక

విద్యార్థులకి

'అడిగితే గాని అమ్మయినా పెట్టదు' అంటారు. మీ సమస్యలని గురించి పెద్దలకి చెప్పుకుని వారి సహాయ సానుభూతులతో మీ లక్ష్యాల సిద్ధించేట్లు ప్రవర్తించాలి.

ఎస్. సుబ్బారావు, (ప్రవాసాంధ్రుల తరపున)●

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 20–2–'70

శ్రీ సౌమ్యనామసం॥ మాఘ శు॥ చతుర్దశి శుక్రవారం

సంపుటము : 63 సంచిక : 23

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్


సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము,
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక


కమ్యూనిస్టులు చెడ్డవాళ్ళేం కారు
మార్కిస్టులూ అంత చెడ్డవాళ్ళేం కారు
కానీ, మీ బిడ్డను
అతను పెరగ నంటున్నాడు
కొత్త పోటీ!
మధ్యప్రాచ్య దేశాలు మళ్ళీ మనవన్నాయి
రష్యా
అమెరికా
అరబ్బులు
ఇస్రాయెల్

అన్నం గిన్నెలు నింపేదెవరు?

ఇటీవల ప్రధానమంత్రి ఇంట్లో ఒక సమావేశం జరిగింది. ఉత్తరప్రదేశ్‌లో శ్రీ సి. బి. గుప్త మంత్రివర్గాన్ని పడగొట్టటం ఎలాగ అని ఈ సమావేశంలో చర్చించారు. ఈ చర్చలో విలువైన ఉపాయాలని సూచించిన వారిలో ప్రముఖులు ప్రధానమంత్రి కాంగ్రెసు అధ్యక్షులు బాబూ జగజీవనరావ్, ముఖ్యమంత్రిగా ఉద్దేశించబడిన పండిత కమలాపతి త్రిపాఠీ, కాంగ్రెసు కార్యదర్శి మేడమ్ ఇందిరాగాంధిగారి ఆటమ్‌బాంబు పండిత బహుగుణ), ప్రధానమంత్రిగారి విదేశమంత్రి రాజా దినేష్‌సింగ్.

ఉద్దేశం లేదు

మర్నాడు మేడమ్ గాంధిగారు, తమకి శ్రీ గుప్త మంత్రివర్గాన్ని పడగొట్టే ఉద్దేశంకాని, ఉపాయం కాని లేదని అన్నారు. శ్రీ గుప్త మంత్రివర్గంతో సహజీవనం కోరినట్లయితే వారు ప్రస్తుతం ఉ. ప్ర ఎందుకు ఇంత జోరుగా పర్యటిస్తున్నారు? ఉ. ప్ర ప్రభుత్వం నిలకడగా ఉంది బీహారులో, ప బెంగాలులో ఎంతో అస్థిమిత పరిస్థితి ఉంది. అక్కడ పర్యటించటానికి ప్రధానమంత్రికి ఇంతదాకా తీరిక కలుగలేదు. (ఈ 'లేఖ' 3—2—70 తేదీ కంది—సం.) పశ్చిమ బెంగాలు పరిస్థితి ఎలా ఉందో పెర్సివల్ జోన్స్ అనే అతను "న్యూస్టేట్స్‌మన్" పత్రికలో రాశాడు. కొన్ని అంశాలు—

"కలకత్తాలో ఎవరిని కలిసినా కలవకపోయినా మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రమోద దాస్‌గుప్తని కలిసి తీరాలని విన్నాను. కలిసిన తర్వాత బెంగాలు రాజకీయాలలో మార్క్సిస్టుల పార్టీ బుద్ధికుశలతకి ఇదే ముఖ్యకారణం అని గ్రహించాను. అక్షరలా అనకపోయినా, ఐక్యసంఘటన ప్రయోజనం ఏమిటన్నట్లు ఆయన మాట్లాడారు. కాంగ్రెసు దేశమంతటా చీలిపోయి ఉంది కాబట్టి కాంగ్రెసు ప్రతిపక్షంగా ఉండేకూటమి అనవసరం అన్నారు. చిన్నచిన్న పార్టీలవారందరూ మేడమ్ గాంధిగారికి దగ్గిర అవుతారు గాని మార్క్సిస్టులు మాత్రం దూరంగా ఉంటారు— శ్రీ దాసిగుప్త అభిప్రాయంలో ఆమె మరొక బూర్జువా రాజకీయవాది, అంతే. ప్రస్తుతం ఐక్యమత్యం అవసరం అయితే అది భూస్వాములనీ, పెట్టుబడిదారులనీ ఎదిరించే ఐక్యమత్యం మాత్రమే అవుతుంది అని ఆయన అన్నారు. అంటే, మీ పార్టీ వంటరి అయిపోతుందా, అని అడిగాను. ప్రజలకి దూరం కానంతసేపూ పార్టీ వంటరి అయినా ఫరవా లేదని ఆయన అన్నారు.

"కేరళలోలాగ చిన్న ఐక్య సంఘటన ఏర్పడినా బాధ లేదని ఆయన అన్నారు. 'ఇదంతా కేవలం రాజకీయ గణితంకాదు', అని వాక్యం ఆయన విడమరచి చెప్పారు. 'కార్మికులు, రైతులు మునుపటికన్నా కూడా ఇప్పుడు మార్క్సిస్టులనే బలపరుస్తున్నారు. (జర్నలిస్టులు, ఇతర పరిశీలకులు ఈ నమ్మకాన్ని బలపరుస్తున్నారు) మార్క్సిస్టులని తొలగించాలని ఎవరయినా చూస్తే కార్మికులు, రయితులు కలగచేసుకుంటారు' ఆయన కలకత్తాని చీల్చివేస్తాము అని ఉండవచ్చు. కలకత్తాలో అల్లరులు చూసినవారు శ్రీ దాస్‌గుప్త ఉద్దేశం ఏమిటో గ్రహించగలరు. ఈ మధ్య జరిగిన ఒక పార్టీ సమావేశంలో శ్రీ నంబూద్రిపాద్‌ని అంత త్వరగా అధికారాన్ని వదులుకున్నందుకు మందలించారని వింటాము.

విచిత్రం

ప్రస్తుతం ప్రభుత్వం విచిత్రంగా నడుస్తోంది. మంత్రివర్గం అంతులేకుండా కలుస్తూ ఉంటుంది. ఒక్కొక్క సమావేశం రోజంతా నడుస్తుంది. ఈ సమావేశాలు కేవలం రోజువారీ విషయాలకే సంబంధించినవి కాని రాజకీయ విభేదాలకి సంబంధించినవికావని కొందరు అధికారులు అంటారు. రాజకీయ సమస్యలని గురించి 'శాంతి చర్చల'లో మాట్లాడుకుంటారుట. అసలు మార్క్సిస్టువర్గాలలో విభేదాలని బట్టే అంతా జరుగుతుందని కొందరు అంటారు. శాంతిని గురించి శ్రీ దాస్ గుప్తని అడిగ్గా ఆయన 'ఏమి శాంతి?' అని ఎదురు ప్రశ్న వేశారు కొంచెం ఘాటుగా. 'ఐక్య రక ప్రభుత్వం' అని శ్రీ ముఖర్జీ అన్నమాటలని ఉపసంహరించేవరకూ పరిస్థితి మారదని ఆయన అన్నారు. నేను శ్రీ బాసుని కలుసుకున్నప్పుడు ఆయన ఇంకొక విధంగా మాట్లాడారు "అసలు ఏమీ లేదు. ఇప్పుడు ఏదీ విడిచి పోలేదు. తప్పు ఎక్కడ జరిగింది, ఎవరిది తప్పు అని ఆలోచించి తర్వాత రాజీ చేసుకోవాలి.

"మార్క్సిస్టులు పదవిలోనే ఉండగలుగుతారని నా నమ్మకం. ఎప్పుడు అప్పుడో బహిరంగా తనదే పయి చెయ్యి అని నిరూపించి శ్రీబాసుని ముఖ్యమంత్రి చేసుకుంటారు. ఢిల్లీ దీనికి అన్ని కిందా అడ్డు పడుతుంది. పశ్చిమ బెంగాల్ కదిపితే కమ్యూనిస్టు రాజ్యం అయిపోతుంది. 1917లో లెనిన్‌కన్నా, 1949లో మావ్‌కన్నా ప. బెంగాలులో శ్రీ దాస్‌గుప్త బలంగా ఉన్నారు. అయితే ప. బెంగాలు ఇంకా స్వతంత్రరాజ్యం కాదు. స్వతంత్ర రాజ్యం కాలేదనిపిస్తుంది"

శ్రీ జోన్స్‌కాని, ఆయన పత్రికకాని పెట్టుబడి దారుల పక్షంవారు కారు. ఆయన వ్యాసం చివరలో అన్నారు," అన్నంగిన్నెలు నింపటం ప్రథమ కర్తవ్యం. మార్క్సిస్టుల వల్ల ఇది వీలుకాకపోతే అదని కాంగ్రెసు వారయినా చెయ్యాలి. ప్రాముక. అయినా చెయ్యాలి కానీ, ఎవరో ఒకరు చెయ్యటం కావాలి, మున్ముందుకి", అని.

ప. బెంగాలులో ఏమి జరుగుతోందో భారత ప్రభుత్వానికి తెలుసు. అయినప్పటికీ ప్రధానమంత్రి ఉ. ప్ర. గుజరాత్‌లో చేసినటువంటి పర్యటన ప. బెంగాలులో చెయ్యటం లేదు. వేరు గుజరాత్, ఉ. ప్ర. రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలే ఉన్నాయి. ఇవి మేడమ్ ఇందిరాగాంధిని [illegible] క్రితం ప్రధాన మంత్రిగా ఎన్నుకున్నాయి.

అన్నం గిన్నెలో

బీదవారి అన్నం గిన్నెలని నింపుతున్నది ఎవరు? బొంబాయిలో ప్రధానమంత్రి వర్గంవారి కాంగ్రెసు సమావేశం తర్వాత దారిద్ర్యం భారతదేశాన్ని వదిలి వెళ్ళి పోయిందా? శ్రీ గుప్త బదులు శ్రీ కమలాపతి త్రిపాఠీ ముఖ్యమంత్రి అయితే దారిద్ర్యం వెళ్ళి పోతుందా?

[illegible] పోగొట్టే మంత్రి శక్తి [illegible] లో లేదని ప్రధానమంత్రిగారే ఒకసారి వ్యాఖ్యానించారు.

శ్రీ గుప్త మంత్రివర్గాన్ని పడగొట్టటం [illegible] మేడమ్ గాంధి వదులుకున్నారు. [illegible] లక్నోలో జరిగిన [illegible] సమావేశంలో మేడమ్ ఇందిరాగాంధి తమ భృత్యులయిన పండిత కమలాపతి త్రిపాఠీతో శ్రీ గుప్త ప్రభుత్వాన్ని నాశనం చెయ్యవచ్చునని [illegible] జారీ చేశారు.

[illegible] భారతదేశం వదలి వెళ్ళనున్నారు. ఆయన [illegible] గాంధీ పుట్టిన భూమిలో గాంధీతత్వం పోయిందని చెప్పటానికి ఆయన సంకోచించలేదు.

ఈ సందర్భాన్ని [illegible] కూడా [illegible]. ఈ వారం ఢిల్లీలో అల్పసంఖ్యాక వర్గాల పరిస్థితి అభివృద్ధి సమావేశం ఒకటి జరి

గింది. ఈ సమావేశం ఉద్దేశాలు నెరవేరేందుకు ఒక కమిటీ సృష్టింపబడింది. ఈ కమిటీ సభ్యులు శ్రీ అబ్దుల్లా, శ్రీ జయప్రకాశ నారాయణ, పండిత సుందరలాల్, శ్రీ షా నవాజ ఖాన్. శ్రీ షా నవాజ ఖాన్ తీవ్ర మతవాది. ప్రస్తుతం ఆయన పని బాగుంది. పండిత సుందర్‌లాల్ కమ్యూనిస్టు. షేక్ అబ్దుల్లా సంగతి అందరికీ తెలుసు. శ్రీ జయప్రకాశనారాయణ గురించి ఎక్కువ మాట్లాడటం అనవసరం.

భారతీయులే

సమావేశం జరుగుతూ ఉండగా షేక్ అబ్దుల్లా భారతీయుల సమస్యలు భారతీయులే తీర్చుకోవాలి కాబట్టి బాద్‌షాఖాన్ బయటికి వెళ్లటం మంచిది, అన్నారు. ఖాన్ నవ్వుకుంటూ శాలువ చుట్టుకుని వరెండాలోకి వెళ్లిపోయారు. ఇదంతా సరదాగా జరిగింది.

రంగస్థలం మూడు భాగాలన్నమాట కుడివయిపు షేక్ అబ్దుల్లా, పీర్ ముష్తాక్ అహమ్మద్, శ్రీ షా నవాజ్‌ఖాన్, కర్నల్ జైదీ, డా. అబ్దుల్ అలీవ్ పీర్ ఖాసిమ్, ఇతర మహమ్మదీయులతో కూర్చున్నారు.

ఎడమవయిపు శ్రీ నారాయణ 'అధిక సంఖ్యాకుల' వర్గాన్ని కనిపెడుతూ కూర్చున్నారు.


మధ్య (వరెండాలో, బాద్‌షా ఖాన్, శ్రీమన్నారాయణ, శ్రీమతి నారాయణ కూర్చున్నారు.

షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ అన్ని మతాల వారూ కలిసి మహాత్మా గాంధి ఆశయాలకోసం కృషి చేయాలన్నారు. భారతదేశంలో ఏ సంస్థ నెగ్గాలన్నా అధిక సంఖ్యాకవర్గం వారి సహకారం, ప్రోత్సాహం కూడా ఉండాలన్నారు కాశ్మీరు సమస్య పరిష్కారం అయితే భారతదేశంలో పరిస్థితి మెరుగు అయి పాకిస్తాన్‌తో సంధి కుదురుతుంది అన్నారు.

ఈ సమయంలో శ్రీ జయప్రకాశ నారాయణ, పండిత సుందరలాల్ వేదికదగ్గరికి వచ్చి తమ సమాలోచనలలో ఏముందో చెప్పారు పండిత సుందర్‌లాల్ అధిక సంఖ్యాకవర్గం వారు తమ బాధ్యతలని ఏవిధంగా నిర్వహించలేదో చెప్తూ మూడుసార్లు కన్నీరుపెట్టి మాట్లాడలేకపోయారు.

సమావేశం ఉద్దేశాలు నెరవేరేందుకు సృష్టింపబడే సంస్థ స్వరూపాన్ని నిర్ణయించే బాధ్యత ఒక 'అడ్‌హాక్' కమిటీకి వప్పచెప్పాలని బాద్‌షాఖాన్ అన్నారు. ఈ కమిటీకి శ్రీయుతులు నారాయణ, షా నవాజ్‌ఖాన్, షేక్ అబ్దుల్లా పేర్లు సూచించబడ్డాయి. ఎవరో పండిత సుందర్‌లాల్ పేరు సూచించారు. దీనిని వద్దని అనాలని ఎవరికీ అనిపించలేదు. ●

మహామేధావి మహాపురుషుడు బెర్ట్రాండ్ రస్సెల్




'సజీవంగా కలిగిన అనుభవాలని మొత్తంమీద వాటి అవశేషం ద్వారా అనుమానించి తెలుసుకోవచ్చు, కాని ఈ అవశేషం వాటికన్నా ఎక్కువ ప్రామాణికమయినదని ఎందుకు ఊహించాలి?' అని జాన్ బవల్ తన ప్రపంచ చరిత్ర సంగ్రహంలో అడుగుతాడు. చచ్చిపోయిన వారి ఆలోచనలని తెలిపే మాటలని చదివి ప్రయోజనం ఏమిటి? అది ఇటువంటి సందేహాలని తెలిపే మాటలకన్నా ఎక్కువ కాదేమో! కొన్ని సంవత్సరాల క్రితం సిడ్నీ హూక్ తో బెర్ట్రాండ్ రస్సెల్ అభిప్రాయాలని గురించి జరిపిన వాదంలో ఈ రకం ప్రశ్నే ఉదయించింది. మనుష్యులకి ఆత్మలు లేనప్పుడు మానవజాతి నశించితే మాత్రం ఏమిటని ఒక సందర్భంలో హూక్ అడగగా రస్సెల్— మన పూర్వీకులు ఇలా అనుకుని ఉంటే మనం ఇప్పుడు ఉండముకదా, అని సమాధానం ఇచ్చాడు! ఈ సమాధానం యొక్క బాగోగులని చూచి చెప్పగలిగే తెలివితేటలు అతి సామాన్యుడయిన ఈ విలేఖరికి లేవు కాని, అది ఎంతో గొప్పది అనిపించింది? ఒక్క మనిషి మాటలద్వారా అతని అనుభవాలని అనుమానించి అయినా తెలుసుకొనగలిగితే కొంతవరకూ ఆ అనుభవాలలో పాల్గొన్నట్లు. బెర్ట్రాండ్ రస్సెల్ కన్నా తెలివిగలవారు పుట్టలేదు అంటె అతిశయోక్తి కాదేమో. గణిత శాస్త్రంనుంచి వివాహ జీవితంలో నీతి దాకా అతను తన అతి నిశితబుద్ధితో అనుశీలించి విపులంగా చర్చించని విషయం లేదు. అయితే, సామాన్య మానవులకి తత్వశాస్త్రంలో, అటువంటి ఇతర రంగాలలో రస్సెల్ సాధించిన వాటికన్నా నిత్యజీవితంలో అందరూ ఎదుర్కొనే ఎన్నో విషయాలని గురించి అతను చెప్పినవే గొప్పవిగా తోస్తాయి. ఒక మహామేధావి వాటిని గురించి ఏమి చెప్పాడా అనే కుతూహలం కలిగితే రస్సెల్ మాటలు చదివి ఎన్నో కొత్త అనుభూతులకి లోనవవచ్చు. కాని, రస్సెల్ కేవలం మేధావి మాత్రమే కాదు ఏ విధంగా చూసినా మహాపురుషుడనతగ్గవాడు. తన ఆదర్శాలకి జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి. ఉట్టి మాటలతో కాక చేతలతో కూడా అన్నిరకాల అన్యాయాలని, అజ్ఞానాన్ని నిర్విరామంగా ఎదిరించినవాడు ఫిబ్రవరి 2వ తేదీ నాడు జ్వరంతో హఠాత్తుగా చనిపోయేదాకా బుద్ధి నైశిత్యాన్నిగాని కార్యదీక్షనిగాని ఏ విధంగా కోల్పోనివాడు. (కొన్ని సంవత్సరాల క్రితం అతని ఆరోగ్యాన్ని గురించి ఒక విలేఖరి అడగగా — నేనెప్పుడూ నాకిష్టమయిన వాటిని ఆరోగ్యం పేర తినటం, తాగటం మానుకోలేదు, అన్నాడు. కొన్ని మాసాల క్రితం వెలువడ్డ వార్త ప్రకారం ఆయన ప్రతిరోజూ ఏడు 'డబల్' విస్కీలు తాగేవాడుట! అంటే, ఒక పెద్ద సీసాలో సగంకన్నా ఒక 'డబల్' ఎక్కువ అన్నమాట! ఒక పెద్ద సీసాలో 12 ఉంటాయి!!) స్త్రీ జనోద్ధరణ, శాంతికోసం కృషి (యుద్ధాన్ని ఎదిరించటంవల్ల రస్సెల్ కారాగృహవాసంకూడా అనుభవించాడు), మితిమీరిన దేశాభి

(63వ పేజీ చూడండి)

ఎవరు గొప్ప? ఎవరు అర్హుడు?

క్షేమేంద్రుని బృహత్కథా మంజరి కథలు

అనువాదం: తిరుమల రామచంద్ర



ఉదారాశయుడయిన విక్రమసేనుడు ఆ శవాన్ని మళ్ళీ చెట్టుమీదినుంచి దించి భుజంమీద వేసుకొని నడక సాగించాడు బేతాళుడు అతనితో మరల సంభాషణ మొదలుపెట్టాడు.

రాజా, ఒక విచిత్రవిషయం చెబుతాను విను. అంగదేశంలో విష్ణుస్వామి అనే బ్రాహ్మణుడు వుండేవాడు అతడు చాలా ధనవంతుడు అతనికి ముగ్గురు కుమారులు వుండేవారు వారంతా యువకులు, సుఖవంతులు.

విష్ణుస్వామి యజ్ఞం తలపెట్టి యజ్ఞంకోసం ఒక తాబేటిని తీసుకొని రమ్మని కుమారులను మహోదధికి పంపాడు. తండ్రి ఆజ్ఞాపాలకులయిన ఆ కుమారులు సముద్రానికి వెళ్ళారు అక్కడొక పెద్ద తాబేటిని చూశారు. అది చెడ్డకంపు కొడుతూంది. తాకడానికి వీలులేకుండా జిగట ఓడుస్తూంది. అందువల్ల జుగుప్సతో వారు దానిని పట్టుకోలేక పోయారు.

'రూపం ఇలా వుండడంవల్ల తాబేటిని చిక్కినా పట్టుకోలేక పోయాము. మన తండ్రి దీక్షాభంగం కావడంవల్ల తప్పక అధోగతికి వెళ్ళుతాడు. ఇదిగో నీవు పట్టుకోవోయి నేను పట్టుకోలేను. అప్పే, దేవుడా నీకే గట్టివాడివి, పట్టుకోగలవు. నేను చేతకానివాణ్ణి' అని వారు చాలసేపు తమలో తాము మాట్లాడుకూ వుండిపోయారు

'తమ్ముడూ నేను నారీచంగుణ్ణి. స్త్రీల విషయం ఏమైనా అడుగు చెబుతాను. అన్నయ్యా నేను భోజనం చంగుడిని. భోజనం సంగతిని అడుగు. చెబుతాను నేను శయ్యా చంగుడిని. పడకల సుఖం గురించి అడుగు చెబుతాను ఇలాటి నీచకర్మ చేయలేను. నేను గొప్ప అంటే నేను గొప్ప' అని వాళ్ళు తమలో తాము పోట్లాడ సాగారు.

'అయితే, మనం ఈ విషయం తేల్చుకోడానికి ఈ సమీపంలోనే వున్న విటంక నగరాధీశ్వరుడయిన ప్రసేనజిత్తు వద్దకు వెళ్ళదాం మనగొప్పదనం ఆయనే నిర్ణయిస్తాడు.' అని వారొక నిర్ణయానికి వచ్చారు

'అయ్యా, మీరు ఈ రాత్రి విశ్రాంతి తీసుకోండి, ఇక్కడ రేపు నా నిర్ణయం తెలుపుతాను, మీలో ఎవరుగొప్పో?' అని ప్రసేనజిత్తు వారిని గౌరవించి చెప్పాడు.

రాజు ఆ రాత్రి అందరికీ కమ్మని భోగి వంటకంతో విందు చేయించాడు భోజన చంగుడు నవకర్పూర సౌరభాలు విరజిమ్మే అన్నాన్ని చూసి ముఖం చిట్లించుకొన్నాడు బియ్యపు అన్నం మల్లెపూవుల రాశిలాగ తెల్లగా వుంది. కాని, అతనికి ఏదో చెడు వాసన కొట్టింది ముక్కు మూసుకొని పోయింది. 'ఏదో పీనుగు కంపు కొడుతున్నది' — అని భోజనం చేయకనే మానివేశాడు

రాజు తర్వాత ఆ బియ్యం ఎక్కడ పండింది, ఎలావచ్చింది విచారణ చేశాడు. అది శ్మశాన సమీపంలోని మడిలో పండినదని తెలుసుకొన్నాడు. 'నిజంగా ఇతడు భోజన చంగుడే.' అనుకొని ఆశ్చర్యపడ్డాడు.

నారీచంగుని పరీక్షకోసం ఆ రాజు

ఒక దాసిని పంపాడు. అది కలువకన్నుల సుందరి. ఆమె మెడలో వేసుకొన్న పూలదండలకు తుమ్మెదలు జుమ్మంటూ మూగుతూ ఆమె నడకకు అడ్డుతగులుతున్నాయి. నవ్వుతూ, సవిలాసంగా ఆ దాసి నారీచంగుని పక్కవద్దకు వచ్చి నిలబడింది. ఎవ్వరూ ఆమెను దాసి అని అనుకోరు. సాక్షాత్తు రాణి అనే అనుకుంటారు.

దాసీవి దగ్గరికిరాగానే నారీచంగునికి పాడుకంపు కొట్టినట్టయింది. వెంటనే లేచి చేత్తో ముక్కు మూసుకొన్నాడు. వాంతికి వచ్చినట్టయింది. ఉమ్మివేయడానికి త్వరగా శయ్యాగారం వెలుపలికి వెళ్ళాడు. 'ఏమికర్మ! ఈ పాపిష్టిది మేకలకంపు కొడుతూంది. చచ్చాను.' అని అరవడం మొదలుపెట్టాడు.

రాజు నారీచంగుని కేకలు విన్నాడు. ఆ దాసీదాని పుట్టుపూర్వాలు విచారించాడు. 'చిన్ననాడే తల్లి చనిపోయింది.

...బృహత్కథామంజరి

అందువల్ల నన్ను మేకపాలతో పెంచారు' అంటూ సిగ్గుతో తలవంచుకుంది ఆ దాసీది.

'ఇతడు నిజంగానే నారీచంగుడు సుమా!' అని అనుకున్నాడు ప్రసేనజిన్మహారాజు.

ఇక శయ్యాచంగుని పరీక్ష వచ్చింది. రాజు అతనికి ఏడువరుసల బూరుగుపత్తితో చేసిన పక్కను పడుకోడానికి ఏర్పాటు చేశాడు. కాని, అతని ఒళ్ళు ఒకచోట గుండ్రంగా ఎర్రగా కందిపోయింది. 'అబ్బ, పక్క ఏమీ సుఖంగా లేదు. ఈ వెంట్రుక చంపి వేసింది.' అంటూ అతడు నిద్రలేక నిట్టూర్పులు విడుస్తూ కూర్చున్నాడు రాత్రల్లా.

రాజు ఆశ్చర్య పడ్డాడు. 'వీడు నిజంగానే శయ్యా చంగుడు' అనుకున్నాడు.

తర్వాత, రాజు వారివిద్యకు మెచ్చి బాగా డబ్బిచ్చాడు. ఆ బ్రాహ్మణ కుమారులు సుఖంగా అక్కడే వుండిపోయారు.

అక్కడ అంగదేశంలో వారి తండ్రి క్రతు భంగ మయినందుకు భార్యతోపాటు అనశన వ్రతం చేసి మరణించాడు అనశన వ్రతంతో ఆయన జపయజ్ఞాలు పవిత్రమై పోవడంవల్ల స్వర్గం లభించింది.

బేతాళుడు ఈ కథచెప్పి మాయతో అతనికి మోహం కలిగించేట్టుగా ప్రవర్తిస్తూ, 'రాజా, తలిదండ్రుల హత్యాదోషం ఆ కుమారులలో ఎవరిమీద పడుతుంది? వీరిలో ఎవరు చంగుడు?' అని ప్రశ్నించాడు.

'భోజన చంగుడు, నారీ చంగుడు హేతువులచేత నిర్ణయించదగిన కౌశలం కలవారు. శయ్యాచంగునికి ప్రత్యక్షంగానే వెంట్రుకతో దేహం కందిపోయింది గనుక, ప్రత్యక్ష నిరూపణ జరిగింది. అందువల్ల అతడే వారు ముగ్గురిలో గొప్పవాడు. కౌశలం తక్కువగా వున్న వారిద్దరికే తలిదండ్రుల హత్యాదోషం తగులుతుంది' అని విక్రమసేనుడు అన్నాడు.

రాజుకు మౌనభంగం కలుగగానే బేతాళుడు కనిపించకుండా మాయమైపోయి, మునుపటిలాగే శింశుపావృక్షానికి వ్రేలాడుతూ కనిపించాడు.

విసుగన్నది లేని వసుధాధిపుడు మళ్ళీ శవాన్ని చెట్టునుంచి దింపి భుజంమీద వేసుకొని బయలుదేరాడు. బేతాళుడు మళ్ళీ ప్రారంభించాడు.

రాజా, ఈ కథ విను ధర్మానికి ఆటపట్టు, లక్ష్మికి నివాసభూమి, స్మృతికి స్మృతి, సంపదలకు సదనం, స్వర్గానికి సదృశం అయిన ఉజ్జయిని అనే పురి ఉంది. అది రాజధానిగా పుణ్యసేనుడనే రాజు పాలించేవాడు. అతనికి హరిస్వామి అనే బ్రాహ్మణుడు కొలువు చేసేవాడు. అతడు చాల విఖ్యాతుడు

అతనికి దేవస్వామి అనే కుమారుడు, సోమప్రభ అనే కూతురు వున్నారు. దేవస్వామి శ్రుతి పారగుడు, సోమప్రభ మన్మథ లక్ష్మి మూర్తిభవించినట్టు వుండేది

'తండ్రీ నన్ను విజ్ఞానికి గాని

డాక్టర్ కబుర్లు

నాడి లేకుండా ఉంటుందా?

కొన్ని విషయాలలో కొందరికి మణికట్టువద్దా, మెడవద్దా నాడి తెలియదు. ఇటువంటి వారి రక్తపుపోటుని కొలవటం



కష్టం. ఈ రకం లోపం సాధారణంగా 15-39 వయస్సు ఆడవారిలో అధికంగా కనిపిస్తుం వీరికి దృష్టిలోపం రావచ్చు. (రక్తప్రానం మారినా చేతులలో కాళ్లలో మార్పులు తక్కువ. విశేషమయిన లక్షణాలు కనిపించవు.) ఒక నిముషంపాటా చూపు పోవచ్చు ఇది క్రమంగా అధికం అవుతూ ఉంటుంది. నుంచుంటే, నడిస్తే ఇంకా ఎక్కువ కావచ్చు, కళ్లముందు ఉంచిన చేతివేళ్లే కనిపించక పోవచ్చు. చికిత్స కష్టం. ఈ మధ్య రక్తనాళాల ఆపరేషన్‌ల వల్ల కొంత అభివృద్ధి సాధిస్తున్నారు.

హెచ్. ఎల్. హెర్షెన్‌సోవ్
(కాహీరయిటు,

[illegible] 'పెళ్ళిచేయి' అని ముద్దుగా ఆమె తండ్రిని కోరింది.

ఇలా వుండగా, దక్షిణం నుంచి ఒకరాజు ఉజ్జయినిపై దండెత్తి వచ్చాడు. పుణ్యసేనుడు మంత్రులతో ఆలోచించాడు. 'ఈ రాజుకు బాగా అనురాగం గల మంత్రులున్నారు. శూరుడు. ధనమూ అపారంగా వుంది. అందు వల్ల దాన భేద దండోపాయాలతో ఇతనిని జయించడం సాధ్యం కాదు. సామంతోనే సాధ్యుడు. అందువల్ల బుద్ధిమంతుడయిన దూతను ఇతనివద్దకు పంపుదాము' అని పుణ్యసేనునికి మంత్రులు ఆలోచన చెప్పారు.

మంత్రుల మాటలతో పుణ్యసేనుడు హరిస్వామిని దూతగా శత్రురాజు వద్దకు పంపాడు. హరిస్వామి వర్చస్వి, గుణవంతుడు.

హరిస్వామి వెంటనే శత్రురాజు శిబిరానికి వెళ్ళాడు. అతనితో సంధి కుదుర్చుకొని, కొంతసేపు వుండగా, ఒక బ్రాహ్మణుడు వచ్చి, 'మీరు, మీ కుమార్తెను నాకు ఇచ్చి వివాహం చేయండి' అని కోరాడు. ఆ బ్రాహ్మణుడు సుందరుడుగా వున్నాడు

'మిత్రుడా, నేను జ్ఞాని విజ్ఞాని శూరులలో ఎవరికన్నా నా కుమార్తెను ఇస్తానని మాటయిచ్చాను. మరొకరికివ్వను. నామాట, ప్రతిజ్ఞ దృఢము యింది.' అని హరిస్వామి అతనికి సమాధానం [illegible]

ఆ మాటలు విని ఆ యువకుడు [illegible] విజ్ఞానం అతనికి చూపాడు. దానితో హరిస్వామికి మూడు లోకాలూ కనిపించాయి. అతడు ఆ యువకుని విజ్ఞానానికి అశ్చర్యపడి 'నీకే నా కుమార్తెను ఇస్తాను' అని మాట యిచ్చాడు.

ఇది ఇలా వుండగా, శూరుడు, ధీమంతుడు, కృత శస్త్రాస్త్ర పరిశ్రముడు అయిన ఒక విప్రుడు హరిస్వామి కుమారుడు దేవస్వామి వద్దకువెళ్ళి 'మీ చెల్లెలిని నాకు ఇవ్వండి' అని కోరాడు.

'జ్ఞాని విజ్ఞాని శూరులలో ఎవ్వరికో ఒక్కరికి ఆమె లభిస్తుంది' అని దేవస్వామి అనగానే, ఆ విప్రకుమారుడు [illegible] చూపాడు. అనేక మల్లవంచార్యుడయిన అతని అసత ధనసున్ను చూచి దేవస్వామి 'నీకే నా చెల్లెలిని ఇస్తాను' అని మాట ఇచ్చాడు.

అలాగే జ్ఞాని ఒకడు తల్లివద్దకువచ్చి తన విద్యాజ్ఞాన ప్రభావం చూపాడు. ఆమె అతని జ్ఞానప్రభావానికి ముగ్ధురాలయి తన కుమార్తెను అతనికే యిస్తానని మాట యిచ్చింది.

వివాహలగ్నం ఏడవరోజున నిర్ణయించారు. లగ్నం సమీపించింది. హరిస్వామి తన కుమార్తెను ఉజ్జ్వల భూషణాలతో అలంకరించాడు. జ్ఞాని, విజ్ఞాని, శూరుడు ముగ్గురూ వివాహానికి తరలి వచ్చారు. కాని కన్యక కనిపించలేదు. ఎంత వెదికినా కనిపించలేదు.

తండ్రికి చాల దుఃఖమయింది. కన్నులలో నీళ్ళు నిండాయి. జ్ఞానిని పిలిచి 'జ్ఞానీ, చెప్పు నాకుమార్తె నీ ఎద్దకే వచ్చిందే, ఎక్కడికి వెళ్ళింది? చెప్పు' అని ప్రశ్నించాడు.

'విప్రోత్తమా ఆమె సౌందర్యానికి [illegible] ఆమెను అపహరించాడు. [illegible] వింధ్యాటవి చేరాడు.' అని అన్నాడు.

విజ్ఞాని వెంటనే ఒక వేగ గమనము యిన రథం నిర్మించాడు. ఆ రథం ఎక్కి శూరుడు వింధ్యారణ్యంలో ప్రవేశించి, రాక్షసుణ్ని చంపి, కన్యను తీసుకొని వచ్చాడు.


ముహూర్తం రానే వచ్చింది. అందరూ ఉపకారం చేసినవారే. ఎవరికి పిల్లనివ్వాలో తెలియక తండ్రి భ్రాంతచిత్తుడై ఆలోచిస్తూ ఉండిపోయాడు.

బేతాళుడు ఈ కథ చెప్పి 'రాజా, వీరిలోఎవడు కన్యాకాంతయోగ్యుడో చెప్పు' అని ప్రశ్నించాడు.

'రాక్షసుణ్ని జయించి కన్యను రక్షించిన వాడే అర్హుడు. తక్కిన ఇద్దరూ ఆమెను సాధించడానికి విధి ఏర్పాటు చేసినట్టి వారు.' అని రాజు మౌనభంగం చేస్తూనే సమాధాన మిచ్చాడు.

బేతాళుడు మళ్ళీ అదృశ్యుడైపోయి శింశుపా వృక్షానికి వ్రేలాడినాడు.

(ఇంకా వుంది)



మగువగా మారిపోయిన మగవాని అనుభవాలు!

4

డాన్ పెపిటా సిమ్మన్స్



ఇప్పటి డాన్ పెపిటాసిమ్మన్స్—మాజీ గార్డన్ లాంగ్లీ హాల్.

[మాజీ మిస్టర్ గార్డన్ లాంగ్లీ హాల్ నేడు శ్రీమతి డాన్‌పెపిటా సిమ్మన్స్, మగువగా మారిన మగమనిషి. 'అతను—ఆమె' తన జీవితంలో కలిగిన పెద్దమార్పుని స్పష్టంగా చెప్తున్నాడు. (డి.)

[గతసంచిక తరువాయి]

నేను ఆడదానిగా మారుతున్న మగమనిషిని, తెల్లజాతికి చెందిన వ్యక్తిని. జాన్...పాల్ నల్లజాతికి చెందిన మనిషి. స్థానిక వర్క్‌షాప్‌లో మెకానిక్.

వలపు—తలపు

చార్ల్‌స్టన్ అమెరికా దక్షిణప్రాంతంలో ఉన్న ఊరు. అక్కడ నల్లజాతి పట్ల విద్వేషభావం ఎక్కువ, అందువేత మా ఇద్దరి మధ్యా ఏర్పడిన ప్రేమ బంధం అక్కడివారికి నచ్చలేదు.

నేను ఈ కాలంలోనే ముద్దుపెట్టటం నేర్చుకున్నాను. మరొకరు ముద్దుపెట్టుకుంటే ఎలా ఉంటుందో తెలుసుకున్నాను. నాలో కామ సంచలనం కలగటం గమనించాను.

నా వక్షస్థలం పెరుగుతోంది, అది ఒక పురుషుడికోసం మండి పోతోంది. ఆ పురుషుడు నాకు దక్కుతాడా, అనే అనుమానం కలిగేది. ఎందుకంటే మా ఇద్దరి మధ్యా ఏర్పడ్డ సాన్నిహిత్యం నేను స్త్రీగా మారిపోవటానికి అడ్డుపడేట్టు కనిపించింది.

జాన్స్ హాప్కిన్స్‌లో డాక్టర్లు అతన్ని ఇంకా ఆమోదించ లేదు.

నేను తిరిగి జెండర్ ఐడెంటిటీ క్లినిక్‌కి వెళ్ళేప్పుడు బెరుకుగా వెళ్ళాను.

మానసిక పరీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. శారీరక పరీక్షలు సంతృప్తికరంగా ఉన్నాయి. నా వక్షస్థలం అభివృద్ధి, కేశసంపద బాగా ఉన్నాయన్నారు వైద్యులు.

అందం

డా. మిల్టన్ ఎగర్టన్ ఒక సుప్రసిద్ధ ప్లాస్టిక్ సర్జన్. 'నిన్ను అందంగా

అమ్మాయిగా మారిపోయిన అబ్బాయి స్వీయగాథ!

చేస్తాను' అన్నాడు నా ముఖాన్ని చూసి.

'గమనించ తగ్గేట్లుగా ఉంటే చాలు' అన్నాను తర్వాత నేను ఎదురు చూసిన ప్రశ్న రానే వచ్చింది.

పురుషజాతి పట్ల నాలో ఆసక్తి కలుగుతోందా? ... నా జీవితంలోకి ఎవరయినా ప్రవేశించారా?

'అవునండీ' అన్నాను. అతనిపేరు జాన్‌పాల్ సిమ్మన్స్. అతని ముత్తాతలు బానిసలు. అయ్యా, అతను నల్లజాతివాడు'

ఆ గదిలో ఉన్న శస్త్రజ్ఞులందరూ మాట లేకుండా ఉండిపోయారు కొంతసేపు.

'ఇప్పటికే ఉన్న చిక్కులు చాలవా?' అని అడిగాడు ఒక డాక్టరు

డా. ఎగర్టన్ ముఖకవళికలు మారాయి. 'నేను దక్షిణాదిన పెరిగిన వాడినే' అన్నాడు 'నువ్వు ఎంత ఆడదానిలాగ బతికినా నువ్వు తెలుపు, అతను నలుపు. అతన్ని పెళ్లి చేసుకోవాలని ఉందా?'

'మీరు నన్ను పూర్తిగా మారిస్తే...' అని సమాధానం ఇచ్చాను 'అతను మగవాడు...అతనికి సవ్యమయిన వైవాహిక జీవితం అవసరం. సగం ఆడదానిగా అతన్ని కలుసుకునేబదులు అతన్ని వదిలి వెళ్లిపోతాను...'

'నువ్వు దక్షిణాదిన ఉండకపోయినా, చికిత్స పూర్తికాకముందే ప్రేమలో పడిన ట్రాన్స్ సెక్సువల్ వనితల సమస్యలన్నీ నిన్ను ఎదుర్కొంటాయి' అన్నాడు డా. ఎగర్టన్

కామసంచలనం

'అతను కామానికి సంబంధించినంత వరకూ నీతోపోలిస్తే వయస్సుమళ్లినవాడే. నీలోని కామ సంచలనం 14 సంవత్సరాల ఆడపిల్లలో కలిగే సంచలనం వంటిది. శస్త్ర చికిత్స పూర్తి అయి— నువ్వు ఇష్టపడి — అతన్ని పెళ్లి చేసుకున్న తర్వాత నీ భావాలు మారిపోతే?'

'అవి మారవు,' అన్నాను నేను నిదానంగా.

'అతనే మారిపోతే?...అసలు అతనికి ఆడవారంటే ఇష్టం అని ఎలా తెలుసు?'

నాకు కోపం వచ్చింది. వీరు డాక్టర్లే కాని జాన్—పాల్ పురుషత్వాన్ని శంకించే హక్కు వీరికెక్కడ ఉంది?

ఆనాడు వారి ఉద్దేశం అర్థం అయింది నాలోని మార్పులని గురించి జాన్‌పాల్ విని ఉంటాడు అతనికి నేను 'మగవానిగా' ఇష్టమా? 'ఆడవానిగా' ఇష్టమా?

మగమనిషి కాదు

నన్నెప్పుడూ అతను వనితగానే చూశాడు.

ఒక టెలివిషన్ విలేఖరి అతన్ని 'మగమనిషిని పెళ్లి చేసుకుంటున్నారు కదా ఎలా ఉంది ఈ భవిష్యద్దర్శనం?' అని అడిగాడు

'ఆమె ఎప్పుడూ మగమనిషి కాదు' అన్నాడు జాన్ పాల్.

ఆ ఇంట్లో నేను మగవేషంలో ఉన్నప్పటి నా 'ఫోటో'లన్నిటిని జాన్‌పాల్ దహనం చేశాడు.

అతనిపట్ల నా ప్రేమ నేను స్త్రీని కావాలనే నా సంకల్పాన్ని మరింత దృఢం చేసింది.

స్త్రీత్వానికోసం నేను చేసే ప్రయత్నంలో అతనొక అంశం అయిపోయాడని డాక్టర్లే తర్వాత అన్నారు

నా మీద చివరి శస్త్రచికిత్స చేసే ముందు అతన్ని పరీక్షించాలి అన్నారు. అతన్ని పరీక్షించిన తర్వాత నా కోరిక సిద్ధించటానికి ఎంతకాలం కావాలో నిర్ణయిస్తారుట.

దీనంతటి ఫలితంగా ఒక దక్షిణ కారోలినా నల్ల పురుషుడు నాతో వివాహం కోసం 25 మంది పెద్ద డాక్టర్లని ప్రార్థించవలసి వచ్చిందన్నమాట

అతనికి డాక్టర్లంటే భయం. డాక్టర్లంటే ఆసుపత్రులు, ఆసుపత్రులంటే మరణాలు ..కాని, నా కోసం ఈ పరీక్షకి అంగీకరించాడు

'నన్ను బట్టలు విప్పమంటారా?' అని అడిగాడు మేము మా గమ్యస్థానం చేరే ముందు

గదిలోకి ఒంటరిగా వెళ్లాడు.

నవ్వు

నేను బయట కూర్చున్నాను. అదొక దుర్భర నిరీక్షణ అయిపోయింది. లోపల నుంచి ఒకసారి ఎవరో విరగబడి నవ్వటం మాత్రం వినిపించింది.

చివరికి జాన్ పాల్ నవ్వుతూ బయటికి వచ్చాడు మా వ్యవహారం అంత గొప్పదయినప్పుడు నవ్వటానికేముందని అడిగాను.

'సర్, నన్నేమడిగారనుకుంటావు?' అని ఎదురు ప్రశ్న వేశాడు

'నీతో కలిసి నిద్రపోయావా అని అడిగారు'

'నువ్వేమన్నావు?' అని అడిగాను.

'అదంతా మీ కనవసరం!' అన్నానని చెప్పాడు.

అరగంటతర్వాత డా. ఎగర్టన్ బయటికి వచ్చాడు.

నేను జాన్‌పాల్ — కవుగిలిలో ఉండటం చూశాడు మేమిద్దరం ఏడుస్తున్నాము. నేను కన్నీరు పెట్టటం చూసి అతనూ కన్నీరు పెట్టాడు

డాక్టరు చిరునవ్వు నవ్వాడు ..

'మీరిద్దరూ చక్కటి జంట అనుకుంటున్నాము.' అన్నాడు మాతో.

జాన్‌పాల్ పరీక్షలో నెగ్గాడన్నమాట.

ఉషస్సు—డాన్

ఆరాత్రి మేమిద్దరం జాన్‌పాల్ ఎర్ర తండర్‌బర్డ్‌కారులో షికారు వెళ్లాము. పొద్దు పొడిచేదాకా ప్రయాణం చేశాము. ఇద్దరం ఎర్రని సూర్యోదయాన్ని చూస్తూ ఉండగా అన్నాడు జాన్‌పాల్— 'నిన్ను డాన్ (ఉదయం) అని పిలుస్తాను,' అన్నాడు 'కొత్త దినం ఉదయం...'

డాన్ పేరు మిగిలింది.

సెప్టెంబర్ 23, 1968 నాడు నా ఆపరేషన్ జరగాలని నిశ్చయించారు. అప్పుడు జూలై మధ్యకాలం. నిరీక్షణ కష్టం అనిపించింది కాని స్త్రీలవలె వస్త్రధారణ అలవరచుకొనటానికి వ్యవధి దొరికింది.

మగువగా మారిన ...

అంతదాకా నాకు వస్త్రధారణ పట్ల అంత ఆసక్తి లేదు. అండర్‌వేర్, పాదరక్షలు, గవున్లు ... వీటన్నిటిని గురించి నాకు చెప్పే ఆప్తులు ఆడవారిలో చిన్నప్పటినుంచి తెలిసినవారెవరూ లేరు.. ఇప్పుడు కొందరిని అడగటం ఇబ్బందిగా ఉండేది ...

అంతా ఒకే అంగడిలో కొందామనుకున్నాను. ఇది కుదర లేదు. అన్నీ తప్పు సైజులలో వచ్చాయి.

ఎలాగయితే నేమి, ఒక స్నేహితురాలు శరణు చొచ్చాను. ఆవిడ కొంత మంచి సలహా ఇచ్చింది.

'ఫాషన్లేమీ వద్దు. మామూలువి కొనుక్కో!' అంది. ఎరుపు, పసుపు నాకు బాగా నప్పేవి, నాకు ఇష్టం.

అయితే అండర్వియర్ విషయంలో మాత్రం నా స్నేహితురాలు (రబియా బార్లోగా) నాచేత విచిత్రమయిన వాటినన్నిటినీ ధరింపచేసింది!

ఆసుపత్రికి నేను వెళ్ళినప్పుడు ఆరు అంగుళాల లేసు అంచుగల వైట్ గవున్ వేసుకునేట్లు చేసింది డాక్టర్లు కూడా దీనిని చూసి ఆశ్చర్యపోయారు.

స్లాక్ షర్టులూ, పయిజామా — పంట్లాన్ పిచ్చి నాకు లేదు. నాలో మార్పు పెరిగినకొద్దీ మగవేషానికి సంబంధించిన వాటన్నిటిమీదా రోత పుట్టింది. దీనిని గమనించారు డాక్టర్లు.

హోటళ్ళలో, ఇతర బహిరంగ ప్రదేశాలలో నాకు బిడియంగా ఉండేది.

అందరూ నన్నే చూస్తున్నారనిపించేది.

కాళ్ళు దగ్గరగా ఉంచి కూచోడం అలవాటు కావలసి వచ్చింది ... చేతిసంచీ మరొక కొత్త అలవాటు ... స్టాకింగ్‌లు జారిపోకుండా కట్టటంకూడా ఒక విద్యే...

బ్రాసియర్లు వేసుకుంటే కత్తులు దిగుతున్నట్లు అనిపించేది. క్రమంగా నేను వాడే సైజు మార్చవలసి వచ్చింది.

కాని, ఈ ఇబ్బందులన్నీ, సమస్యలన్నీ భరింపతగ్గవే. ఎందుకంటే, త్వరలో నేను ఆడదాన్ని కాబోతున్నాను.'

(ఇంకా ఉంది)

(కాపీరయిటు)

2—2—70

జి ఎస్. ఆర్, సత్రాగచ్చి
(వ బెంగాల్)

పెళ్లి చేసుకోబోయే వధూవరుల వయస్సులో ఎంత తేడా ఉంటే బాగుంటుంది ?

బొత్తిగా పదిహేన్నాల్గు సంవత్సరం కంటే ఓ ఐదారేళ్లుంటేనే నయం. కాలం జరగను స్త్రీ శీఘ్రంగలిని వయస్సు మించినది అవుతుంది. పురుళ్ళూ పుణ్యాలూ, దైనందిన ఒత్తిడులూ, సమస్యలూ ఆమెని త్వరగా మానసికంగానూ శారీరకంగానూ కూడా పెద్ద దాన్ని చేస్తాయి. పెళ్లయిన పదేళ్లకే అక్కా తమ్ముళ్ల లాగా తల్లీ కొడుకుల్లాగా కనిపించకుండా ఉండాలంటే వధూవరులవయస్సుల్లో కొంచెం తేడా ఉండడమే మంచిది అనిపిస్తుంది.

వడిశెల, రాజమండ్రి

లక్ష్మీజీ, నిస్వార్థం నిజాయితీ, ఆత్మ పరిశుద్ధ్యం శూన్యమైన నేటి నాయకులు, ఏ ఎండకా గొడుగుపట్టే అవకాశవాదులయిన నేటి మన నాయకుల నుంచి మన ప్రధానికి ఏమైనా ప్రమాద ముందంటారా అక్కయ్యా

ఏం మన ప్రధాని నేటి నాయకురాలుకాదా తమ్ముడూ, రాజకీయాలు కొత్తరకం ఆట వాట నిబంధనలు ఆడేవారికి ఆక్షణంలో కాని తెలియవు

జి. ఏ, శ్రీ కూర్మం

ఏమండీ మానవుడు ఎట్టి బాధనైనా భరిస్తాడు గాని చావుకి సిద్ధపడడేం ?

బాధ టెంపరరీ. చావు పెర్మనెంటూ కదూ? అందుకని!

జి. జె. ఎల్, బైతూల్
(మధ్యప్రదేశ్)

ఇంతవరకూ రచయిత్రు లెవరూ సినిమాపాటలు వ్రాసినట్టులేదు ఆరుద్ర గారితో చెప్పి మీరా రికార్డు బ్రేక్ చేయరాదా ?

రికార్డు బ్రేకయింది చిట్టితల్లి హిట్ డైరెక్టరు మధుసూధనరావుగారి శ్రీమతి సరోజిని గారావని చేశారు

కె ఎన్. ఆర్, ఏలూరు

మనిషిని తన జానెడు పొట్టకోసం కష్టపడమని అనేక కష్టాలను జీవితంలో ఎదుర్కోమని భగవంతుడు సృష్టించారు. కాని సుఖం ఎప్పుడు లభిస్తుంది? సుఖాలతో సంతోషించమని ఎప్పుడంటాడు ?

అంటూనే ఉంటాడు చిట్టితండ్రీ, కాని 'కష్టాల కడలి ఎంతో మధిస్తే సుఖాల అమృతభాండంకంట పడుతుంది— అప్పుడు నీకు సుఖం విలువ తెలిసి వస్తుంది.' అని కాబోలు భగవంతుని నమ్మకం

ప్రశ్నోత్తరం

...కె. రామలక్ష్మి....

ఎస్. ఎన్. ఆర్, ఏలూరు

నేటి అలంకారప్రియత వలన సమాజముపై కలిగే ప్రభావముపై మీ అమూల్యమైన అభిప్రాయం ?

ఏముందీ, అలంకార ప్రియత్వం ఉంటే అలంకార వస్తువుల మార్కెట్ పెరుగుతుంది. ఇది ఆర్థికంగా కొనేవాడికి నష్టం అమ్మేవాడికి లాభం!

జె పి. ఆర్, కుంభకోణం

మీ కెలాంటి ప్రశ్నలు యిష్టం ?

ఎటువంటివైనా భరిస్తానుగాని మనుష్యులలో వెకిలితనం భరించలేను.

కె. ఎస్. ఆర్, బెక్కెం

శవసాహిత్యం అంటే పడిపచ్చేవారిలో నే నొకరిని. మరి మీరో ?

శవసాహిత్యం అంటే డిటెక్టివ్ అని మీఉద్దేశ్యం కాబోలు! తెలుగులో వస్తున్నవి చూసి మీరా బిరుదాసాహిత్యానికి అంట కడుతున్నారు అన్యాయం. డిటెక్టివ్ ఫిక్షన్ మెదడుకి పదునిస్తుంది రిలాక్సు అయి హాయిగా ఓపుస్తకం చదువుకోవాలంటే డిటెక్టివ్ చదవాలి. తప్పులేదు నేనంతేచేస్తాను.

ఎస్. ఎస్. ఆర్, మునకి రెడ్డిపల్లి

ప్రస్తుత పరిస్థితులు రాజకీయముగా ఉన్నవికదా ? ఇప్పటివరకు ఈ భూమిపై వెలసిన రాజకీయ నాయకులలో కెల్ల గొప్పవారెవరని మీ ఉద్దేశ్యం ?

ప్రస్తుత పరిస్థితులలోని రాజకీయాలదృష్ట్యా చూస్తే వీళ్లని తలతన్నకల నాయకుడు పుట్టితే. అప్పుడు అతగాణ్ణి తలతన్నగల నాయకుడు పుడితే.. అప్పుడు ఇక్కో, యిది అనంతం!

వి ఆర్. ఎస్, చేబ్రోలు

గాంధీ సిద్ధాంతాలను నేటి రాజకీయ మంత్రులు ఎంతవరకు పాటిస్తున్నారు ?

ఎలా పాటిస్తారండీ మీరు మరీను. మంత్రిత్వం ఉద్యోగం. గాంధి సిద్ధాంతాలో అంటూ నెత్తిన చెంగేసుకు పొమ్మంటారా ఏం?.. గాంధిగారికేం ! పైగుడ్డ లేకుండా కాలక్షేపం చేయగలిగాడు. అంతా అలా ఎలా ఉంటారు?

సోదరి రజని, సికింద్రాబాదు

నేను మరిచిపోవా లనుకున్నా విషయాలు పదేపదే జ్ఞాపకం వస్తుంది. వీటినుండి విముక్తి పొందాలంటే నేనేమి చేయాలి ?

అమ్మా సిస్టర్ రజనీ, అదే జీవితంలోని చేదు నిజం. కొన్ని సందర్భాలలో మరిచి పోవాలనుకున్నది తక్షణం మరిచిపోతే యిబ్బంది. కొన్ని సమయాలలో మరిచి పోకపోతే యిబ్బంది. అందుకే మరిచి పోవడం అన్ని ప్రశ్నలేదు స్త్రీ జీవితంలో. దిగమింగుకుని జీవితం సాగించడమన్న దొక్కటేమార్గం.

ఆర్ బి. కె, శ్రీకూర్మం

ఏమండీ జీవితంలో సుఖ సంతోషాలూ సిరిసంపదలు అశాశ్వతమని తెలిసికూడా మానవుడు వాటికోసం ప్రాకులాడడం ఎందుకో చెప్పకలరా ?

ఏముందండీ మనిషి కదా—జిహ్వాచాపల్యం! చచ్చి స్వర్గనసాధించే రంభాదుల సాన్నిధ్యం సంగతి తరువాత చూద్దాం యిప్పుడీ ప్రపంచంలో సంగతి తెల్చుకుందామని తాపత్రయ పడతాడు పూర్ మానవుడు! వాన్ని తప్పు పట్టకండి సార్.

ఎమ్. ఎస్, ఐరాల

గేయ రచనకు పాటించవలసిన నిబంధన లేవో వివరిస్తారా ?

ప్రస్తుతం మాడగా అలాంటి నిబంధనలున్నట్టు తోచడంలేదు భయపడకండిసార్, రాసేయండి.

పి. ఆర్. ఆర్, ఉండ్రాజవరం

స్త్రీని యాంత్రికంగా చూసిన పురుషుని హృదయం శాంతినిలయం. రచయిత్రిగా సరయిన జవాబివ్వండి.

ఆ శాంతి శ్మశానంలో దొరికే శాంతిలాంటిది కాదు చిగురించని శాంతి. మోడువారినశాంతి. కట్టెలాంటి స్త్రీని గాని యాంత్రికంగా ఏపురుషుడూ చూడలేడు. చూసీ, సహజీవనం సాగించీ— మీరన్న 'శాంతినిలయాన్ని' పొందలేడు . వాజవాబు. పాసుమార్కు లిస్తారని తలుస్తాను!

మద్రాసు సాహిత్యసభలో మీ రచయిత్రులపై మీ సర్వే బాగుంది

కృతజ్ఞురాలిని సాహిత్యం పట్ల నాకు 'మీ' 'మా' తేడాలు లేవు

కె. పి ఆర్, అనంతపురం

నేను జోక్కువేశాను !

అహా అలాగా తెలియనేలేదుమనుమండి..(నేను నవ్వాలెండి —మీరు చెప్పాక!) ●

పాపం సుబ్బులు

బి.వి. రమణమూర్తి



'అబ్బా! ఇంకా ఇరవై రెండుగంటలు' —'ఛీ వెధవగొడవ! అసలు పెళ్లి లేకుండా పడుంటే నయం, ఇలా ఏడిచే కన్నా' కేలండరు ఉండచుట్టి గోడకేసి కొట్టింది సుబ్బులు.

'వెధవ రాతలూ వీళ్లానూ, ఆషాఢానికే అధికం తగిలించాలా? మరో మాఘమాసానికంటే వీళ్ల సొమ్మేం పోయిందో!' పంచాంగ కర్తల్ని కేలండరు పరిశోధకుల్ని తిట్టిపోసింది. వాళ్ల రాతలట్టుకుని కొత్తగా పెళ్లయిన తవలాటి వాళ్లను విడదీపిన బామ్మలాంటి చాదస్తపు ళ్లని వళ్లమధ్యపెట్టి కరకర లాడించింది. వెళ్లి మంచంమీద పడి తలగడని వాళ్లోకి తీసుకుంది. అదీ వేళ మరీ ముక్కవాసన కొడుతోంది. ఇవ్వాళన్నా తనకన్నీళ్లవి పీల్చుకుని ఇంత లావయింది. గలేబు తన కాటుకనంతా వూసుకుని దెయ్యంలా తయారయింది. సుబ్బులు మారుద్దామను కుంది.

'ఒద్దు మీ ఆయనొచ్చినప్పుడు ఇదే వెయ్యి. ఇదేవిటని అక్కడపోదు. అడిగినప్పుడు చెప్పేయి ఆషాఢమాస మహత్యం అని. ఈరెండు నెలలూ నాకళ్లు తుడిచి నా మూగవేదన ఇదే అర్థం చేసుకుంది అని' అంది మనస్సు అందుకనే ఊరుకుంది.

ప్రొద్దు ఎండ కిటికీలోంచి వచ్చి పొడుస్తోంది. కిటికీ తలుపులు మూద్దామనుకుని వొత్తిగిలింది సుబ్బులు. ఆలోచనలు లేవనీయలేదు.

సుబ్బులు, పెళ్లికిముందే చెప్పింది 'బామ్మా నేనిప్పుడప్పుడే పెళ్లి చేసుకోనే' అని. వాళ్ల బామ్మ ససేమిరా అంది.

'ఇప్పుడు కాపోతే మళ్లీ శ్రావణం వరకూ లేవు ముహూర్తాలు. అందాక నే బతికుంటా ననేమిటి నమ్మకం?' అంది దినదినగండం అన్నట్టు మాట్లాడుతుంది. ఇలా ఎన్నిసార్లందో. ఆవిడ తన పంతం నెగ్గించుకోడానికదో వంక. ఏళ్లొచ్చేకొద్దీ వికేపంలా ఉంది.

'అమ్మకూడా బామ్మపక్షమే! నాన్నకి కూతురెప్పుడొదిలించు కుందామా అని తొందర. జ్యేష్ఠమాసంలో పెళ్లి అయి

పోయింది. పదహారు రోజుల పండుగెళ్ళిందో లేదో ఆషాఢం వాచ్చేసింది.

'వెధవాషాడం—రెణ్ణెల్లు—ఎలాగో బాబూ!' అనుకుంది సుబ్బులు.

'హైదరాబాదొచ్చేస్తా నే నిక్కడ ఒకర్తినీ ఉండలేకపోతున్నా! అక్కడ మీ వాళ్ళో...' ఇంకా ఏవేవో రాసేసింది హైదరాబాదులో ఉంటూన్న వాళ్ళాయనకి. అక్కణ్ణుంచి ఉత్తరం ఆలస్యంగా తెచ్చినందుకు పోస్టుమేన్ని కవరు చింపుతూ తిట్టుకుంది.

'అత్తా, అల్లుడూ ఓ గడప దాట కూడదుట. మా అమ్మ కిలాంటి వాట్లో పట్టింపెక్కువ. బెంగెట్టుకోకు. పెద్దాళ్ళ కోసం కొన్ని ఒప్పుకోవాలి—నేనువ్వాలెం నిన్నొదిలి...? అయినా భరాయించుకోవాలి ఒక్క రెణ్ణెల్లు సుబ్బులూ! ఆ తర్వాత మన్నెవరూ ఆపలేరు'—ఇదీ సుబ్బులూ వాళ్ళాయన కవర్లో చివర్న రాసింది.

ఒళ్ళు మండిపోయింది సుబ్బులుకి. కొత్తలోరాసిన ఉత్తరంమల్లే దాన్ని పది సార్లూ చదవకుండానే వంటింట్లోకెళ్ళి మండుతూన్న పొయ్యిలోపడేసి గదిలోకొచ్చి తలుపు గడియపెట్టుకుని తలగడతో కళ్ళు తుడుచుకుంది. బామ్మ 'నన్జంపుకు తిన్నట్టే' అన్నాక లేచివెళ్ళి ఇంత తిన్నక్కా వొచ్చింది మళ్ళీ గదిలోకి. రాయిచేసుకున్నా మనసు హైదరాబాదుకేసి వెళ్ళడం మానేదు.

'ఆయనకేం మగమహారాజు పుట్టింట్లో పెళ్ళాన్నొదిలేసి హాయిగా తిరగ్గలరు. నేనంటే రెణ్ణెల్ల భాగ్యానికి భయపడుతున్నాగాని అయన ఎన్నేళ్ళైనా ఉంటారు. ఆషాఢం ముందెట్టుకుని పెళ్ళెందుకంటే బామ్మ విన్లేదు. ఆవిడ కేం? ఆవిడకా సాయిబాబా ఫోటో ఉంటే ఇంకేం అక్కర్లేదు. ఇవతల నే నెలా చచ్చినా ఇంట్లోవాళ్ళ కక్కర్లేదు; అనుకుందీవేళ. ఇలా అనుకున్న సుబ్బులు వాళ్ళాయన అక్కడెంత చిత్తయి పోతున్నాడో ఆలోచించలేక పోయింది.

అంత మాత్రంచేత సుబ్బులు స్వార్థం పరురాలా?

ముమ్మాటికీ కాకపోవచ్చు ఆ బాధ అలాంటిది. అనుభవైకవేద్యం. ఆ స్థితిలో ఉన్న సుబ్బుల్లాంటి వాళ్ళని ఆషాఢ మాసం అసలెరికో వైపునుంచి ఆలోచిరచ నీయదు. అంతే!

అన్ని వైపుల్నుంచీ ఆలోచించేయడానికి సుబ్బులు అయిదోక్లాసు దాటలేదు పంచ కావ్యాల్లో రెండింటినో మూడింటినో కొంచెం కొంచెం కెక్కరించింది: సంగీతంలో ఫిడేలుకమ్మన్ను రెండింటిని విరగ్గొట్టింది. ఇదేం కాదని మెట్రిక్‌పరీక్షకి కట్టింది.

ప్రైవేటు మాస్టరు బొర్లిగా కుర్రాడు దొరికాడని వాళ్ళనాన్న ఇదవుతోంటే 'అలా అయితేనే మంచిది, బాగా చెప్తాడు' అనేసి నాలుక్కొరుక్కుంది అనక. నాన్న కుర్రాడన్నాడుకాని నాకన్నా నాలుగైదేళ్ళు పెద్దే అని పసికట్టేసింది అతన్ని చూడగానే. తన్నిచూసి తలట్టుకెళ్ళి భూమిలో పాతేసుకుంటూంటే పాతికేళ్ళు ఎలా వొచ్చాయా ఈయనగారికి అనుకుంది సుబ్బులు. మూణ్ణెల్లు ఎబిసిడీలు దిద్ది కొరకలేక 'కొత్తపాఠాలు చెప్ప నేనీ అక్షరాలు దిద్దను' అనేసింది ఓనాడు. పాతికేళ్ళ కుర్రమాస్టారు '?' మార్కేసుకుని ఉండిపోయాడు. 'నీకే నేర్చెప్పాల్లా పుందే' అనుకుని నవ్వేసింది సుబ్బులు. అత నొచ్చేవాడు. సుబ్బులుకి చదువొచ్చేది కాదు. అతను వెళ్ళేవాడు. సుబ్బులుకి ఏడుపొచ్చేది. ఇలా కొన్నాళ్ళయాక వాళ్ళనాన్న కోనాడు దుర్బుద్ధిపుట్టి తలుపు సందులోంచి చూసేశాడు మెట్రిక్ మేస్టారి తల సుబ్బులివాళ్ళో ఉండడం. అనక మేస్టారు మెట్లు దిగుతూంటే కూతుర్ని గట్టిగా కూకలేశాడు 'ఆ అబ్బాయి నీకు నచ్చాడా లేదా ఒక్కమాటలో చెప్పు' అని.

'నీ ఇష్టం నానా' సుబ్బులు గబుక్కున వాళ్ళమ్మ తెర వెనక్కాల దాక్కుంది. అంతే! సుబ్బారావు బి ఏకి హైదరాబాదులో ఉద్యోగం వేయించేశాడు అనక సుబ్బుల్నిచ్చి కట్నం ఎగగొట్టేశాడు. ఆషాఢం వొచ్చేసి వాళ్ళ ప్రైవేటుకి అడ్డంగా నిల్చుందిప్పుడు

'అమ్మని రమ్మని అన్నయ్య ఉత్తరం రాసినా బాగుండిపోను. పెళ్ళాం పురిటికి తప్ప ఇంకెందుకు రమ్మనడు ఆయన గారు. — పోనీ అక్కయ్యేనా అమ్మని రమ్మనకూడదూ? ఆవిడవసరం వచ్చినప్పుడొచ్చి అన్నేళ్ళు తక్కువుండదుగా? అమ్మని తీసుకెళ్ళి ఈ రెణ్ణెల్లూ ఉంచుకో కూడదేం' అనుకుంది చాలా సార్లు సుబ్బులు ఇలా అనుకోడంలో అర్థం లేకపోలేదు. అమ్మని అటు పంపించి ఇటు హైదరాబాదునుంచిఅయన గార్ని రప్పించుకోవచ్చుగదాఅని ఆశపడింది. ఓ నాడు పక్కనచేరి మెల్లిగా అడిగేసింది కూడానూ.

'పోనీ తిరుపతి వెళ్ళిరాకూడదుటే అక్కయ్యగారింటికి, దేవుణ్ణి కూడా చూడొచ్చు ఇంచక్కా' అన్జెప్పి.

'నా కిప్పుడేం వోపిక లేదే సుబ్బులూ' అనేసిందావిడ సుబ్బులి మనస్సు తెల్సుకోకుండా. 'ఛీ పెద్దాళ్ళింతే' అనుకుని లేచ్చక్కా వొచ్చేసింది అక్కణ్ణుంచి.

వీళ్ళకన్నా ఎక్కువ పట్టింపులా ఉంది ఆయనగార్కి. ఆషాఢం ఆషాఢం అంటూ ఉత్తరం అంతా తెగ రాసేస్తారు. ఆషాఢ భూతినాడికి అందరి అల్లుళ్ళూ భయ పడుతున్నారా?

పక్కింటి ప్రసూనాంబ మొగుడు మెడికల్ రిప్రజెంటేటివ్. వారానికోసారి వొచ్చి దాంతో హాయిగా కబుర్లు చెప్తేస్తాడు మొదట్లో 'ఆగాగు, ఆషాఢం!' అన్నారు ఆ యింట్లో ముసలాళ్ళు.

'గాడిదగుడ్డు! నాకలాంటి పట్టింపుల్లే' వనేసి ప్రసూనం పమిటపట్టుకుని ఇంట్లోకొచ్చేశాడు. కొత్తల్లుడు, కాదంటే కోపం వొస్తుందని కుక్కిన పేనుల్లా ఊరుకున్నారు వాళ్ళంతా.

ఈ పక్కింటి ఈశ్వరి మాత్రం? మొగుణ్నొక్కక్షణం వొదల్దంలేదు. వాళ్ళ నాన్న కొంచెం ఛాందసుడు మూలాని వీధి గది ఖాళీచేసి అల్లుణ్ణి కనిపెట్టుకుని కూతుర్ని అక్కడే ఉండమన్నాడు.

సుజాత జాతకమే జాతకం. వాళ్ళింట్లో వాళ్ళు 'ఆఁ సింగినాదం, ఆరోకాషాఢాని కెం పర్లేదులేస్తూ, రా లోపలికి' అనేశారు అల్లుణ్ణి.

ఊరంతా వొప్పుకుంటే తనకొక్కర్తికే వచ్చింది. అందుక్కారణం బామ్మ కి!

'మనంకూడా మారిపోదాం, రమ్మని ఉత్తరం రాద్దామే మిటతనికి' అని నాన్నంటే 'కలి! ఘోరకలి! వేసింకా బ్రతికున్నాన్నా' అని ఇంత గొంతుకెట్టి

పాపం సుబ్బులు

ఆలోచించింది. రావద్దనే రాస్సేశాడు నాన్న గడిచిన గడ్డురోజులు తల్చుకుంటూ గడియారంకేసి చూసింది సుబ్బులు.

'ఇంకా ఇరవై గంటలుందా?' అనుకుంది వీధిలోకి చూస్తూ. ఎదురింటి సరస్వతి తనని చూసే కాబోలు మూతి తిప్పుకుని వెకిలిగా నవ్వుతోంది.

'గుర్రాలక్కా! విరగబడకు! నీ మొహానికీ పెళ్ళయితే మొగుడంటే తెల్సొస్తుంది. ఆషాఢం అడ్డురాకుండా ఉంటుందా అదీ చూస్తాను' అనుకుంది సుబ్బులు తన మొహం ఇటు తిప్పేసుకుని.

సుబ్బులుకి సరస్వతికి ఎప్పుడూ పడదసలు. వెనక జరిగిన గొడవతో దాని మొహం చూడ్డానికి కూడా డోకు సుబ్బులుకి.

సరస్వతి పి. యు. సీ, తప్పింది. అంతమాత్రంచేత సుబ్బులుకన్నా గొప్పదయిపోయినట్టు కనిపించినప్పుడల్లా నవ్వేస్తూంటుంది. అదోనాడు వసున్నట్టు వాళ్ళవీధి గదిలో కూర్చుని సుబ్బులు గదిలో సీక్రెట్ పసికట్టేసింది. సుబ్బారావు నోటికి అధరామృతం అందిస్తూన్న సుబ్బులి మొహం ఎర్రబడిపోయింది. కిటికీ తలుపులు ఛెళ్ళుమని కొట్టినట్టు వేసేసింది. అప్పటికింకా సుబ్బులు పెళ్ళి నిశ్చయం కాలేదు. అందుకేమో, నవ్వుతుంది సరస్వతి. అందుకే సుబ్బులు దాంతో కల్లోకూడా మాట్లాడదు. సరస్వతి అంత తొందరగా వొదిలించుకునే రకం కాకపోడం మూలాన ఓనాడొక్కత్తే ఉన్నవేళ చూసి 'ఇదేం దొబ్బిడాయే సుబ్బులూ నాతో మాట్లాడ్డం మానేశావ్' అని అడిగేసింది. అయిదు నిమిషాల తర్వాత నిజం చెప్పేసింది సుబ్బులు 'నువ్వు వెకిలిగా నవ్వుతావు. నీ నవ్వు చూస్తే కంపరం ఎత్తినట్టుంటుంది నాకు. నీతో మాట్లాడ్డమే అసహ్యం నాకు' అని. సరస్వతి లేచ్చక్కాపోయింది. అప్పట్నుంచి ఆ ఇద్దరికీ మాటలు పడిపోయాయి. అయితే ఆపిల్ల మనసులో ఏదో పెట్టుకుని నవ్వుతూ సుబ్బుల్ని ఉడికిస్తూనే ఉంది. సాధిస్తోందనుకున్నా తప్పులేదు. సుబ్బులి మనసు సరస్వతి మించి సుబ్బారావుమీద కెగిరింది.

తనెన్ని ఉత్తరాలురాసిందీ రెణ్ణెల్లలోనూ! ఆ మనిషి కదేం బిడియమో తను రాసిన ఉత్తరాలన్నీ చెత్తబుట్టలోకి తోసేసి అర్థంలేని చెత్తరాతలు రాస్తాడు తనకి. అసలా మనిషే ముందుకొచ్చి 'అధికం లేదు ఆషాఢం లేదు. రా సుబ్బులూ!?' అని చెయ్యట్టుకుని లాక్కుపోవల్సినమాట. తనాడదయిపోయింది. బొత్తిగా నోరు లేందయిపోయింది. అక్కడికీ ఉత్తరాల్లో సిగ్గు విడిచి అన్నీ విడమర్చింది.

'మా వాళ్ళేం అనుకోరు చక్కా వొచ్చేయండి' అంది వో ఉత్తరంలో.

'మా అమ్మ నిన్నూ నన్నూ బతకనియ్యదు. తరువాత నీ ఇష్టం' సుబ్బారావు ఉత్తరంలో సారాంశం.

'అంతగా అయితే మీరు ఫలానా చోటికి రండి. నేనూ ఫలానా చోటికొస్తా. అట్నుంచి ఇద్దరం ఇంచక్కా ఎటేనా ఎగిరి చక్కాపోదాం' ఇంకో దాంట్లో సుబ్బులి సలహా.

'ప్రశాంత సాగరంలోకా? తుఫాను సముద్రంలోకా? — చంద్రమండలంలో ధూళీదూగరా తప్ప రాసుకు తిరగడానికేంలేదుట సుబ్బులూ' సుబ్బారావు ఇన్‌లేండ్‌కవర్లోని వేళాకోళం.

ఈ ఉత్తరం చదివి సుబ్బులు మొగుడితో 'జత వచ్చి' కొట్టేయాలనుకుంది, వారం రోజులూరుకుని ఇంక ఊరుకోలేకపోయింది.

'మీకన్నా ఈశ్వరి మొగుడు నయం. ప్రసూనాంబ మొగుడు ప్రయోజకుడు. సుజాత జాతకం మంచిది. నాది దరిద్ర గొట్టు జాతకం' అని దెప్పి పొడిచింది (కలంతో).


'నా జాతకం మంచిది. నా పెళ్ళాం మంచిది. నేన్జెప్పినట్టు వింటుంది. నిన్ను నువ్వే పొడుచుకోకు' మళ్ళీ పొడిచాడు.

నాలుగు రోజులాలోచించింది సుబ్బులు. పాళీసన్నంగా అరగదీసింది. నాగాస్త్రం సంధించింది సుబ్బారావుని లాక్కురమ్మని. దని చివర్నో ఉత్తరం రాసి పెట్టింది.

'నా కొంట్లో బాగుండలేదు. ఇక్కడ డాక్టర్లు 'లాభంలేదు. ఏ హైద్రాబాదో తీసుకెళ్ళి పెద్ద డాక్టరికి చూపెట్టండి' అన్నారు. అమ్మా నాన్నా ఖంగారు పడుతున్నారు. తర్వాత మీ ఇష్టం! నా చివరి చూపుకి నోచుకోమని నేన్జెప్పను. తర్వాత మీ అదృష్టం.' అని.

సుబ్బారావు అమాయకుడని సుబ్బులనుకుంటే అది పొరపాటే! తనకి ప్రెయివేటు చెప్పలేక తన చేత చెప్పించుకున్న పాతమనిషి క్రింద అతగాడిని జమకట్టడం సుబ్బులి శుద్ధ పొరపాటు.

హైద్రాబాదు వెళ్ళిన మూడోనాడె సుబ్బారావు భౌతికంగనూ మానసికం




మీ మీ సరకుల పట్టిలో
ఉండే తీరాలిది
ఆ టీ పేరే A-1 డస్ట్
రుచికి అమోఘం
సువాసనలో గొప్పతనం
తరచి తరచి చూడండి
—డబ్బు ఆదాచేస్తుంది!
Brooke Bond Tea
Brooke Bond
A-1 Dust Tea
బ్రూక్ బాండ్ A-1 డస్ట్
ప్యాకెట్టుకు
హెచ్చు కప్పుల మంచి టీ
BB 5381

గానూ చాలా ఎదిగిపోయాడు. లావుపాటి లాగుల్నీ సన్నపడి పోయాయి. సన్నపాటి మనిషీ లావయిపోయాడు. ఆఫీసులో నలుగు రాడాళ్ళమధ్య సీటు అతనిది. వాళ్ళ మనస్తత్వం చదివేశాడు. వాళ్ళనెలా ఉడికించాలో ఊరుకో పెట్టాలో కని పెట్టేశాడు. వాళ్ళచేత ఎలా పనిజేయించు కోవాలో నేర్చేసుకున్నాడు. ఆఫ్ట్రాల్ సుబ్బులుకి అన్సరివ్వలేడా? సుబ్బులి పత్రమో లెఖ్ఖో?—పోస్ట్‌మేన్ ఉత్తరం ఇస్తూండగానే అదెక్కణ్ణుంచి వొచ్చిందో దాంట్లో ఏముందో, దానికేం జవాబివ్వాలో ఊహించేశాడు. గరుడాస్త్రం ప్రయోగించాడు. అదెళ్ళి సుబ్బులి పెన్ను పాళీని విరగ్గొట్టి సిరా తాగేసింది.

'...ఇప్పుడే అన్నీ నేర్చుకుంటున్నాను. దానికితోడు టెంపరరీ ఉద్యోగం, నీమన సందుకుని పరుగెట్టుకొస్తే ఏమవుతుందో నేన్జెప్పను, నువ్వాలోచించు. నీకు పెళ్ళాంకావాలా ఉద్యోగం కావాలా అని చిర్నవ్వులో కొశ్చనెయ్యడు మా ఆఫీసరు. ఏదో ఒక్కటే కోరుకో అంటాడు. మనిషి నిక్కడున్నానన్న మాటేగాని మన సంతా నీమీదే ఉంది. బెంగెట్టుకుని సిఝుంగా జబ్బు తెచ్చుకోకు. పోనీ వెధవ ఉద్యోగం పోతే పోయింది, పిల్లనివ్వగా లేంది మీ నాన్న పోషించలేడా అనుకుంటూ వస్తా. రైల్లో వద్దామనుకుంటే శాల్తీలు చేరేవరకూ నమ్మకంలేదు (రైలుప్రమాదా లెక్కువ.) బస్సులో రకూడదా అంటే తెలంగాణా వాళ్ళు తేరిగా విడిచిపెట్టరు శ్రావణం రానీ టాక్సీలో వాస్తా' అని రాశాడు.

'శ్రావణంకాదు నా శ్రాద్ధం' అనుకుంది సుబ్బులు—'వెధవ ఉద్యోగం ఆయనొక్కరే చేస్తూన్నట్టు. వాడికింద బండ చాకిరి చెయ్యకపోతే పొట్ట గడవదా, వాది లేసి చక్కారండి ఆ జీతం బత్తెం నేనిస్తా' అని రాసేద్దామనుకున్నంత కోపం చక్కా వొచ్చింది సుబ్బులికి. అలా రాసినా వాస్తాడన్న నమ్మకమూ లేదు. ప్రెయివేటు చెప్పించుకున్న రోజుల్లో మెతకమనిషిలా కనిపించాడు. పెళ్ళయిన తర్వాత రాను రాను పేట్రేగిపోతున్నాడు.

'ఛీ అసలీయన్ని పెళ్ళాడ్డం...' తల కొట్టుకుంది సుబ్బులు ఇంత ఘోరంగా

ఆలోచిస్తూన్నందుకు. ఖాళీగా కూచుంటే దెయ్యంబుద్ధులు—పాపం ఇయన్ని పట్టుకుని ఎంతెంత మాటలనుకుంది? సుబ్బారావుమీద జాలీ వొచ్చింది సుబ్బులికి.

'ఆయనమాత్రం ఏంచేస్తారూ? ఒక్కరూ అక్కడెంత ఇబ్బంది పడుతున్నారో పాపం— ఉండికూడా లేనట్టయ్యాను' తనమీదే కోసగించుకోబోయి మానేసి టేబులుమీద పుస్తకం అందుకుంది. తెలుగు టీకాతాత్పర్యంతో ఉన్న మేఘసందేశం అది. అప్పుడప్పుడు అదే తిరగేస్తోంది కాలక్షేపం కోసం. ఇప్పుడూ అదే చదవబోయింది యక్షుడు పెళ్ళాం కోసం ఈ ఆషాఢంలో ఎంత తపించిపోయాడో గుర్తొచ్చేసరికి పుస్తకం అవతల పారేసి లేచి కూర్చుంది. తనెంతగా కుమిలిపోతోందో చూస్తూకూడా చలనం లేని వాళ్ళాయన ఫోటోమీద మండిపడి పోయింది మళ్ళీ.

'మగాళ్ళందరూ మంచివాళ్ళే, ఒక్కమా ఆయన తప్ప' అనుకుంది ఓమాటు.

'ఆయనకిమాత్రం తనమీద ప్రేమలేదూ, ఏదో పెద్దాళ్ళ మొహం చూసి మొహమాటపడి చెప్పలేకపోతున్నారుగనీ ఆడపీనుగని నాలాంటి వాళ్ళే నోటికొచ్చినట్టు వెళ్ళబోసుకుంటారుగాని, మగాళ్ళు ఓపట్టాన మాటల్లో దొరికిపోరు. వారూ అంతే!' అనుకుంది మళ్ళీ.

అయితే తప్పెవరిది? తన్నిలా ఒంటరిగా కూచోపెట్టి ఎవరేడిపిస్తున్నారూ?

అమ్మా?—. ఆవిడగారు నాన్న నోరు మూసుకోమంటే కిక్కురు మనదు. ఫో అవతలికి అంటే వంటింట్లోకి వెళ్ళి ఏడుస్తుంది.

పోనీ నాన్నా?—'ఇలా చేస్తాను' అంటాడాయన. 'అలా చేస్తే నా మీదొట్టే' అంటుంది బామ్మ. ఇంకాయన అవని ముట్టుకుంటే ఒట్టు. వీళ్ళిద్దరికి స్వంత పెత్తనాల్లేవు.

బామ్మా?—అవునదే! దాని నోటికి హద్దూ పద్దూ లేదు. ఆనోటికే ఇంట్లో అంతా హడలి చస్తూంటారు. అందర్నీ హడలికొట్టి చంపే అధికారం దానికెవరిచ్చారూ? అరవైదాటి ఆవిడ బుర్ర చెడిపోయింది. అరవైలోపునే అందరూ రిటైరయిపోతోంటే ఆవిడగారు గిరిటి పెత్తనం వొదలక ఒట్లేసి నోరు మూయించేస్తోంది అందర్నీ. ఆవిణ్ణి దింపేసి అమ్మో, నాన్నో పెత్తనం చెయ్యాల్సిందే! తన పిచ్చిగాని వాళ్ళేం చెయ్యలేరు తనేనయం అప్పుడప్పుడు 'నీ ఒట్టు తీసి గట్టునేశా, మళ్ళీ నువ్వా మాటంటే నీమీదొట్టే' అనేస్తూంటుంది. ఇలా ఆలోచిస్తూండగానే సుబ్బుల్ని వాళ్ళ బామ్మ కేకేసింది. ఆ విసురుమీద వంటింట్లోకొచ్చి నాలుగూ దులిపేద్దామనుకుంది. ఆవిడ నవ్వు మొహం చూసి ఒక్కమాటే అనగలిగింది.

'ఒసే బామ్మ! శ్రావణం వొచ్చాక ఒక్క క్షణం నేనిక్కడుండను హైద్రాబాదు వెళ్ళిపోతా! దీనికి ఇంకోలా నువ్వేం జెప్పినా నామీదొట్టే' అనేసింది బామ్మ నోటికి చిట్టుమోర బిగించి.

'మొగుణ్ణి కొంగుని కట్టుకుందువుగాన్లే, ముందా ములక్కాడ బాగుచెయ్' అందావిడ నవ్వుతూ. బామ్మ ఇంకేం కామెంటు చెయ్యక వీసా ఇచ్చేసినందుకు మురిసిపోయింది సుబ్బులు. ములక్కూర బాగుచేతకి కూచుంది. బామ్మ పోపు కరియ ఒడుతూ చురక వేయడం ప్రారంభించింది.

'మేమూ చేశాం కాపురాలు, ముందరే ఇంత తొందరపడ్డామా? ఎక్కడా వినలేని సోద్యం! ఇలా అయితే మగాడిదృష్టిలో లోకువయిపోమూ వెర్రిపిల్లా!' సుబ్బులూ వాళ్ళబామ్మ.

'మరేం పర్లేదు'—సుబ్బులు.

'అనలాషాఢం—మూఢం అని ఎందుకన్నారో ఏవన్నా తెల్సా నీకూ?'

'నాకన్నీతెల్సు—నువ్వేం చెప్పక్కర్లేదు'

'అత్తా అల్లుడూ ఓ గడప దాటకూడదన్న వొంకని నిన్నూ మీ ఆయన్నీ ఓరెణ్ణెల్లు దూరంగా ఉంచడానికే!'

'దానివల్ల నీకేం జరిగిందీ?'

'దాంతో నువ్విక్కడ నీ మొగుడక్కడ ఒకళ్ళకోసం ఇంకొకళ్ళు బెంగెట్టుకోవాలనే!'

'నీ కక్ష తీరిందా?'

'మనస్పర్థలు పోయి మరింత ఇష్టపడతారు. అపేక్షలు గట్టిపడతాయి, అంతా మీ మంచికే!'

'నే నన్నమ్మను'

'ఎండలు వెళ్ళగానే వర్షాలంటుకుంటాయి. శ్రావణంతో బాటు మీ ఆయనా దిగులాడు'

'నీ కబుర్లు నే నెరగనివి కావు'

'ఆషాఢం లేదు భోషాణం లేదనే వాళ్ళని ఆషాఢభూతి అంత గమ్మున వొదిలేయడు. నెలమాసుకుని ఓ నెలేనా విడదీయక మానడు — త్వరగా బాగుచేసేయ్ పోపు మాడుతోంది' పుంగాకుల మీద సాలె గూళ్ళు తుడిచేస్తూ సుబ్బులు తన మనస్సులో గూడుకట్టుకున్న బాధల్ని తుడిచేసుకో బోయింది 'ఆషాఢభూతి అంత గమ్మున వొదిలేయడు — బామ్మ చెప్పిందాంట్లో కొంత నిజముంది. కొంత కోసిందనిపించింది. తన నూరుకోబెట్టడానికే ఈ సోది' అనుకుంది.

'శ్రీకాకోళం అనుకుంటున్నావేమో బామ్మా! శ్రావణం వొచ్చిందంటే నీ మాటొక్కటి వినేది లేదు ఆఁ' అంది

'మీ అత్తగారు శ్రావణపట్టీ తెస్తారు అది పెట్టుకుని శ్రావణమాసం నోము పట్టాలి'

'నాకేం అక్కర్లేదు'

'ఒప్పు — అన్నింటికీ పంతాలే'

'అదికాదే బామ్మా... పాపం ఆయన ఒక్కరూ అక్కడ హోటలుకూడుతో ఇబ్బంది పడిపోతున్నారుట'

మొగుడిమీద మనసు తిరిగిన ప్రతీ ఆడపిల్లా పుట్టింటివాళ్ళతో ఇలాగే మొర పెట్టుకుంది. సుబ్బులనడంలో వింతేమీ లేదు.

'ఏరేం చిక్కిపోడులే ఇంతోటి మొగుడూ, శ్రావణం వెళ్ళేక నువ్వెళ్ళి ఉడ బెట్టి ఊదేద్దువుగాని' అంది బామ్మ నవ్వేస్తూ సుబ్బులికి కోపం వచ్చేసింది చటుక్కున

'నేను బాగుచెయ్యను — చేసుకో !' అని వచ్చేసింది వాకట్లోకి. ఎదురింటి సరస్వతి ఇటు చూస్తె నవ్వులోంది.

పీఠితలుపులు దభేల్న వేసేసి గదిలోకి వచ్చేసింది సుబ్బులు

ఎదురుగా గోడమీద సుబ్బారావు నవ్వుతున్నాడు.

'అందరూ నన్నుచూసి నవ్వేవాళ్ళే !' మంచంమీద బోర్లాపడిపోయి గంటల తరబడి ఏడ్చేసింది.

'ఇంకొక్క పన్నెండు గంటలు. ఎలాగో అబ్బా !' అనుకుంది తలగడతో మొహం ఒత్తుకుంటూ. ముక్కికంపు ముక్కులో కొచ్చి డోకొచ్చినట్టయితే తలగడాని మంచం క్రిందికి విసిరేసింది. అది పడిపోతూ 'నన్ను మీ ఆయనకి చూపించవా' అని అడిగినట్టనిపించి నవ్వుకుంది సుబ్బులు. టేబుల్ లైటు వేసుకుని వాళ్ళాయన రాసిన ఉత్తరాల బొత్తిని గుండెల కద్దుకుంది. చదివినవే మళ్ళీమళ్ళీ చదివే సరికి పొడికళ్ళు పడిపోయాయి. మనసు బరువెక్కడంతో పరుమ్మీద పడిపోయింది. తనికేంకానట్టు మెదడు తనపని చేసుకుపోతోంది.

'ఆయనేం చేస్తూంటారో ఈ సమయంలో!' అనుకుంది సుబ్బులు ఆవలిస్తూ.


మధ్యాహ్నం పేపరు చూస్తూ వాళ్ల నాన్న దుర్వార్త చదివేశాడు అందరూ వింటూండగా సుబ్బులుకోపట్టాన అర్థం కాపోతే 'అదే సుబ్బారావు పన్జేసే ఆఫీసుని ప్రజాసమితివాళ్ళు తగలేశారు' అన్నాడు తేలిగ్గా నవ్వేస్తూ. ఆ పిల్ల ఏడుపాపుకుని రెట్టించి అడుగుతే 'ఆఫీసు అన్నానుకాని, ఆఫీసులో వాళ్ళనన్నానా' అంటూ జోక్ చేశాడాయన.

'అంతవరకూ రానిస్తారా మన మంత్రులూ, పత్రికల్లో ఖండించి పారేయరూ!?' అన్నాడు గుప్పిళ్ళు బిగిస్తూ.

'పోనీ ఆయన్ని వొచ్చేమని రాసేస్తే...' పూర్తిగా అనకుండానే సుబ్బులూ వాళ్ళ బామ్మ అడ్డంవొచ్చి 'ఆషాఢమాసం ఇవ్వాళ ఎలా వొస్తాడే ఇక్కడికి' అంది.

'నువ్వూరుకో బామ్మా. నీకేం తెలీదసలు ఆ వొంటెల్లు తప్ప. ఆయనేం అవస్థ పడుతున్నారో అక్కడ' అంది ఎక్కుతూ. బామ్మతోబాటు అమ్మా నాన్నా ఏకమయి నవ్వేశారు. అందుకే ఏడ్చింది చాలా సేపు. రాత్రి భోజనం చెయ్యనందికాని బామ్మ ఒట్టేసి తినిపించింది.

'ఇంకా పదిగంటలు — వెధవ గడియారం దీన్ని అమ్మేస్తేగాని ఆషాఢభూతి వాదల్డు' అనుకుంది పక్కమీద దొర్లుతూ. ఈ రెణ్ణెల్లూ తనెంత గిలగిల్లాడిపోయిందో ఆ భగవంతుడికి తెల్సు. ఎక్కడో భాగ్యనగరంలో ఉన్న ఆయనగారికేం తెల్సు? తెలుస్తే తన్రాసిన మొదటుత్తరానికే పరుగెత్తు కొచ్చును. రానీ, ఆ మనిషికి తగినట్టు బుద్ధి చెప్పాలి. మూన్రోజులు కన్నెత్తి చూడకుండా ఉండాలి. తెగులు కుదుర్తుంది. ఇలా ఆలోచిస్తూన్న సుబ్బులుకి ఇంకో సందేహమూ వొచ్చింది, శ్రావణం వొచ్చినంత తేలిగ్గా ఆయనొస్తాడా? రాకపోతే! అప్రాకపోతే? — సుబ్బులు లేచి కూర్చుంది. ఏం చెయ్యాలి? భోజనం మానేయాలి. బామ్మ 'శ్రావణమాసం నోము'



పాపం సుబ్బులు

అంటుంది. నావల్ల కాదనాలి.

'ఆయన దగ్గరికి పంపించేయి; నే నొక్క క్షణం ఉండను. నే న్నూతిలో దిగుతానంతే ! నన్ను చంపుకు తినకు' అంటే బామ్మ లొంగి తీరుతుంది. నాన్నతో చెబుతుంది నాన్న అమ్మ చెవి నేస్తాడు, తనచెవి మెలేస్తుంది అమ్మ. కచ్చితంగా చెప్పేస్తాను 'నేను వెళ్లాలి. నే నాయన పెళ్ళాన్ని, నాన్న నొదిలి పెట్టి నువ్వు బతగ్గలవా? నేవెళ్లితీరాలి'

'నీ ఇష్టం' అంటుంది అమ్మ — 'నీ ఖర్మం' అరుస్తుంది బామ్మ.

'మీ ఇష్టం వచ్చినట్టు ఏడవండి' అంటాడు నాన్న.

సుబ్బులు మళ్లీ పక్క మీద వాలి పోయింది.

అక్కడకి ఉత్తరం పత్తరం లేకుండా వెళ్లి ఆయనగార్ని ఆశ్చర్యంలో ముంచే యాలి.

'సుబ్బులూ నువ్వే వొచ్చావా? నే నొద్దామనుకుంటున్నాను' అంటారాయన. అబద్ధం! నేను నమ్మదు.

'ఏమమ్మల్నింకా నమ్ముకునేడవమన్నారా?'

'సుబ్బులూ' ఆయన కంఠం వొణుకు తుంది.

'నా సంగతి మీకేం తెల్సు?' తన కంఠం మాత్రం?

'నన్ను క్షమించు సుబ్బులూ' ఆయన దగ్గర కొస్తూంటారు దొరక్కుండా ఏడుగులు వెనక్కేసి 'మీతెం పువ్వారం

వేయక్కర్లేదు. మీ వ్యవహారం నాకెప్పుడో తెల్సు. నాతో మాట్లాడకండి పొండి !' అంటుంది. సుబ్బులుకి మళ్లీ వొచ్చింది సందేహం.

'నువ్వే పో అంటే? అవున్నువ్వే పో నా ఇంట్లోంచి' అంటే ?— సుబ్బులు లేచి సరిగ్గా కూచుంది.

ఆయనంత మాటంటూరా ? ఏమో అంత మాటా అనేసి వీధిలోకి గెంటేసి గడియెట్టేసుకుంటే ఆ దిక్కుమాలినచోట తనేం చేయగలదు? అంతదూరంలో తన పాట్లు ఇక్కడి వాళ్లకెలా తెలుస్తాయి ?

'ఛీ ఇలా ఆలోచిస్తున్నేమిటే? మా ఆయన చాలా మంచివారు నన్ను చూడ గానే 'వొచ్చావా సుబ్బులూ ఎన్నేళ్లయింది నిన్ను చూసీ' అంటూ ఊహూ ఇదయి పోతరు రెణ్నెల్లూ రెండేళ్లయినట్టు తనకే అనిపిస్తూంటే ఆయనలా అనడంలో విడ్డూరం ఏముందీ?

ఇలా ఆలోచిస్తూనే గడిపేసింది చాలా రాత్రి. కోడికూత వేళ పట్టిన కునుకు పడుతుంటే బామ్మ బొబ్బలతో ఎగిరి చక్కాపోయింది.

'శ్రావణం వొచ్చిందే అమ్మలూ, లేచి మొహం కడక్కో!'

సుబ్బులు సుబ్బారావు ఫొటో కేసి చూసి తలుపు తీసింది

'అప్పుడే ఏడయిందే బామ్మా' అంది గడియారం కేసి చూస్తూ.

'కళ్లు ఎర్రగా ఉన్నాయి—ఏడిచావా తెల్లార్లూ?'

బామ్మని తప్పించుకుని పెరట్లోకి వెళ్లింది. మొహం కడుక్కుంటూంటే బామ్మ వెనకనుంచొచ్చి 'మీ ఆయ నొచ్చాడే పిల్లా!' అంది. సుబ్బులు వెనక్కి తిరగలేదు. తిరుగుతే —

'చీకట్లో గుడ్డిమొగుణ్ణి చూసుకున్నా వోయ్' అంటుందని భయం. ఆషాఢం వొచ్చిం దగ్గర్నుంచీ ఆవిడగారు అదే పాట. సుబ్బులి ఏడుమొహం ఆవిడకి ముద్దుగాబోలు. సుబ్బులు కిక్కురుమనక పోవడంతో ఆవిడ ముందు కొచ్చింది.


'నిజమేనే అమ్మలూ' గంటయింది వొచ్చి. ఆషాఢం ఇంకా మిగిలుందని వీధి గదిలోనే ఉండమన్నాం పాపం రెండురోజు ల్నుంచీ ప్రయాణంలో నలిగిపోయాడు. రాక్షసిబొగ్గులా అయిపోయాడు. ఇప్పుడే నడుం వాల్చాడు.'

సుబ్బులి మొహంలో పగలే మెరుపు విరి సింది. మొహం తొర్చేసుకుని ఒక్క ఉరు కులో వాకిట్లో కొచ్చేసింది.

'ఉండొసే సుబ్బా! వద్దాటుతేగాని ఆషాఢం నాదయ్యట' వెనకాల్నుంచి బామ్మ వేళాకోళం చేసింది. సుబ్బులు దాన్ని సీరియస్‌గా తీసుకుని 'ఆషాఢం కాదు నా శ్రాద్ధం! నువ్వు దాని పేరెత్తితే నన్ను చంపుకు తిన్నట్లే' అనేసి వీధిగదిలో కొచ్చి గడియ పెట్టేసుకుంది, 'నిజమే! ఆయనే!' కళ్లు తుడుచుకుని మళ్లీ చూసింది నిజాన్ని సుబ్బులు. నిద్రోతున్న వాళ్లాయన మొహం చూడగానే రాత్రి అనుకున్నవన్నీ మర్చిపోయింది ఆమాట కొస్తే ఈ రెణ్నెల్లూ ఓ పీడకల క్రింద జమకట్టేసి పీడకల మీద పెట్టేసింది

'ఏమండీ మీరొచ్చేశారా...శ్రావణం వొచ్చేసింది లేవండీ' అన్లేపేసింది.

'లేవగానే మీ ఫోటో చూశాను. ఇప్పుడు మిమ్మల్ని నిజంగా చూస్తున్నాను లేవండీ!'



'సుబ్బారావు ఓ కన్ను మూసుకుని రెండో దాంతో చూసి 'సుబ్బులూ!' అన్నాడు.

'ఏవండీ?'

'నా ఉద్యోగం ఊడిపోయింది సుబ్బులూ రిట్రెంచిమెంటులో. ఇంక హైద్రాబాదు వెళ్లక్కర్లేదేమో!' అన్నాడు మెల్లగా.

'లేవగానే ఎంత తియ్యటి కబురు చెప్పారండీ! మీరసలావూరు వెళ్లొద్దు. ఆవూరి నీళ్లసలు మీ వొంటికి పడలేదు. చూడండి దవడలెంత పీక్కుపోయాయో!' అంది వాటిని చేతులతో రాస్తూ.

'మంచి ఉద్యోగం పోయింది నీకేం బాధ లేదా సుబ్బులూ?' అని అడిగాడు సుబ్బారావు.

'వెధవ ఉద్యోగం పోయిందని సంతోషించక బాధెందుకండీ? బావుంది కదూ మరీ చిన్న పిల్లల్లాగ! లేచి కూర్చోండి. ఇదీ మీ ఇల్లే అనుకోండి ఇక్కడే ఉండి పోదాం! నాన్నేమీ అనుకోడు నా తర్వాత ఆయన కెవరూ లేరు తెల్సా?' అంది తేలిగ్గా నవ్వేస్తూ.

సుబ్బులి మనస్సు నవనీతం అనుకున్నాడు సుబ్బారావు. అదిప్పుడు కరుగుతోంది. తనెన్ని అబద్ధాలాడినా నమ్మేసే స్థితిలో ఉందిప్పుడు సుబ్బులు, తనెంత బాధపెట్టాడిన్నాళ్లూ ఈ పిచ్చిపిల్లని?


'నిన్నిక్కడింక ఉంచను. నాతో హైద్రాబాదు తీసుకెళ్లిపోతాను. నా ఉద్యోగం పోలేదు సుబ్బులూ. నేను నిన్ను వంచించాను' అని అరిచేద్దామనుకున్నాడు.


సుబ్బులింకేమీ వినే స్థితిలో లేదు, అప్పటికే అతని చేతుల్ని పక్కకి తోసేసి దాచుకున్న కొంచెం కన్నీళ్లతో అతని చొక్కా తడిపేస్తోంది.

'పాపం! సుబ్బులు...' అనుకున్నాడు సుబ్బారావు చేతులో అమెచుట్టూ ముడేస్తూ. ●

రంగుల రాట్నం

పురికాస





జిమ్మి కోనేటిరావు

ఈ పేరు ప్రత్యేకంగా ఒక జంతువుకు కూడా మనం ఉపయోగిస్తాం. అంతేకాక దీనికి ఒక అపప్రధ కూడా ఉంది. దీని కాటు మనుషులకు ప్రమాదం అని. ఇది తప్పు. అయితే ఇది విషజంతువే కాని దాని విష ప్రభావం చిన్న చిన్న పురుగుల మీదనే. పన్నెండు పొడవైన 15 జతల కాళ్ళుంటాయి. శరీరం అతి సున్నితంగా వుంటుంది. కాళ్ళు విరగకుండా, శరీరం దెబ్బ తినకుండా పట్టుకోవడం కూడా కష్టమే. చాలా చురుకయింది రాత్రుళ్ళు సంచరించి ఆహారం—బొద్దింకలు, పటం పురుగులు మొదలయినవి — సంపాదించుకొంటుంది. ఆ విధంగా మనకు ఉపయోగమే కదా.

దీని దగ్గర బంధువే మన జెర్రి. ఇంగ్లీషులో ఈ రెండిటిని శతపాదులు-సెంటిపీడులు-అంటారు. జెర్రి విషం మరి కొంచెం తీవ్రమయింది అయినా మనకు ప్రమాదం లేదు. ఇవీ మాంసాహారులే.

రోకలిబండలు కూడ వీటికి సమీప వర్గమే వీటి కాళ్ళు జెర్రి కన్నా ఎక్కువ. అందుకే సహస్రపాదులు — మిల్లిపీడులు — అంటారు. ఇవి పూర్తిగా శాఖాహారులు పాదాలు ఎక్కువ ఉన్నా నడక నెమ్మదే. భయం వేస్తే మాత్రం గుండ్రంగా చుట్టుకొని పోయి అచేతనంగా ఉండిపోతాయి. కొన్ని గ్రంథుల స్రావ ఫలితంగా వీటి శరీరం ఒక అహితమైన వాసన విడుదల చేస్తాయి.



జరిగిన కథ

రాజ్యలక్ష్మమ్మగారి కొడుకు రాజశేఖరం అతనికి రాధతో వివాహమైంది కాని, కొన్నాళ్ళకే ఆమె అందరికీ దూరమైపోయింది రాజశేఖరం రాధ తలపుల్లో పిచ్చివాడైపోయాడు. రాజశేఖరానికి మాధవిలో రాధ కనిపించింది అతనికి కొంత శాంతి కల్గింది శ్రీకాంత్ తనని ప్రేమించాడని మాధవికి తెలుసు కాని, అనురాధ మనసు తెలిసిన మాధవి తనమీద ఆశలుపెట్టుకోవద్దని శ్రీకాంత్‌కి చెప్పేస్తుంది శ్రీకాంత్‌కీ అనురాధకీ దగ్గరుండి పెళ్ళి చేయించేస్తుంది మాధవి ఆమె పిల్లలతో ఎక్స్‌కర్షన్‌కి వెళ్ళినప్పుడు రాజశేఖరం కనిపిస్తాడు. అతనికి టి. బి. అని విని చాలా బాధపడుతుంది శ్రీకాంత్ అక్కడికి వచ్చినప్పుడు మాధవి తన నిర్ణయం తెలియపరుస్తుంది

15

మాధవిలోనికి వస్తూండగా 'రంజిత్,' ఎదురుగా వచ్చాడు, నవ్వుతూ.

'మానాడిక కొలుకుంటాడమ్మా! ఈ శుభఘడియ కోసమే ఎన్నాళ్ళనుంచో నిరీక్షించుతున్నాను చెల్లాయ్! నిన్నెలా అభినందించాలో తెలియడంలేదమ్మా!' అని సెలవు తీసికొన్నాడు.

మందహాసం పెదవులపై చిందులు వేస్తూండగా లోన అడుగు పెట్టిందామె.

'ఏమిటి మాధవీ? ఇదంతా! ఇంద్రజాలంలా వుంది!' రావటమే తడవుగా ప్రశ్నించాడతడు.

'అనను అలాగే వుంటుందితే నీలాంటి వాళ్ళకు ఉన్ననిజాన్ని చెప్పాను! ఇందులో వింత యేముంది?'

'నీకేమైనా పిచ్చిపట్టిందా ఏమిటి?! మన పెళ్ళి అని చాటింపు వేయించావేమిటి? ఊరెత్తుకు తిరగనీయవా?'

'పెళ్ళిచేసికొన్నవాళ్ళంలా తలపంచుకు తిరుగుతున్నారా బావా!?'

'అయితే నా క్షయరోగిని పెళ్ళాడాలన్న వూహ నీకెలా వచ్చింది? ఎందుకిలా నాటకం ఆడావు? ! నీనిండు జీవితాన్ని నాశనం చేస్తానని అనుకున్నావా? అంత ఘోరం చేయగల సాహసం నాకుందనే అన్నావా? అందరి ముందూ పరిహాసం చేయదలుచుకున్నావా? ఒూ రోగిష్టిని'

'పరిహాసం!! అదేం మాట బావా? మనస్సున మనస్సైన నిన్ను హాస్యమాడనా? అదీ అందరిముందు?'

'మరి యిదంతా ఏమిటి మాధవీ? ఎందుకిలా నన్ను హింసించుతున్నావ్? నన్ను బ్రతకనీయదలచుకోలేవా ఒూ నాలుగు నాళ్ళైనా?'

ఆగ్రహానికి నిప్పంటుకుంది. పెద్దగా అరిచాడతడు.

'బావా! ఎందుకలా హైరాన పడతావ్? నేనన్నమాట నిజమే నిన్నుతప్ప మరొకర్ని నా జీవితంలోకి ఆహ్వానించలేను నీ అంగీకారం లభిస్తుందన్న విశ్వాసంతో అలా చెప్పాను. 'కాదు' అను...మాధవీ! వెళ్ళిపో! నీ ముఖం చూపకిక అని ఆజ్ఞాపించు— వెళ్ళిపోతాను. మళ్ళీ జన్మలో నీ ఎదుట పడను' నిశ్చయం ఖంగున మ్రోగిందామె కంఠాన.

ఆశ్చర్యంతో విప్పారిన నేత్రాలతో ఆమె వంకే చూస్తూండిపోయాడా క్షయరోగి. అతని కదంతా యింద్రజాలంలా వుంది: నమ్మశక్యంగా లేదు. కలేమో! కరిగిపోతుందేమో! క్షణంలో అన్నట్లు చూస్తున్నాడు.

'మాధవీ! ఏమి నిర్ణయం? ఆఖరికి రేపో మాపో చావనున్న......'

'బావా! దయచేసి ఆ మాట అనకు. నువ్వున్నావనే నేనున్నాను. నీ కోసమే జీవించుతున్నాను క్షయ క్షయ అని భయపెట్టలేవు నన్ను. మనస్సుపోయే పోకడలు చాలా చిత్రంగా వుంటాయి ఎవరినీ వూహించని నా మనస్సు నిన్నే నిల్పుకుంది ఏనాడో నీకు పూర్తిగా తెలియదు ...' వో క్షణం ఆగింది. స్వరం తగ్గించి అన్నది—

'శ్రీకాంత్ బాబు నన్ను ప్రాణంకన్నా మిన్నగా ప్రేమించారు కానీ నాహృదయం చలించలేదు నా కా వూహే రాలేదు. అందుకే లన్నిచ్చినా అతడిని కాదన్నాను. మనఃస్ఫూర్తిగా అనూరాధకు అర్పించానా అనురాగమూర్తిని. ఈ రోజున అతడెందుకు వచ్చాడో తెలుసా?'

తెలియదన్నట్లు తలవ్వాపాడు.

'నాకు మాటయిచ్చాడు. జీవితంలో వోటమి లభించినప్పుడు, తనలోని అంతర్యామికి సమాధానం చెప్పుకోలేనపుడు నా దగ్గరకే వస్తానని. కాదని అనలేకపోయాను ఆమాత్రం వూరట నానుంచి లభించుతుందనే అతని ధైర్యం. నామీద యింకా ఆశలు నిల్పుకున్నాడు. అది తప్పే. కానీ మనస్సును వంచించలేకపోతున్నాడు నా మనస్సున ఎవరూ లేరనుకుంటున్నాడు. అందుకే అంత నిర్భయుంగా రాగలిగాడు. ఈదాగుడుమూతలుఇలాసాగనీయ గూడదనుకున్నాను అనూరాధ జీవితం ఆహుతైపోతుందిక నేనే మాత్రం ఆలస్యం చేసినా నేనింకా అతణ్ణి ప్రేమిస్తున్నాననే అనుకుంటున్నాడా కళాహృదయుడు. మనస్సువిప్పి చెప్పవలసి వచ్చింది.

అందుకే నిజాన్ని ఒప్పేసుకున్నాను. అతడు ఒడ్డున చేరాడు. నాకంతే చాలు

'నువ్వు అంగీకరించనంటావా' అను— ఇలాంటివి ఎన్నో దెబ్బలు తగిలాయి బావా మాధవికి. కాని నీ నోటినుంచి అలాంటి జవాబు రాగూడదనే ప్రార్థిస్తున్నాను'

'చాలా తొందరపడ్డావు మాధవీ! నీ సుఖాన్నాశించి బావా అదృష్టహీనుణ్ణి ఎందుకున్నావో నా కర్థం గావడంలేదు' కనులు మూసికొన్నాడతడు బాధగా.

'చూడు మాధవీ! కోపం తెచ్చుకోకు ఆలోచించు. అపార్థం జేసికోకు. బాధపడకద్దు నిజాన్ని మనం ఒప్పుకోక తప్పదు. నా జీవితం కొన్ని రోజుల్లోనే ముగిసిపోతుంది. అలాంటి భయంకరవ్యాధి యిది'

'అదంతా నీ భయం బావా! అలా జరగదు డాక్టరుగారు చెప్పారు జబ్బు తప్పకుండా నయమౌతుందని. అయినా పందెం కూడా వేశారు వోనెల రోజుల్లో పూర్తిగా తగ్గిస్తానని.

'పిచ్చిదానా! డాక్టర్లు అలాగే చెబుతారు ధైర్యం చెప్పడంకూడా, చికిత్స విధానమే. కాని నా పరిస్థితి చేయిదాటిపోయింది. ఇక లాభంలేదు నన్ను మాయ చేయబోకు. నేనేం పసిపాపను గాదు. డాక్టరీ చదివానని గుర్తుంచుకో'

'నేనూ పసిపాపను గాదు నా నిర్ణయాన్ని మార్చుకోలేను. నువ్వెన్ని చెప్పినా జీవితాంతం మోడులా వుండిపోయినాసరే!' అతనికన్నా ఓ మెట్టు పైకి ప్రాకిందామె నిర్ణయం.

'తర్వాత విచారించినా ప్రయోజనం వుండదు. అమ్మ ఒప్పుకోదు. అసలు సారథి నాముఖం కూడా చూడడలా చేస్తే'

'అమ్మా, సారథిఅన్నయ్యా గాదు మీతో జీవితాన్ని పంచుకునేది. మాధవి.'

'ఊహించడం చాలా సులభం మాధవీ! ఆచరణలోకి రాగానే అందాలన్నీ ఎగిరి పోతాయి'

'అయ్యో! మహానుభావా! నేనేం పసిపాపనుగాదని యింతకుముందు చెప్పాను,



మనుషులూ...

మళ్ళీ మళ్ళీ చెప్పలేను బాబూ! ఏమిటల భయపెడతావ్? భయం అనురాగాన్ని అణిచి వేయలేదు' అన్నదామె.

'నాకే యిష్టంలేదు' నెమ్మదిగా లేచి కూర్చున్నాడతడు.

'నీ ఆ గుండెలమీద చేయి వేసుకుని మరీ చెప్పు బావా! నిజాన్ని దాచకు. ఓ నిండు జీవితాన్ని బలి గొంటుందదే. చెప్పు! 'మాధవీ! నిన్ను ప్రేమించలేదు, ప్రేమించలేను, అని! ఊ! చెప్పు! బావా!'

నిర్విణ్ణుడయ్యాడతడు. ఆమె అలా అంటుందని, అంత లోతుగా తన అంతరంగాన్ని శోధించుతుందని వూహించలేకపోయాడు. నిర్భయంగా నిస్సంకోచంగా, లజ్జ అన్నదేమాత్రం లేకుండా అలా నిజాన్ని చెప్పమంటుందని అనుకోలేదేనాడూ. ఈ క్షణం మధురమో కాదో తెలియకుండా వుంది.

ఆ త్యాగమయికేమని సమాధానం చెప్పాలో స్ఫురించకుండా పోయింది. 'ఒక వేళ 'సానుభూతి' కాదుగదా! ఈ బావపైన!' అన్నవూహ మెరుపులా మెరిసింది లోలోన.

'మాధవీ! ఎందుకిలా నిర్ణయించుకున్నావ్? ఈ బావమీద జాలి పడుతున్నావా?' సూటిగా చూస్తున్నాయి అతని కళ్ళు. పెద్దగా నవ్విందామె. నవ్వుతూనే అన్నది—

'మంచి వూహాగానమే చేశావు బావా! ఇంతవరకూ తట్టనే లేదేమిటి నీకంత గొప్ప వూహ? అయినా తెలియక అడుగుతున్నాను. సానుభూతితో ఎన్నాళ్ళు బ్రతుకుతాం? కేవలం జాలేనా యిన్నాళ్ళు ఈ మాధవిని యిక్కడ బంధించి వుంచింది? ఒకమాట గుర్తుంచుకోవాలి బావా! ఏనాడైనా నిన్ను విసుక్కున్నానా? విదిలించానా? అలసిపోయినా విశ్రాంతి తీసుకున్నానా? ఇదంతా జాలే నంటావా?

ఒక్క సానుభూతి అంత పనిచేయిస్తే దెపుడు వింటున్నావా? జాలే అనుకుందాం కాసేపు! మరి వుద్యోగం వదులుకున్నా నెందుకు? నువ్వు ఆరోగ్యవంతుడవై వెళ్ళిపోతావు? అప్పుడేమవుతాను? నన్నెవరు

మనుషులూ ...

పోషించుతారు? నీమీద నేను చూపిన జాలి వస్తుందా? పల్లెలో ఈ సంగతి అందరికీ తెలిసిపోయిందని నీకు తెలియదు

కాకుల్లా పొడుస్తారు నేను వెళ్ళగానే. ఎందుకు భరించాలి ఆ హేళనల్ని? ఆ అవాక్కుల్ని చెప్పు! ఇపుడు!'

'ఏమో! నేను నమ్మలేక పోతున్నాను మాధవీ! సానుభూతి కాదని సరిపెట్టుకోలేక పోతున్నాను. నీ కోపం వస్తుంది. నాకు తెలుసు. కాని సానుభూతితో జీవితాన్ని పంచుకోలేను. దానికంటే ఈ రోగంతో నరకమైనా అనుభవించడమే హాయిగా వుంటుంది.'

'ఇదిగో! బావా! నీ ఊహా వాదనల్ని కట్టిపెట్టు. జీవితాధారాన్ని వదులుకున్నాను. అన్యాయము కాదన్నాను. అపవాదుల్ని నెత్తిన వేసుకున్నట్లే కావాలని నీ వాదనే నిజమని వూరుకుంటే, ఇన్నింటిని భరించిన ఈ మాధవిని నమ్మలేనని అంటున్నావు నువ్వు! ఇంకా ఏం చెప్పగలను'

'నిజమే! ఒక వైపునుంచే ఆలోచించుతున్నాను. ఏమిటో! మనిషి మనసు గురించే ఎక్కువ ఆలోచించుకుంటాడు ఎపుడూ. కానీ ఒక్కమాట మాత్రం విను మాధవీ! మళ్లీ భయపెడుతున్నానని భావించకు ఈ అంటువ్యాధిని పూర్తిగా అణిగిపోనివ్వు అనాడే నిన్ను మనఃపూర్తిగా ఆహ్వానించుతాను. అంతవరకూ ఈ సంగతి యింకెవరికీ తెలియనీయకు.' అన్నాడతడు.

'మరీ పిరికివాడివై పోతున్నావు బావా! సరే! కానివ్వు! మాధవి జ్యోత్స్నే ఫలిస్తుందో! నీ కోరికే తీరుతుందో! చూద్దాం!' అన్నదామె

అతని హృదయం నిండుగా ఆలోచనలు విరుచుకు పడుతున్నాయి. దేన్నైతే అతడు ఓ రోజున ఆశించాడో, అదినాడు అందినా అందుకోలేక పోతున్నాడు. స్వార్థం తలెత్తిందేమో తన లోపని భయపడుతున్నాడు.

ఆ అనురాగమయిని కాదన లేడు. అపుడని అందరికీ చెప్పలేడు ఆమె వాదన విన్నతరువాత అతని అంతరంగాన ధైర్యం మేల్కొంటోంది ఆశ కలుగుతోంది ఆనందాలు మేనిన్ని కదుపుతున్నాయి ఆత్మవిశ్వాసం తీవలు వేస్తోంది. వేయి యేనుగులకున్నంత బలం వున్నట్లనిపించుతోంది ఇపుడు.

'మాధవీ! నువ్వు ... నువ్వొన్నావు! నా కోసం! ఇంకా నాకేం కావాలి? ఈ రోగమేం చేస్తుంది నువ్వన్నట్లు తగ్గిపోతుంది దానికి నువ్వుంటేనే భయం నాకు తెలుసు నువ్వు అలా అంటావని మాధవీ! తోడుగా నడువు! చాలు! నీడలా నిలువు! ఇంకేమీ వద్దు! ఈ లోకాన్నంతా ఎదిరించి పోరాడగలను నీ ఆ సుందర నయనాలలో వెలిగే కాంతి రేఖలు చాలు నాకు. అవే దారి చూపుతాయి. నువ్వు.. నువ్వు.. మామూలు మనిషివి గాదు! మాధవీ! నీలో మానవత్వమే గాదు. దివ్యత్వం కూడా వుంది అనురాగమయివి! నువ్వు. ఆనందజ్యోతివి.' ఎన్నో వూహలు పెనవేసుకున్నాయి

మరునాడు డాక్టరు రాగానే ఉత్సాహంగా మాట్లాడాడతడు


'డాక్టరుగారూ! మా మాధవి దేవతల్లో పుట్టవలసిన మనిషి. పొరబాటున మనిషిగా జన్మించింది. ఇంత గడ్డురోగంకూడా భయంవేసి పారిపోతుంది చూడండి! లేచి నాలుగడుగులు వేయగానే నీరసంతో కూలబడేవాణ్ని. ఇపుడు చూడండి! ఎంత బలంగా వున్నానో! రోజూ సాయంత్రం నన్ను షికారుకు వెంటబెట్టుకు వెళ్తోంది నడిపించే'

మాధవి ఏదో హామీ యిచ్చిందని తెలుసుకున్నాడాయన. అందుకే అన్నాడామెతోనే.

'ఏమ్మా! మంచి మందే వేసిఇస్తున్నావే! రాజశేఖరం యుద్ధానికొస్తాడు వెళ్తున్నాను. అదేనమ్మా! కావలసింది ప్రతి మనిషికీ ఆత్మవిశ్వాసం వుండాలి. అది లేనినాడు వేయిమంది దేవుళ్ళైనా ఏమీ చేయలేరు చెప్పినా అనుభవించలేడు జాగ్రతగా చూస్తూండు. ఈ రకంగా సాగిపోతే చాలా తొందరగా కోలుకుంటాడు. అదంతా నీ చేతుల్లోనే వుంది. నువ్వు బి. సి. జి. వేక్సినేషన్ తీసుకున్నావు! ఫరవాలేదులే యిక.' వెళ్ళిపోయాడాయన.

మాధవి వంట చేస్తూండగా అనూరాధ జాబు వ్రాసింది అంటూ పిలిచాడతడు. శ్రీకాంత్ కూడా అందులోనే వ్రాశాడు. ఇరువురూ కృతజ్ఞతలు చెప్తూ ఎంతో ఆప్యాయత నొలికించుతూ ఏమేమో వ్రాశారు.

చివరిలో 'మాధవీ! స్నేహం యింత తీయనైనదని నేనేనాడూ వూహించనే లేదు రెండు జీవితాల్లో వసంతాన్ని నింపావు. నిన్నెలా మరిచిపోగలను?!'



ఏమిచ్చి నీ రుణం తీర్చుకోను? వుహూ! వద్దు! నీకు రుణపడే వుండనివ్వు నా మనస్సే నీకు మందిరంగా వుంది, నిన్నే దేవతగా కొలువగలనా? అంత భాగ్యం నాకు అందుకుందంటావా? అందాలని నీ ఆశీస్సులు పంపించు' అంటూ వ్రాసింది అనూరాధ.

బాబు చదివి 'మరీ పిచ్చి మనిషి!' అంటూ మడిచి మళ్లీ కవర్లో పెట్టింది. ఆ కవర్ని అలమారులో పెడుతూండగా అడిగాడతడు.

'నీ చేతినున్న వాచీ ఏది? మాధవీ! నిన్నా కన్పించలేదు!'

క్షణమాత్రం మౌనం వహించిందామె

'నీ కళ్లనుంచి దేన్నీ దాయలేం బాబా! అయినా యిప్పుడా వాచీ ఎందుకు నీకూ వుందిగా బావా?'

'నాకు లేదని గాదు నేనంటున్నది, నీ వాచీ ఏమైందని అడుగుతున్నాను'

'ఏమవుతుంది? ఎందుకులే అని అమ్మి వేశాను మొన్ననే!'

'ఎందుకూ?'

'అన్నయ్యకు డబ్బు అవసరం వచ్చింది నాదగ్గరేమో అంత లేదు అందుకని అమ్మివేశాను'

'అయితే యింకా పరాయివాణ్ణేనన్న మాట! ఆమాత్రం డబ్బు నేనా బావ యివ్వగూడదనుకున్నావా? నీ పరిధులో నువ్వుంటూ 'నేనున్నాను! నీకోసం!' అంటే ఎలా నమ్మతాను మాధవీ! మరీ అంత పిచ్చివాణ్ణి అనుకోకు. నిన్నేమీ బొట్టుపెట్టి పిలవలేదుగా నేను? నేను చచ్చిపోతున్నాను వచ్చి బ్రతికించు చెల్లీ' అనలేదే!'

'ఇదేం పోట్లాట బావా? యింత చిన్నదానికి! అబద్ధం ఆడే మనిషినా యీ మాధవి! అంతేనా యిన్నాళ్లనుంచి నువ్వు కనిపెట్టింది? నాకోసం అవసరమైననాడు తప్పక నీనుంచే అందుకుంటాను. నీముందే చేయిజాచి అడుగుతాను బావా! ఎవర్నీ ఏమీ అడగను అడగలేను!' అభిమానం వరదలై ప్రవహించింది.

'ఆమాటే చాలు మాధవీ! నీకేం కావలసినా నేనున్నానని గుర్తుంచుకో! కష్టాల్లో, సుఖాల్లో నీతో నడిచి

మనుషులా ...

దానివ్వు. నడిపించు నువ్వే!' తృప్తి నిండు కొచ్చిందతని కంఠాన.

వ్యాధి తగ్గుముఖం పట్టింది చాలా వరకు. అంతులేని ధైర్యం ప్రవహించు తోందతనిలో. మాధవి అతనికంటికి ప్రత్యక్షదైవంలా కన్పించుతోంది

రోజులు గడుస్తున్నాయి. రోగమూ జారిపోతోంది. ప్రతి సాయంత్రమూ షికారుకు తీసుకు వెళ్తోంది, పదిరోజుల నుంచి. 'బీచ్'లో కూర్చోగానే సంభాషణల్ని జాగ్రత్తగా నడిపించుతుంది పొరబాటున కూడా 'క్షయ'ను గురించి మాటైనా దొరలనీయదు. ఉత్సాహవంతమైన కబుర్లతో కాలాన్ని గడిపి వేస్తుంది.

'రేపు అత్తయ్యకు ఉత్తరం వ్రాయనా బావా! ఎంతో బెంగపడిపోతోంది. నీ క్షేమ సమాచారాలు తెలుసుకోవాలనీ, నిన్ను చూడాలని' అన్నదామె

'ఏమని వ్రాస్తావ్? రమ్మనా! ఈ మాట ముందే వ్రాయకు. ఈ వయస్సులో అంత బాధను ఒక్కసారే భరించలేదు. బావను చూశానని వ్రాయి. కొన్ని రోజుల్లో యింటికి వస్తాడని తెలియజేయి.'

తరువాత ఏవో కబుర్లు చెప్పుకుంటూ చీకట్లు అలుముకునేవరకూ అక్కడే వుండిపోయారు. వెన్నెలరేఖలు పరుచుకుంటూండగా లేచారిద్దరూ.

'ఇంత అదృష్టవంతుణ్నని నేనెపుడూ అనుకోలేదు. మాధవీ! నాకీ రోగం రావటం నా అదృష్టమే నిజంగా! లేకపోతే నిన్ను పోగొట్టుకునేవాణ్ణి. జీవితాంతం వ్యసనాలకు బానిసనై తిరుగుతూండేవాణ్ణి. నిన్ను...నిన్ను ..'

'అబ్బబ్బ! చాల్లేవయ్యా! మహానుభావా! ఈ పొగడ్తలంటే నాకు మహా భయం. మనిషిని మైమరిపించి ఎక్కడికో త్రోసి వేస్తాయి. వింత వింత వూహల్ని అల్లుతాయి ఆఖరికి మనిషిని మనిషిగా నిలబడనియవు.'

దారిపొడుగునా మాట్లాడుతూనే వున్నాడతడు. ఇంటికి రాగానే నౌకరు వో వుత్తరం తెచ్చి ఆమె చేతిలో వుంచాడు

'మధ్యాహ్నం వచ్చిందమ్మగారూ! మీకివ్వడం మరిచిపోయాను' అంటూ,

ఎవరా అన్న కుతూహలం చెలరేగింది రాజశేఖరంలో.

'ఎవరు వ్రాశారు? మాధవీ!' అన్నాడు.

'అన్నయ్య!' ఆమె వుత్తరం చదువుతూనే సమాధాన మిచ్చింది.

'ఏమని వ్రాశాడు? నిన్ను రమ్మనా? ఈ నరకం నుంచి త్వరగా విముక్తి లభించదంటున్నాడా?'

'అదేమీ లేదు బావా! అక్కడి పరిస్థితులు వ్రాశాడు అంతే. నీ గురించి ఒక్క అక్షరం కూడా వ్రాయలేదు' అన్నది.

'ఎందుకనీ?!' ఆశ్చర్యపొయాడతడు.

'అంతే! అన్నయ్య తనకు నచ్చని పనిని గురించి ఒక్క అక్షరం కూడా వ్రాయడు. అనడు. ఎదుటివాళ్ల మనస్సుల్ని నొప్పించడం రాదు అన్నయ్యకు.'

కాని రాజశేఖరానికి లోన ఎంతో బాధగా వుంది. ఆమె అంత చెప్పినా, తనను గురించి సారథి మనస్సున మంచి అభిప్రాయం యింకా వుండి వుండదు. అందుకే యిలా ఏమీ పట్టనట్లు వుండి పోయాడు. ఇంకా వ్యసనాలతోనే బ్రతుకుతున్నా ననుకుంటున్నాడేమో!' అతడు ఆలోచించుకూనే ప్రశ్నించాడు—

'సారథి యింకా నా గురించి చెడుగానే అనుకుంటున్నాడా?'

'మనిషిలో నమ్మకాన్ని త్వరగా తీసుకురావడం కష్టం. బావా! అన్నయ్య దనలే అదోరకం మనస్తత్వం చూసిగాని నమ్మడు.' అన్నదామె.

అతని ఆలోచనలు సాగిపోతూనే వున్నాయి


'నిజమే! మాధవీ! చూసి నమ్మడమే మంచిది. అయినా అతనికెందుకుండాలి నామీద అంత సదభిప్రాయం. అదీగాక అపుడు నేను మనిషినేగాదన్నట్లు ప్రవర్తించానులే! అమ్మ కూడా ఎంతో బాధపడింది. నువ్వు రాకపోతే నాలో చలనం వచ్చేదేగాదు. నిజంగా అమ్మ నిన్ను పిలవనంపడం నా అదృష్టమే. లేకపోతే అలాగే పశుప్రకన్నా హీనంగా పడి వుండేవాణ్ణి. అబ్బ! తలుచుకుంటేనే అసహ్యం వేస్తోంది ఆనాటి నా ప్రవర్తనకి' గతంలోకి జారిపోయిందతని మనస్సు.

'మరీ సున్నితంగా వుండగూడదు బావా' బాధలు రాక మానవు. సున్నితత్వం బాధల్ని మరింత పెద్దగాజేసి చూపుతుంది. అందుకే అంత మృదుత్వాన్ని అలవరచుకోగూడదు'

సారథికి 'రాజశేఖరానికి క్షయ' అని వ్రాయలేదామె ఆమాట చెవిని సోకగానే వచ్చి తనను వెంటబెట్టుకుని వెళ్తాడనే అలా చేసింది. అక్కడే 'అత్తయ్యకూడా వుంది' అని వ్రాసింది. ఆమె గాలి మార్పుకోసం అక్కడ వుంటున్నట్లు తెలియజేసింది. లేఖలో సారథి ఆమె నోసారి వచ్చి వెళ్లమని వ్రాశాడు

త్వరలోనే రావడానికి ప్రయత్నించుతానని వ్రాసిందామె. ఆ సంగతులేమీ రాజశేఖరానికి చెప్పలేదు.

(ఇంకా వుంది



వారఫలం

20-2-1970 శుక్రవారం మొదలు 26-2-1970 గురువారం వరకు

మేషం: వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రావలసిన డబ్బు మీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరుతాయి.

వృషభం: కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు— బంధువులకు సహాయం చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం: వృత్తిలో అనుకూల వార్తలను వింటారు అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వారం ఆఖరులో సామాన్యమైన పనులకు కూడా యెంతో కృషి చేయవలసి వస్తుంది.

స్త్రీలకు— శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు. పుణ్యకార్యాలు చేస్తారు.

కర్కాటకం: అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

సింహం అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. నూతన విషయాలు తెల్సుకొంటారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కన్య. లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల: వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృశ్చికం వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ప్రయాణం ద్వారా కార్యసాధనకు చేయగలరు.

స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరతాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలముగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది నూతన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది బంధుమిత్రులను కల్సుకొంటారు.

మకరం: కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు. ప్రయాణాలు వాయిదాపడతాయి. ఆందోళన కలుగుతుంది. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం: ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది. వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది అధిక వ్యయం జరుగుతుంది.

మీనం: కొన్ని వ్యవహారాల్లో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. వృత్తిలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. మధ్యలో ప్రయోజనం గల పరిచయాలు యేర్పడుతాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. సాటి వారిలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

—మహేష్

వృథాసు

పెద్దిభొట్ల సుబ్బరామయ్య



అర్ధరాత్రి ... మసక వెన్నెల ... 'రివ్వున' చల్లగాలి... నేను భుజంమీది తుండును మెడ చుట్టూ చుట్టుకుని కూర్చున్నాను. పక్కన ఎక్కడో పసిపిల్ల ఏడుపు...అటు తిరిగి చూశాను. ఆ తల్లి నిద్ర మత్తులోనే పిల్లను సముదాయిస్తున్నది.

ప్లాట్‌ఫారం నిండా జనం... నిన్నటి రోజు ఉదయంనుంచీ రైళ్ళులేక, వేరే దారిలేక, చిక్కుబడిపోయిన జనం ఆ కటిక నేలమీద చలిలో అడ్డదిడ్డంగా పడుకుని నిద్రపోతున్నారు.

నేను కళ్ళార్పకుండా ఆ మసక వెన్నెలతో మిలమిల లాడుతున్న రైలుపట్టాల వంకనే చూస్తూ కూర్చున్నాను. ఇప్పుడో మరి కొద్ది సేపట్లోనో, లేక రేపో మా అందరి అదృష్టం పండితే రైలు వస్తుంది. ఎలాగో కష్టపడి అందులో నిలబడేందుకయినా చోటు సంపాదించుకుంటే, ఆ రైలు దాని అనుగ్రహం ఉన్నంతవరకు తీసుకుపోయి వొదిలి పెడు

తుంది.

నా పక్కనే ఎవరిదో నీడ కదిలింది. నేనటు చూశాను. ఒక వ్యక్తి సన్నగా దగ్గి, 'అగ్గిపెట్టె ఉందా?' అని అడిగాడు చేతిలో బీడీ ఉంచుకుని. నేను జేబులో నుంచి అగ్గిపెట్టె తీసి యిచ్చాను. అతడు కొంచెం పక్కకు తిరిగి బీడీ వెలిగించుకుని, అగ్గిపెట్టె తిరిగి యిచ్చేసి, స్తంభాని కానుకుని రెండు దమ్ములు పీల్చాడు నేను అతని వంకనే చూస్తూ కూర్చున్నాను.

అతడు అంతలో తువ్వాలుతో మూతి కప్పుకుంటూ 'సగం మీసం గొరిగేశారు' అన్నాడు.

తర్వాత అతి సహజమైన కంఠస్వరంతో నెమ్మదిగా 'నేనిక్కడ టీచరుగా ఉంటున్నాను. పదిహేనేళ్లు దాటింది. అయిదారు రోజుల్రకిందట మేముంటున్న యింటిగోడమీద 'గో బ్యాక్' అని రాశారు. ఇంటికి ఉత్తరాలు, హెచ్చరికలు పంపించారు. ఒకనాడు రాత్రి వేళ యింటిమీదికి వచ్చి పడ్డారు. రాత్రి పన్నెండు గంటలవేళ...మా ఆవిడా నేనూ పసిపిల్లను దగ్గర పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కూర్చుని వున్నాం...అప్పుడు [illegible]ంగా మూక వచ్చిపడింది. తలుపు తియ్యకపోతే బద్దలు కొడతారేమో అనిపించింది. మా ఆవిడను మరుగుదొడ్లో దాక్కోమని చెప్పి, నేను వెళ్లి తలుపు తీశాను. అంతా లోపలికి తోసుకు వచ్చారు... తాగి తూలుతున్నారు. బండబూతులు పేలుతున్నారు. ఇంట్లో సామానంతా చిందరవందర చేశారు. చేతికి దొరికింది తీసుకున్నారు తర్వాత నన్ను నలుగురూ పట్టుకుని 'క్షవర కళ్యాణం జెద్దాం...' అన్నారు. ఈ పని చేశారు. అంతసేపూ ఇంటికప్పు ఎగిరిపోయేట్టు నినాదాలు చేసి నన్ను కూడా 'జై!' అనమన్నారు. నేను గొంతు పగిలిపోయేలా అరిచాను. తర్వాత వెళ్లిపోయారు అప్పటికి తెల్లవార్నాయి. ఆ ఉదయమే మా వాళ్లను పంపించేసి నేను సెలవుకోసం ఆగిపోయాను ... అదీగాక, పరిస్థితులు చక్కబడతాయని నమ్మకం కూడా ఉంది. కానీ నిన్న రాత్రిలో బుణం తీరిపోయింది ... నన్ను కూడా తరిమేశారు' అన్నాడు.

అతడు మాట్లాడుతున్నంతసేపూ అతని వంకనే చూశాను. నీడలో కూర్చున్నందువల్ల అతని ముఖం నాకు స్పష్టంగా కనిపించలేదు. అతడు నిట్టూర్చడం వినబడింది నేను మళ్లీ రైలు పట్టాల వంక చూస్తూ ఉండిపోయాను ఎదురుగా ఆకాశంలో రెండు చుక్కలు తళ తళ మెరుస్తున్నాయి. తెల్లని రెక్కలు తటతట కొట్టుకుంటూ, విచిత్రంగా అరుస్తూ ఏదో పక్షి ఎగిరిపోతున్నది.

స్టేషనుమాష్టరు చేతిలో లాంతరు పట్టుకుని ప్లాట్‌ఫారంమీద అడ్డదిడ్డంగా పడుకుని ఉన్న మనుషులను తప్పించుకుంటూ విసుక్కుంటూ నడిచి వస్తున్నాడు. నేను లేచి వెళ్లి ఆయనపక్కనే నడుస్తూ 'సార్! బండి ఎప్పుడొస్తుంది సార్?' అని అడిగాను.

స్టేషనుమాస్టరు ఆగాడు. ఒక్క క్షణం నావంక చూసి తర్వాత కుడిచేత్తో ఆకాశంవంక చూపించి 'భగవంతుడికి తెలుసు ..' అన్నాడు తర్వాత గొణుక్కుంటూ వెళ్లిపోయాడు.

నేను మళ్లీ మామూలు చోటనే కూలబడ్డాను. నా పక్కనే ఉన్న వ్యక్తి నవ్వి 'అవును మరి...ఆయనకు మాత్రం ఏం తెలుస్తుంది? టెలిగ్రాఫ్ తీగలన్నీ తెగిపోయి, మూడురోజులయింది...' అన్నాడు.

నేను చలికి వణుకుతూ కూర్చుండిపోయాను. ఆ వ్యక్తి బీడీ చివరిదమ్ములు పీలుస్తున్నాడు కాబోలు చిటచిట మని సన్నని సవ్వడి వినబడుతున్నది. అతడంతలో బీడీముక్కను దూరంగా విసిరిపారేసి కుడిచేత్తో గడ్డం నిమురుకుంటూ ఉండిపోయాడు. తర్వాత నన్ను భుజం మీద తట్టి పిలిచి పక్కనే పసిపిల్లను పెట్టుకుని పడుకుని ఉన్న ఆడమనిషిని చూపిస్తూ 'సాయంకాలం వాళ్లతో మాట్లాడాను ..ఆమె మెడమీద నెత్తురు చార చూసి 'ఏమిట'ని అడిగితే చెప్పింది. ఇంటిమీదికి మనుషులు వొచ్చిపడి వొంటిమీది నగలన్నీ ఇమ్మంటే తానే అన్నీ వొలిచి యిచ్చిందట .చివరకొకడు 'ఆ తాళిబొట్టు' అన్నాడట. ఆమె ప్రాధేయపడితే వినక బలవంతంగా మెడలో తాళిబొట్టును పట్టుకుని లాగాడు. దాంతో మెడమీద రక్తం చిమ్మింది...ఆమె కూతురు పదహారేళ్ల పిల్లకు...జ్వరం... అందులో ఒకటే ఏడుపు...' అన్నాడు. నాకు అంతలో సీత గుర్తుకు వచ్చింది.

...మే మిద్దరం ఉలిక్కిపడ్డాము. చెవులు రిక్కించి విన్నాము. మరుక్షణంలో యిద్దరం లేచి పరుగెత్తుకువెళ్లి కటకటాల కానుకుని నిలబడి చూశాము. స్టేషనుకు కొద్ది దూరంలోనే పెద్ద గుంపు కనబడింది. ఎంతమంది మనుషులుంటారో ఊహించడం కష్టం... అందరూ ఏదేదో అరుస్తూ రణగొణధ్వని చేస్తున్నారు స్టేషనుకు దగ్గరలోనే ఉన్న ఒక డాబా యింటిముందు నిలబడి నినాదాలు చేస్తున్నారు.

నేను నేలమీద పడుకుని ఉన్న వాళ్లను జాగ్రత్తగా తప్పించుకుంటూ బయటికి వెళ్లి ఒక్కక్షణం ఆగాను. తర్వాత వేగంగా పరుగెత్తుకుంటూ వెళ్లి ఆగుంపు వెనక నిలబడ్డాను. అక్కడ అందరూ 'రేయ్! వాసుదేవరావ్! దిగిరారా...' అని అరుస్తున్నారు. 'మా ప్రెసిడెంటూ బతికింది సాలిక దిగిరారా...' అని అరిచాడు నా పక్కన ఉన్న ఒక వ్యక్తి...

అంతలో ఒకడు ప్రహరీగోడ ఎక్కి కూర్చుని పెద్దగా 'వాడి ట్రాక్టరుందిరా యిక్కడ...' అన్నాడు. దాంతో మరొక పదిమంది బిలబిలమంటూ గోడఎక్కి అవతలవైపు దిగారు. ట్రాక్టరునిండా పెట్రోలు పోశారు. మరుక్షణంలో బుసబుసమని మంటలు లేచాయి. జనం ఆ ఊవల ప్రహరీతలుపు పట్టుకుని నిలబడి 'జై! జై!' నినాదాలు చేస్తున్నారు! ట్రాక్టరు కాలిపోతున్న ఆ వెలుగులో నినాదాలు చేస్తున్న వారి ముఖాలు చిత్రంగా కనిపించాయి. ఆ దహనకాండ దాదాపు పది నిముషాలలో పూర్తయింది. ఇక ఆ జనానికేమీ కనిపించలేదు. ఆ యింటిని వొదిలి అందరూ మరోవైపుకు వెళ్లిపోయారు ట్రాక్టరు యింకా కాలుతూనే వుంది. నేను ప్రహరీ గోడమీదుగా చూస్తున్నాను అంతలో నా పక్కన ఒక వ్యక్తి వచ్చి నిలబడ్డాడు. తగలబడిపోతున్న ట్రాక్టరు వంక చూస్తూ నిట్టూర్చాడు. నేను ఉదిరిపడి చూశాను.

ఆ వెలుగులో ఆ వ్యక్తి కళ్లలో నీళ్ళు మిలమిల లాడాయి.

ఆ తర్వాత ఆ వ్యక్తికూడా నాపక్కనే నడిచి వచ్చాడు. మధ్యలో నిట్టూర్చి 'పాతిక ఏళ్లయింది ఇక్కడికి వొచ్చి ... ఇన్నాళ్ళూ 'దొర దొర' అని నెత్తిమీద పెట్టుకున్నారు. వీళ్లకు ఎంతో చేశాను. తీరా ఈ నాడు పరాయివాణ్ణయి పోయాను ...మూడు రోజులనుంచీ ఈ తీరున దాడి చేస్తున్నారు. మా వాళ్లను అయిదు రోజుల క్రిందట పంపించేశాను. వాళ్ళు నెల్లూరు చేరారో లేదో తెలీదు. అప్పటి నుంచీ అప్పుడొక రైలూ అప్పుడొక రైలూ తప్ప సక్రమంగా రైళ్ళు లేనే లేవు...బస్సులూ లేవు...' అన్నాడు.

'మీరూ ఎలాగో ఒకలాగా వెళ్లలేక పోయారా?' అని అడిగాను నేను 'వెళ్లే వాణ్ణే...' కాని మనసు వెనకాడింది. ఈ ఊరిని నా స్వంత ఊరనుకున్నాను. ఈ జనం అంటే నాకు ఎంతో యిష్టం ...వారివి కల్లాకపటం లేని మనసులు. వారిని నా మనుషులనుకున్నాను అందు వల్లనే ఈ మూడురోజులూ నరసింహన్ అనే ఆరవమిత్రుడి యింట్లో అజ్ఞాత వాసం చేస్తూ ఉండి పోయాను. ఇక ఇక్కడ ఏమీ మిగలలేదు. వెళ్లి ఏరైలు వస్తే దాన్ని ఎక్కి...' అంటున్నాడా వ్యక్తి. అంతలోనే ఆయన కంఠం పూడుకు పోయింది.

తుఫాను


నేను హఠాత్తుగా ఆగి 'మీ కిక్కడ పొలాలున్నాయా ?' అని అడిగాను.

'ఉన్నాయి ... చాలా కాలంనుంచీ వ్యవసాయం చేస్తున్నాను ఎందుకూ కొరగాని భూములలో ఈ చేతులతో ఎంతెంత పంట పండించానో లెక్క లేదు. పంపులు పెట్టించి, ట్రాక్టర్లతో దున్నించి కూరగాయల దగ్గర్నుంచీ ఎన్నో పండించాను. ఎన్నో కుటుంబాలు రెండుపూటలా కూర నారలతో తిండి తింటూ హాయిగా ఉన్నాయి. ఆ జనంకూడా...' అంటూ ఆగాడాయన. ఆయన గొంతులో ఏదో అడ్డం పడినట్టయింది. అంతలోనే సర్దుకుని 'ఆ జనం కూడా ఎంతో మంచి వాళ్ళు, స్నేహానికి ప్రాణంయిస్తారు రాష్ట్రానికేదో శనిపట్టింది. కాని కాలం వచ్చి యిట్లా...' అన్నాడు.

అంతలో యిద్దరం ప్లాట్‌ఫారంమీదికి వచ్చాము అంతకుముందు అక్కడ ఉన్న టీచరు నావంక చూసి 'అగ్గిపెట్టె మళ్లీ యివ్వండొకసారి...' అని అడిగి తీసుకున్నాడు. వాసుదేవరావు అక్కడే కూర్చుని నెమ్మదిగా 'నిన్నటినుంచీ ఆ నరసింహన్ నన్ను కడుపులో పెట్టుకుని కాపాడాడు. ఏదీ, నాకూ ఒక బీడీ యివ్వండి. నిన్నటి నుంచీ సిగిరెట్టు లేకుండా ఉండి పోయానూ' అంటూ బీడీ అడిగి తీసుకుని ముట్టించుకున్నాడు. టీచరు. 'అవును వీళ్లకు మనం తప్ప మిగిలిన అందరూ మిత్రులే కదా ?' అన్నాడు.

నేను అక్కడే కూలబడి దూరంగా రెండో రైల్వే లైను చివరఉన్న కదలని రైలువంక, చెడిన ఇంజనువంక చూస్తున్నాను. ఆ యిద్దరూ నెమ్మదిగా ఏదో మాట్లాడుకుంటూ కూర్చున్నారు. అంతలో మళ్లీ స్టేషనుమాస్టరు అటు వైపు వచ్చాడు ఒకచేతిలో లాంతరు పట్టుకుని రెండో చేత్తో క్రాపు సర్దుకుంటూ నడిచిపోయాడు.

ఇది రెండోరోజు...ఇలా ప్లాట్‌ఫారం మీద నివాసం మొదలై దాదాపు ముప్పయి గంటలు దాటింది. ఈ జనం, పిల్లాపాపా, ఆడా మగా అందరూ ఆనాడు రైల్లో క్రిక్కిరిసి ఉన్నారు దాదాపు అందరూ కట్టుబట్టలతో ఇళ్ళు, ఊళ్ళు, ఉద్యోగాలు వొదిలిపెట్టి ప్రవాసం వస్తున్నవారే ... అందరి ముఖాలలో దైన్యం, దిగులు, గూడు కట్టుకుని ఉన్నాయి. ఆరైలు చాలా నెమ్మదిగా నడుస్తూ వచ్చింది. యాభై మైళ్ల దూరం గడిచేందుకు దాదాపు ఆరు గంటలు పట్టింది. రాత్రి ఎనిమిది గంటల వేళకు ఇక్కడికి చేరుకున్నది. చుట్టూ తలుపులూ కిటికీలూ మూసుకుని లోపల బిక్కు బిక్కు మంటూ కూర్చుని ఉన్నారు జనం...'ఇక్కడ రైలు ఎందుకింతసేపు ఆగిందా' అని అనుమానం వచ్చి నేను కిటికీ రెక్క ఎత్తి తల బైటికి పెట్టి చూశాను. ఇంజనుముందు ఏదో గొడవ జరుగుతున్నది. జనం విపరీత సంఖ్యలో గుమికూడి రైలును ఆపు చేశారు కొద్దిసేపు తర్వాత గార్డు వచ్చాడటు...నేను 'ఏమిటండీ అది' అని అడగ్గా 'ఏముంది బాబూ! రైలు యింక ముందుకు వెళ్లేందుకు వీల్లేదట' అంటూ వెళ్లిపోయాడు. నేను కొయ్యబారిపోయాను. వీళ్ళు మనలను అక్కడ ఉండనివ్వక, ఊళ్ళు వొదిలి వాళ్ళ ప్రాంతం వొదిలి వెళ్లమని తరుముతున్నారు. పోదామంటె వీల్లేకుండా బస్సులనూ, రైళ్లనూ ఆపు చేస్తున్నారు. ఎలా చావడం? నేను అలా చూస్తూ ఉండగానే కొద్ది క్షణాల్లో రైలు



పెట్టెలమీద దాడి ప్రారంభమైంది. జనం బలవంతంగా ప్రయాణీకులందర్నీ దింపి వేశారు. కిటికీల అద్దాలు పగల గొట్టారు. ప్రయాణీకులను అడమగ వివక్షత లేకుండా తోశారు. కొందరిని తన్నారు. బూతులు తిట్టారు. దాదాపు అందరి దగ్గరా ఉన్న కొద్దో గొప్పో డబ్బు వసూలు చేశారు. అందర్నీ ప్లాట్ ఫారంమీద దింపివేసి డ్రైవరును బెదిరించి రైలును ఉపయోగంలేని రెండో లైను మీదికి రప్పించి అప్పుడు ఇంజనులో చేతికి దొరికిన బోల్టులూ, నట్టులూ విప్పి నిప్పు చల్లార్చి, బొగ్గు అంతా పారబోసి నినాదాలు చేసుకుంటూ వెళ్ళి పోయారు.

...వాసుదేవరావు నేలమీద వెల్లకిలా పడకుని చేతులు తలక్రింద పెట్టుకుని 'ఇది నా స్వంత ఊరనుకున్నాను...' అంటున్నాడు మళ్ళీ.

'అవును మీలాగే చాలా ఏళ్ళక్రిందట యిక్కడికి వచ్చి స్థిరపడి 'మా వూరు మా భూమి' అనుకున్న వాళ్ళు చాలా మంది ఉన్నారు. ఉన్న ఊళ్ళు వదలి పెట్టి తమ పెట్టుబడులన్నీ యిక్కడ పెట్టి భూములు కొని పంటలు పండించి...' అంటున్నాను నేను.

ఆ టీచరు నా మాటకు అడ్డం వచ్చి 'వాళ్ళా అదే అంటున్నారు. ఇక్కడ భూములు చవగ్గా కొని పంటలు పండించి వాళ్ళను కూలీలుగా మార్చి, వాళ్ళను మనతో సమానంగా కాకుండా తక్కువగా హీనంగా చూశాం... వాళ్ళ ఉద్యోగాలకూ ప్రమోషన్లకూ అడ్డం వచ్చాము. ఇవిగో ఈ కరపత్రాలు చూడండి, వీటిలో అంతా రాశారు...'

వాసుదేవరావు, నేనూ ఆవ్యక్తి వంక చూశాము. అతడు కరపత్రాల బొత్తి చూపిస్తూ 'అవును. వీటికేం సమాధానం చెప్పగలం? ఎవరు మాత్రం సమాధానం చెప్పగలరు?' అన్నాడు. తర్వాత ఒక్కక్షణం ఆగి,

'ఇంకా నయం...మనల్నిలా ప్రాణాలతో వెళ్ళనిస్తున్నారు. అక్కడికి మనం అదృష్టవంతులం...ఆ సర్వేయరు లాగా కాకుండా...' అంటూ మొహంమీద తువ్వాలు తీసి 'మా వూళ్ళో దిగీ దిగగానే మనవాళ్ళకు ఈసగం మీసం చూపిస్తాను'

అన్నాడు.

నేను నెమ్మదిగా 'చూపిస్తే వాళ్ళేం చేయగలరు?' అన్నాను.

'దారి చూపిస్తారు. అది చాలు నాకు. ఇన్నాళ్ళూ మామూలు బడిపంతులుగా బ్రతికినవాణ్ణి కానీకూడా వెనక వేసుకోలేదు రేపు అక్కడికి వెళ్ళిన తర్వాత ఏదో ఒక ఉద్యోగం దొరికేదాకా అడుక్కుని అయినా తిని బతకాలి కదా! అప్పుడిది పనికొస్తుంది నా వేషం చూసి పాపం అనుకుని అయినా ఎవరో ఒకరు కాసిని పైసలు పారెయ్యక పోరు' అంటుండగా ఆయన గొంతు గద్గదికమైంది

వాసుదేవరావు 'ఇందులో జనం తప్పు ఏమీ లేదు. ఈ నాయకులు...' అంటూ ఆగి పోయాడు.

ఆ తర్వాత ముగ్గురికీ ఏం మాట్లాడాలో తోచలేదు నిశ్శబ్దంగా ఉండి పోయాము.

వెన్నెల వెలా తెలా పోతున్నది చుట్టు పక్కల అంతా కలతనిద్ర పోతున్నారు మా పక్కనే ఎవరో పసిపిల్ల కల గన్నదో ఏమో కెవ్వున అరిచి పెద్దగా ఏడవటం ప్రారంభించింది. వెంటనే పక్కనే ఉన్న తల్లి లేచి 'మా అమ్మ ఊరుకోవే తల్లి ఊరుకోవే...' అంటూ సముదాయించడం ప్రారంభించింది.

నాకు సీత గుర్తుకు వచ్చింది. చేతులు మోకాళ్ల చుట్టూ చుట్టుకుని కూర్చుని అంతా జ్ఞాపకం చేసుకున్నాను

సీత!... ఆమెది ఎల్లప్పుడూ చిరునవ్వుతో కలకలలాడుతూ ఉండే ముఖం. నీటి కెదురెక్కుతున్న పెద్దపెద్ద చేపల వంటి కన్నులు...పదునైన తెలివి తేటలను సూచించే సన్నని ముక్కు...నవ్వితే సొట్టలు పడే బుగ్గలు ... పచ్చని ముంజేతిమీద గుండ్రని పచ్చబొట్టు ... మొట్టమొదటి సారిగా నేను ఆ ఊరికి వెళ్ళి నేరుగా నా ట్రంకు పెట్టెతోనే బడికివెళ్ళి హెడ్మాస్టరుకు కనిపించాను. ఉద్యోగంలో చేరి ఆ సాయంకాలమే ఇంటికోసం వెదుక్కుంటూ ఊరిమీదికి బయలు దేరాను. సాయంకాలం అయిదుగంటలవేళ...అక్కడ ఏదోభాగం ఖాళీగా ఉందని తెలిసి వెళ్ళాను. అప్పుడు యింట్లో ఆ పిల్లతప్ప పెద్ద వాళ్ళెవరూ లేరు. నేను బయట నిలబడి 'ఎవరండీ లోపల? ఇక్కడ అద్దెకిచ్చే వాటా ఏదయినా ఉందా?' అని అడిగాను. ఆ పిల్ల తలుపువాటున నాకు కనిపించకుండా నిలబడివుండి పెద్ద ఆరిందాలాగా మాట్లాడింది. మొదట్లో ఆమెను ఏ మధ్య వయస్కురాలో అనుకుని నేను ఆమె అడిగిన ప్రశ్నలన్నిటికీ సమాధానాలు చెప్పాను. కాని ఒక్క నిముషం తర్వాత బయటినుంచి ఆమెతల్లి వచ్చింది. మళ్ళీ ఆమె ప్రశ్నలు మొదలు. ఆతర్వాత తెలిసింది. నేనంతవరకూ మాట్లాడింది కేవలం పదిహేడేళ్ల పిల్లతో అని... శాంతమ్మగారు చాలా మంచిమనిషి .. ఎంతో ఆదరంగా మాట్లాడింది. తర్వాత నాకు తెలిసింది. వాళ్లదికూడా ఒకప్పుడు గుంటూరుజిల్లా, దాదాపు యిరవైఏళ్ళ క్రితమే ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారుట ఇల్లు కట్టుకుని ఉద్యోగం చేసుకుంటూ గుంభనగా ఉంటూ ఉండగా అకస్మాత్తుగా యింటి యజమాని ఏదో ప్రమాదంలో చనిపోయాడు, అప్పటినుంచీ ఆమె తన ఒక్కగానొక్క కూతుర్ని కడుపులో దాచుకుని కాలక్షేపం చేస్తున్నది


...నా పక్కన ఉన్న యిద్దరూ ఇంకా రాజకీయాలు మాట్లాడుకుంటూనే ఉన్నారు. ఆ టీచరు చాలా ఉద్రేకంగా మాట్లాడుతున్నాడు. ఉండి ఉండి గొంతు సర్దుకుంటున్నాడు 'మనం అంతా ఒకే భాష మాట్లాడే వాళ్లం ... ఒకే జాతికి చెందినవాళ్లం...మనసాహిత్యం, సంస్కృతి ఒక్కటే...ఇలా అని ఉపన్యాసాలు వింటూ వుంటాం..!మరి ఈ ఉద్యమానికి అర్థం ఏమిటి? ఎందుకిలా మన రాష్ట్రంలోనే మనం పరాయివాళ్లమై పోయాం? ఆ ప్రాంతానికి జరిగిన అన్యాయం ఏమిటి? జరిగితే దానికి కారకులెవరు? పెద్ద మనుషుల ఒప్పందాలు ఏమైనాయి? వాళ్ల మిగులు నిధులు ఏమయ్యాయి? వాటిని ఇక్కడ అసలు ఖర్చుపెట్టలేదని మన నాయకులు ఒప్పుకున్నారు కదా? మరి ఆ నిధులను ఎక్కడ ఖర్చుపెట్టారు? రాయలసీమలో ఖర్చు పెట్టారా? ఆ ప్రాంతాలను చూస్తుంటే కడుపు తరుక్కుపోతుంది. అక్కడ చిన్న మెట్టు

అయినా అభివృద్ధి లేదు. మరి, సర్కారు జిల్లాలో ఖర్చుపెట్టారా? వెళ్ళి తెనాలి, బెజవాడలు చూడండి ... గుంటూరు నెల్లూరు జిల్లాలు తిరిగి చూడండి... ఆ నగరాలనబడే వాటిని చూడండి...అక్కడ మిలమిలలాడే తారురోడ్లు లేవు. అక్కడి రోడ్లు యింకా గతుకులతోనిండి ఘోరంగనే ఉన్నాయి. మరి ఈ మిగులు నిధులనేవి ఏమైనాయి? ఏ ప్రాంతంలో ఖర్చు పెట్టారు? ఎవరు దీనికి బాధ్యులు?...' ఈ ధోరణిలో ఆయన ఉద్రేకంగా మాట్లాడుతున్నాడు

నేను ఆకాశంలోకి చూశాను ఒక పలుచని మబ్బు చివర చంద్రబింబం సిల్కుతెర చివర వ్రేలాడుతున్న పెద్ద మంచి ముత్యం వలె ఉంది స్టేషనుకు ఒకవైపు, దూరంగా కనుచూపుమేర ఎక్కడా ఒకే ఒక చెట్టు తప్ప మరేమీ కనుపించడంలేదు ఆ చెట్టు గుండ్రంగా విప్పి వుంచిన గొడుగువలె పెరిగి వుంది.

నా మనసులో సీత చిరునవ్వు మెదిలింది. ఆ ఆలోచనతోనే గుండెల్లో చెప్పగాలి వీచినట్టయింది. అక్కడ ఉన్న మూడు సంవత్సరాల్లోనూ, నేను వారికి చాలా సన్నిహితుణ్ణయిపోయాను. శాంతమ్మగారు నన్ను విడిగా వంట చేసుకోనియనేదు. పగలల్లా స్కూల్లో ఆ పిల్లలకు చదువు చెబుతూవుంటే ఎంతో తృప్తిగా ఉండేది. నాకు కాలక్రమేణా ఆ మనుషులంటే గొప్ప యిష్టం ఏర్పడింది. వారి అమాయకత్వం, ఋజువర్తన, కల్లాకపటం లేని వారి ఆంతర్యాలూ నాకు ఎంతగానో నచ్చాయి. నేను వారిలాగే మాట్లాడటం నేర్చుకున్నాను వారితో అన్నివిధాలా ఒకడిగా కలిసిపోయే ప్రయత్నం చేసి విజయం సాధించాను ఎప్పుడన్నా ఒకసారి స్వంత ఊరు వెడితే కూడా నేను ఇలాగే మాట్లాడేవాణ్ణి. మా అమ్మా, చెల్లాయిూ 'ఏం చోద్యం' అనుకునేవారు 'అంతా బడాయి' అనేది మా రెండో చెల్లెలు...అయినా నాకు ఆ భాష అంటే ఎంతో యిష్టం...అలా మొన్నటి వరకూ వారితో కలిసే ఉండిపోయాను ఉన్నట్టుండి హఠాత్తుగా పరిస్థితి మారిపోయింది. సజావుగా నడుస్తున్న చరిత్ర ఒక్కసారిగా వింత మలుపు తిరిగింది. నాలుగురోజుల క్రిందట ఒక నాడు స్కూల్లో సూటీ పోటీ మాటలు ప్రారంభమైనాయి. నేను వాటిని అంతగా పట్టించుకోలేదు. ఊళ్లో ఊరేగింపులు ప్రదర్శనలు జరిగాయి. చెవులు చిల్లులు పడేలా నలువైపుల నుంచీ నినాదాలు మిన్ను ముట్టాయి. మొన్న సాయంకాలం స్కూలు నుంచి వచ్చి తాళం తీయబోతూ అకస్మాత్తుగా కొయ్యబారి నిలబడిపోయాను. తలుపు మీద సీమసున్నంతో అక్షరాలున్నాయి. తర్వాత తలుపుతీసి లోపల అడుగు పెట్టగానే ఒక ఉత్తరం...అందులోనూ అదే హెచ్చరిక. ఇరవైనాలుగు గంటలలోగా ఊరువదలి వెళ్ళిపోవాలి, లేకపోతే మర్యాద దక్కదు నాలో ఏదో తెలియని వింత దుఃఖం పొంగి వచ్చింది. అంతలో శాంతమ్మగారు వచ్చి నన్ను హడావిడిగా వాళ్ల వాటాలోకి తీసుకుపోయింది. తర్వాత కలవరపడుతూ ఆనాడు సాయంకాలం పెద్దగుంపు వచ్చి ఇంటిముందు నిలబడి కేకలు వేసిన వైనమూ, వాడిని వెళ్లగొట్టకపోతే ఊరుకునేది లేదని హెచ్చరికలు జారీచేసిన వైనమూ చెప్పి కళ్లనీళ్లు పెట్టుకుంది. నేను అర్థం చేసుకున్నాను నేను వెంటనే యిల్లు విడిచి వెళ్లకపోతే వారికి కష్టం కలిగించినవాణ్ణవుతాను ..నేను అలా కొయ్యబొమ్మలా కూర్చుని వింటూ ఉండగా ఆమె .అంతా చెప్పి చివరకు 'నువ్వు యిప్పుడు ఎలాగా వెళ్లలేవు నాయనా! బస్సులు లేవుగాని రైళ్ళు వస్తూనే వున్నాయి. ఇక్కడినుంచి ఎలాగో ఒకలాగు ఈ ఎనిమిదిమైళ్లూ నడిచి స్టేషను చేరుకో. ఏదో రైలు అందుకుని ప్రస్తుతానికి యింటికి వెళ్లిపో ..కొద్దిరోజుల్లోనే ఈ గొడవలు తగ్గిపోతాయి. అన్నదమ్ముల పోట్లాట ఎంతకాలం సాగుతుంది గనుక? గొడవలు తగ్గాక వచ్చేద్దువుగాని' అప్పటివరకూ నీ సామానూ అదీ మేము భద్రంగా చూస్తుంటాము సరేనా?' అన్నది. నేను సరేనని తల వూపాను. కాని నా మనసులో ఏదో ఒకమూల సందేహం మొలకెత్తింది. వీళ్లు కూడా నిజానికి యిక్కడి వారు కాదుగదా? మరి ఈడాది వీరిమీదకి రావని నమ్మకం ఏమిటి? ఆ మాటే శాంతమ్మగారిని అడిగి 'మీరూ వచ్చెయ్యండి.' అని సూచించాను.

'భలేవాడివయ్యా మేమిక్కడికి ఎక్కడినుంచో వచ్చిన సంగతి తెలిసిన వాళ్లెవరూ ఇప్పుడులేరు నువ్వంటే రెండేళ్ళ క్రిందటే వచ్చావు గనుక వాళ్లకు నీ వివరాలు తెలిశాయి. మాసంగతి అలా కాదుగా. మేము ఇక్కడివాళ్లమే అదీగాక మాకు మరెక్కడా ఎవరూ లేరు ..స్వంత ఊరూ, స్వంతయిల్లూ వాకిలి ఎక్కడికో వెళ్లమని మమ్మల్నెవరూ అడగరు. అదీగాక నువ్వు ఇక్కడి వాళ్లెవరో చేయవలసిన ఉద్యోగంలో ఉన్నావు. మాకే



తుఫాను

కున్నాయి? ఉద్యోగాలా భోగభాగ్యాలా? ఏమి చూసి వాళ్ళు మా మీద దాడి చేస్తారు" ఇలా మాట్లాడుతూనే శాంతమ్మగారు ఒక పళ్ళెంలో ఏవేవో తినుబండారాలు తెచ్చి యిచ్చి నాచేత తినిపించింది తర్వాత మరిన్నింటిని ఒక కాగితంలో కట్టి యిచ్చింది. సీత అలాగే ఉయ్యాలబల్ల నానుకుని నిలబడి ఉందే తప్ప వెళ్లేటప్పుడు ఒక్కమాట అయినా అన లేదు. అంతలో నా శరీరం జలదరించింది. శాంతమ్మగారూ, సీత కూడా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.. వాకిట్లో ఎందరో మనుషులు గుమికూడినట్టు సందడి... శాంతమ్మగారు నా చెయ్యి పట్టుకుని లేవదీసి 'వెళ్ళు వెళ్ళు త్వరగా ... ఎక్కడా ఆగకు.. పరుగెత్తు..' అంటూ పెరటి తలుపు తీసింది. నేను సీత వంక ఒక్కసారి చూశాను. వంటలో నీడలో నిలబడి ఉండటంవల్ల ఆమెముఖం కనిపించనే లేదు. క్షణంలో శాంతమ్మగారి వైపు తిరిగి చేతులు జోడించి వెంటనే బయట పడి పరుగెత్తడం ప్రారంభించాను. వేగంగా, మరింత వేగంగా, ఊరికి దూరంగా పరుగెత్తాను. అంతశక్తి నాలో ఎలా వచ్చిందో నాకు తెలీదు ఎవరో తరుముకుని వస్తున్నట్టు ఎక్కడా ఆగకుండా పరుగెత్తి పరుగెత్తి చివరకు ఒకచోట నిర్మానుష్యమైన ప్రదేశంలో చెట్లచాటున ఆగి ఆయాసం తీర్చుకున్నాను. ఒక చెట్టువేరుమీద తల పెట్టుకుని ఇసుకలో పడుకున్నాను. అంతలో మగతగా నిద్రపట్టింది. నాకు మెలకువ వచ్చేసరికి అర్ధరాత్రి దాటి వుంటుంది. చంద్రుడు నడినెత్తిమీద ఉన్నాడు. మళ్లీ తువ్వాలు దులిపి పైన వేసుకుని ఆ మసక వెన్నెలలో నడవటం ప్రారంభించాను. రోడ్డుమీద ఎక్కడా మనుష్యులుకాని, ఏ వాహనాలుకాని, లారీలు కాని ఎదురు పడలేదు. ఒకేఒక మోటార్ సైకిలుమాత్రం కళ్ళు మిరుమిట్లు గొలిపే కాంతితో నా పక్కనుంచి దూసుకు పోయింది. నేను శక్తి అంతా కూడగట్టుకుని అరుస్తూ చేయి ఊపినా లాభం లేక పోయింది. అలా రాత్రి అంతా నడిచి పగలంతా నిర్మానుష్య ప్రదేశంలో దాక్కుని చివరకు పైన ఎక్కడో ఉన్న ఆ స్టేషనుకు చేరుకున్నాను. త్రోవలో ద్రాక్ష తోటలు ధ్వంసంకావడం చూశాను. ఇళ్ళు తగలబడటం చూశాను. మూకలు చేరి కార్లనూ ఇతర వాహనాలనూ ఆపి బల వంతంగా డబ్బు వసూలు చేయడం చూశాను. ముఖాలు వేలవేసుకుని దీనంగా, భయంగా కట్టుబట్టలతో నడిచిపోతున్న వారిని చూశాను. చివరకు అదృష్టం కొద్దీ రైలు అందుకుని పైనుంచి క్రిందికి వస్తూ ఇక్కడ చిక్కుబడి పోయాను. నాలాగే ఈ మనుషులందరూ, ఆడా మగా పిల్లా పాపా అందరూ, తమ స్వంత రాష్ట్రంలోనే చోటుదొరకని శర ణార్థులవలె కట్టుబట్టలతో, ఎటో ఒక వైపు పోతే చాలునని, రైలుకోసం పడిగాపులు కాస్తూ ...

...నేను ఉలిక్కిపడ్డాను. చుట్టూ కలవరం...జనం హడావిడిగా లేచి నిలబడు తున్నారు. తమకు కావలసినవారిని 'రైలొస్తున్నది...... రైలొస్తున్నది...' అని తట్టి లేపుతున్నారు. క్షణాల వ్యవధిలో ప్లాట్‌ఫారం అంతా గొప్ప హడావిడితో నిండిపోయింది. అంతటా గోల. కేకలు. .అరుపులు ..తోసుకోడాలు...

నేనూ లేచి నిలబడ్డాను. దూరంగా ఇంజను దీపం కనుపించింది. రైలు పట్టాలు రెండూ ఆ కాంతిలో రెండు తాచుపాముల్లా తళతళ మెరుస్తున్నాయి.

రైలు చప్పుడు చేస్తూ వచ్చి ఆగింది. డాబ్బా రెండు పెట్టెలనిండా తుపాకులతో నెత్తిమీద టోపీలతో పోలీసులు. మిగిలిన పెట్టెలు క్రిక్కిరిసి ఉన్నాయి. అయినా ఈ జనం ఒకరినొకరు తోసుకుంటూ కుమ్ముకుంటూ ఎగబడ్డారు. ఆడవాళ్ళూ, పిల్లలూ పెద్దలూ అందరూ అరుచు కుంటూ లోపలికి జొరబడేందుకు ప్రయ త్నిస్తున్నారు. కొందరు లోపల ఉన్న వారిని కొద్దిగా సర్దుకుని తాము ఎక్కేం దుకు వీలు కల్పించవలసిందిగా ప్రాధేయ పడుతున్నారు 'బాబ్బాబూ! మాకూ పిల్లలకూ రెండురోజుల నుంచీ తిండీ తిప్పలూలేవు కాస్త లోపలికి రానివ్వండి' అని వేడుకుంటున్నారు. కొందరు గదమా యిస్తున్నారు. స్త్రీలు చంకలలో పిల్లలతో నలిగిపోతున్నారు. పిల్లలు ఏడుస్తున్నారు. చుట్టుపక్కల అంతా నరకంలా వుంది.

అంతలో గార్డు ఈల వేశాడు దాంతో మరింత తొక్కిడి ప్రారంభమైంది. నేను కమ్మీ పట్టుకుని, కుడిపాదం ముందు భాగం మాత్రమే ఫుట్‌బోర్డు మీద ఆనించి సర్దుకున్నాను. నా మిత్రులిద్దరూ అప్పటికే లోపలికి దూరి చేయి కలిపిన నేయుకైనా వీలు లేని విధంగా జనంలో ఇరుక్కుపోయారు.

రైలు లెక్కలేనంతమంది శరణార్థులతో నిండి ఉబ్బిపోయినట్టున్నది. మరుక్షణంలో నెమ్మదిగా బయలుదేరింది. లోపలికి ఎక్కలేక నిస్సహాయంగా నిలబడి పోయిన జనాన్ని వెనుకనే వదిలేసి చప్పుడు చేసుకుంటూ బయలుదేరింది. ప్లాట్‌ఫారంమీద మిగిలిపోయినవారు దీనంగా చూస్తూ నిలబడిపోయారు. వాళ్ళందరి కళ్ళలోనూ నీళ్ళు నిలిచి వుంటాయి. నా గుండె గొంతుకలో కొట్టుకుంటోంది. ఆర్ద్రమైన కళ్ళను తుడుచుకుని పక్క వ్యక్తి వంక చూసి నవ్వి 'కంట్లో నలుసు పడింది' అన్నాను. అతడు కూడా నవ్వి ఊరు కున్నాడు.

మరో గంటసేపు అలాగే నిలబడ్డాను. రైలు నెమ్మదిగా నడుస్తూనే వుంది. చెట్లూ చేమలనూ, గుట్టూ పుట్టలనూ, పంటచేలనూ వెనక్కు నెట్టివేస్తూ నెమ్మదిగా నేలలు నిండిన స్త్రీవలె ముందుకు కదులుతున్నది. అదుగో, దూరంగా అదేదో ఊరు ..మంటల్లో తగలబడుతున్నట్లున్నది. ఎర్రని వెలుతురు ఆకాశంలో...

రైలువేగం యింకా తగ్గుతున్నది... ఎదురుగా దూరంగా దీపం...అదేదో చిన్న స్టేషను, రైలువేగం తగ్గుతున్నదేగాని ఎక్కడ ఆగే సూచనలేవి కనిపించడం లేదు. నేను కళ్ళు చికిలించి చూశాను. ఆ మసక వెన్నెలలో ప్లాట్‌ఫారంమీద ఈ రైలుకోసం పడిగాపులు పడివున్న జనం బిలబిల లాడుతూ లేచి నిలబడు తున్నారు.

— మా రైలువేగం తగ్గుతున్నదేగాని

(4వ పేజీ చూడండి)

బొట్టెందుకు పెట్టుకోవాలి?



బులుసు వేంకటరమణయ్య

మనుష్యుల కట్టు, జుట్టు, బొట్టులనుబట్టి వారు ఏ ప్రాంతాలకు చెందినవీ, ఏ మతానికి చెందినదీ సులభంగా గ్రహించడానికి కొన్ని దశాబ్దాల కిందటిదాకా అవకాశం వుండేది. విదేశీయుల సంపర్కాన్ని బట్టి, కాలాన్ని బట్టి కట్టూ జుట్టూ మారిపోయి యిప్పుడు ధరించిన దుస్తులు గానీ, కత్తిరింపు జుట్టుగాని గుర్తింపులో ఉపయోగపడవు. అన్ని ప్రాంతాలవాళ్ళూ, అన్ని మతాల వారూ ఒకే పద్ధతిలో వుండడం కానవస్తున్నది.

కట్టుకూ, జుట్టుకూ యీవిధంగా ప్రాముఖ్యం దగజారి పోయినా, బొట్టుకు మాత్రం కొంత పాటింపు కానవస్తున్నది నూటికి తొంభయి మంది అయినా తమ తమ మతాలకు సంబంధించిన బొట్టు పెట్టుకుంటారు వైష్ణవ మతానికి సంబంధించినవారిలో నాగరికులు కొందరు ఊర్ధ్వ పుండ్రాలను ధరించక పోయినా—కనబడీ కనబడకుండా నయినా తిలకం పెట్టుకుంటారు. అద్వైతులూ, ద్వైతులూ, నాగరికులుకూడా చుక్కబొట్టు పెట్టుకుంటారు. దక్షిణ ప్రాంతాలలో చందనపు బొట్టు పెట్టుకునే పరిపాటి వున్నది

ఈ బొట్టుకు మత విశేషణగాని జాతి విశేషణ లేదు.

“బొట్టు ఎందుకు పెట్టుకోవాలి” అనే ప్రశ్న సాధారణంగా పుట్టదు. మంచి దుస్తులు ఎందుకు ధరించాలి? శరీరాన్ని ఎందుకు అలంకరించుకోవాలి? అనే ప్రశ్నలు కలగవు కదా! ఇది అటువంటిదే!

శ్రీకృష్ణుని సౌందర్యాన్ని వర్ణించేటప్పుడు ముఖ్య మొదటనే “కస్తూరీ తిలకం లలాట ఫలకే” అని వర్ణిస్తారు. తిలకం ముఖానికి అందం చేకూరుస్తుంది.


బొట్టు లేనివాళ్ళని చూసి “పాడుముఖాలూ వీరున్నూ” అని ఏవగించుకుంటారు.

స్నానానంతరం బొట్టు పెట్టుకొని—భోజనం చేసి ఇల్లు కదలటం పూర్వపు ఆచారం. ఇంట్లోంచి బయటకు వస్తే భోజనం చేసినట్లే అర్థం. అపరాహ్ణ సమయంలో పరదేశులు ఎవరయినా వస్తే—వారు బొట్టు పెట్టుకుని వుంటే—భోజనం చేసే వుంటారనే నిశ్చయంతో ఎవ్వరూ వారిని ఆతిథ్యానికి ఆహ్వానించేవారు కారు. బొట్టు లేకపోతే యింకా స్నానం కాలేదనే అభిప్రాయంతో “దయ చేసి స్నానం చేసి రండి. వచ్చి మా ఆతిథ్యం స్వీకరించండి” అని మర్యాదగా పిలిచేవారు.

మరొక సంగతి: మగవాళ్లు బొట్టు పెట్టుకోకపోతే ఏదో మృతాశౌచాన్ని ఊహించుకుంటారు ఇది ఇప్పటికీ ఆచారంలో ఉండనే వున్నది.

స్త్రీలు తప్పకుండా తిలకాన్ని గాని, కుంకుమబొట్టునుగాని ధరించడం హిందువులు అందరిలోనూ ఉన్నది బొట్టు లేకపోతే వైధవ్యాన్ని శంకించడముగూడా ఉన్నది. సువాసినులకు జాబులు వ్రాసేటప్పుడు ‘కుంకుమ శోభితురాలగు—’ అని సంబోధించడం ఆచారంగా ఉన్నది నవీన నాగరకతా వాతావరణంలో మెలగేవారు కూడా దీనికి మిక్కిలి ప్రాధాన్యం యిస్తున్నట్లు అందరికీ తెలుసు.

అందానికి అందమున్నా, సంప్రదాయానికి సంప్రదాయమున్నా అయిన తిలకం పెట్టుకోవడం అర్థం లేనిదని అనుకోకూడదు ●



మేఘమాల

పి. ఎస్. నారాయణ

జరిగిన కథ

త్యాగరాజుకు పాటలు రావు వినడంలోనూ అంత ఆసక్తి లేదు. నారాయణ అతన్ని ఒక కచేరీకి తీసుకు వెళ్ళాడు నారాయణ సంగీతాన్ని ఆస్వాదిస్తుంటే త్యాగరాజుకి విసుగ్గా వుంది. చలపతితో కలిసి బయటికి వెళ్ళిపోయాడు రాణీ సుందరమూర్తితో లేచి పోయిందని చలపతి చెప్పినప్పుడు త్యాగరాజు నిర్ఘాంతపోయాడు అతను హైదరాబాదు బయల్దేరాడు దారిలో ప్రకాశం చచ్చిపోయాడు. ప్రకాశం అపరిచితుడే అయినప్పటికీ చావుకబురు అతని చెల్లెలు శకుంతలకి అందచేయాల్సి వచ్చింది ఆ చావు కబురు అతన్ని ఆ ఇంట్లో కట్టి పడేసింది రాణి కనిపించిన కారణంగా వుద్యోగంలో చేరడం అతనికి ఇష్టం లేకపోయింది తనపై శకుంతలకున్న అభిప్రాయం తెలిసి పోయాక ఇక ఆ ఇంట్లో వుండడం అతనికి మనస్కరించలేదు

...

5

రెండురోజులు ఆ హోటల్ గదినే సర్వప్రపంచంలా ఊహించుకుంటూ తలుపు తీయకుండా గడిపేశాడు త్యాగరాజు.

అప్పటికి అతడిలోని కోపమనే వేడి కొద్దిగా తగ్గింది.

ఒక పిసరంత త్వరలో ఏదో ఉద్యోగంలాంటిది చూసుకొని, జేరిపోయి కాలక్షేపం చేయటం మంచిదనిపించింది.

అసలు ఈ ఊరు వదిలి పెట్టి ఎందుకు పోగూడదు అనే ఆలోచనా రాకపోలేదు...కాని, ఎన్ని ఊళ్ళని తిరుగుతాడు—అలా వెళ్ళిన ఊళ్ళలో మాత్రం ఉన్నది ఇలాంటి మనుష్యులుకాదా?

ఊహూం...ఇక్కడే వుండాలి!

ఎక్కడికీ వెళ్ళగూడదు!

ఉద్యోగం దొరకటం ఆలస్యం, వళ్ళు విరుచుకు పడుతున్నట్లున్న హైదరాబాద్ నగర మారుమూలల్ని తిరుగుతూ కాలక్షేపం చేయాలనిపించింది

కాలింగ్‌బెల్ నొక్కాడు.

రెండు నిముషాల్లో హోటల్‌బాయ్ ఎదురుగ్గా నిలబడ్డాడు.

'ఏంకావాలి సార్?'

'ఇవాళ్టి పేపర్ కావాలి ..ఇడ్లి వేడిగా ఉంటే ఒకప్లేటు ఇడ్లీకావాలి ..ఓ కప్పు కాఫీ కావాలి...ఇక్కడెక్కడన్నా దొరికితే రెండు ఇన్లాండులెటర్లు కావాలి!'

ఇవాళ ఆరునూరయినాసరే రాజేశ్వరికి ఉత్తరం వ్రాయాలి!

'సరేసార్! పేపరుకి, కవర్లకీ డబ్బులివ్వండి...అయితే కవరుకి రెండుపైసలు ఎక్కువ ఇచ్చుకోవాలిసార్!

డబ్బులిచ్చాడు త్యాగరాజు

అతడు గడపదాటి వెళ్ళబోతుండగా, 'ఇంతకీ నీపేరేమిటన్నావోయ్!' అన్నాడు పెద్దగా.

అతడు వెనక్కుతిరిగి, 'స్వామి సార్!' అని ఆగకుండానే వెళ్ళిపోయాడు.

అతడికి ఒక కన్నే వున్నది. ఒకకన్ను పువ్వేసి పోయింది. అయితేనేం మొఖంలోని కళ యిట్టే, ఎవర్నయినా సరే ఆకర్షించేస్తుంది.

సహజంగా త్యాగరాజునూ అతడు ఆకర్షించాడు.

త్యాగరాజు అతడిమీద జాలిపడ్డాడు—అతడికన్ను పువ్వు వేయకుండా వుంటే...?

తెలుసు స్వచ్ఛంగా నవ్వుకున్నాడు —'మంచి వైద్యుడు వచ్చి ఇక్కడ స్థిరపడి పోయి వుంటాడు!' అనుకున్నాడు.

తరువాత ఐదు నిముషాల్లోనే పొగలు కక్కుతున్న ఇడ్లీ మంచినీళ్ళ టేబుల్ మీద పెట్టి వెళ్ళబోతూ, 'పేపరుతో బాటు కాఫీ తెస్తాను సార్!' అని వెళ్ళి పోయాడు

ఈసారి కాఫీ, పేపరు, ఇన్‌ల్యాండ్ లెటర్లూ తెచ్చి అక్కడపెట్టి దూరంగా నిలబడ్డాడు.

త్యాగరాజు కాఫీ రెండు గుటకలు మింగిన తరువాత, 'సార్!' అన్నాడు.

'ఏమిటి?' అన్నాడు త్యాగరాజు విచిత్రంగా అతడి మొఖంలోకి చూస్తూ.

'ఏమీ లేదుసార్!' సిగ్గుపడుతున్నట్లుగా తల వంచుకున్నాడు. మనస్సులోని చెప్పటానికి సందేహిస్తున్నాడు.

'చెప్పవోయ్! ఏం కావాలి?' ఒక్క క్షణమాగి, 'డబ్బులేమైనా కావాలా?' అని అడగబోయాడు.

'మీదగ్గర పుస్తకాలేమైనా వున్నాయా సార్!'

ఆశ్చర్యంగా అతడి మొఖంలోకి చూచాడు

'ఏం పుస్తకాలు!'

'తెలుగువేమైనా సరేసార్!'

'ఎందుకు?' నుదురు చిట్లించాడు.

'చదివిస్తాను సార్!... జాగ్రత్తగా నలగకుండా తెచ్చిస్తానుసార్!...'.

కొద్ది సెకనులు త్యాగరాజు నిశ్శబ్దంగా వుండిపోయాడు.

ఉత్సుకతతో, 'ఏలాంటి పుస్తకాలు కావాలి నీకు?' అడిగాడు.

'ఏవైనా సరే సార్.. మంచివి నవలలు కాని, కథల పుస్తకాలుకాని!'

'నీవు ఎంతవరకూ చదువుకున్నావ్?...'

ఆ కుర్రాడి మొఖం దీనంగా మారిపోయింది — ఏం చదివిందీ చెప్పటానికి సిగ్గు పడ్డాడు.

'ఏదో సార్...కొద్దిగా చదువుకున్నాను... వచ్చే సంవత్సరమైనా మెట్రిక్‌కు చదవాలని ఆశగా వున్నది ... తప్పకుండా చదువుతాను గూడా!'

ఆ కంఠం ఎంతో దీనంగా వున్నది.

ఆ కుర్రాడి మాటలు వింటూనే చలించిపోయాడు త్యాగరాజు — అతని దీక్షను, ఆ కుర్రాడిలోని పట్టుదల విశ్వాసాలను గూడా లోలోనే మెచ్చుకున్నాడు.

అందుకే, 'సరేలే ... అలాగే ఈసారెప్పుడయినా వస్తే ఇస్తాలే!' అన్నాడు.

'ఇప్పుడేం లేవు నాదగ్గర!'

ఆ కుర్రాడు వెళ్ళిపోయాడు.

రాజేశ్వరికి ఉత్తరం వ్రాయాలి.

కవరు తీసుకున్నాడు. కలం తీసుకున్నాడు 'రాజేశ్వరీ!' అని మొదలు పెట్టాడు.

తరువాత కలం కదలలేదు

ఆరగంటకు ఏదో ఆలోచన వచ్చి వ్రాయబోతే వ్రాసి వుంచిన పెన్ను పాళీమీద ఇంకు ఎండిపోయింది.

విదిలించాడు.

తిరిగి రాయబోయాడు.

'ఊహూ...ఇప్పుడు కాదు! రెండు రోజులయింది బయటకు వెళ్ళి. స్నానం చేసి అలా వెళ్ళివచ్చి భోంచేసి కూర్చుని రాయాలి!'

వెంటనే లేచాడు. బాత్‌రూంలో స్నానంచేసి గుడ్డలు మార్చుకున్నాడు

చూస్తే తొమ్మిది గంటలు దాటింది.

బయటకువచ్చి రూంకు తాళంవేశాడు.

అదే సమయంలో పక్క గదిలో నుండి ఓ స్త్రీ బయటకు వచ్చింది — చేతిలో క్యారేజీతో రెండు ఫ్లాస్కులతో! — ఆమె వాటిని క్రిందపెట్టింది. తలుపుకు తాళం వేసింది.

త్యాగరాజు ఆమెను కన్నార్పకుండా కొన్ని క్షణాలు అలాగే చూస్తూ వుండిపోయాడు.

ఆమెను ఎక్కడో చూచినట్లుగా, ఆమె ఎవరో తెలిసిన మనిషిలా ఫీలయ్యాడు.



ఎక్కడ?

తికమకపడ్డాడు... ఊహూఁ... ఎంత ఆలోచించినా గుర్తుకు రావటం లేదు...

ఎక్కడ చూచాడు?

ఆమె వరండాలో చివరివరకూ నడిచి మలుపు తిరిగి, మెట్లు దిగబోతుంది.

త్యాగరాజూ ఆమె నడిచినవైపే వడివడిగా నడుస్తున్నాడు

తనకు బాగా గుర్తు...కాని ఎక్కడ చూచాడో గుర్తుకు రావడం లేదు...

ఆమె ఎక్కడికి వెళుతుంది?

పలకరిస్తేనో?

మొఖాన్ని పోలిన మొఖాలు వుండవచ్చు!— అపార్థం చేసుకుంటే...నలుగుర్లో రోడ్డుమీద ఎంత అవమానం?

ఆమె ముందు గేటు దాటింది.

అతడు ఆమె వెనుకనే గేటు దాటాడు.

ఆమె ఖాళీ రిక్షాను పిలిచి కూర్చున్నది.

అతడూ మరో రిక్షాను పిలిచి కూర్చొని, 'ముందు రిక్షా వెనకాలే పోనీయ్!' అన్నాడు.

అతడి ఆలోచనలు తెగటం లేదు.

ఎక్కడో చూచినట్లున్న మొఖం!

చటుక్కున గుర్తుకు వచ్చింది.

అవును!—సందేహం లేదు!

ఆమె చంద్రం భార్య!

—పేరు సత్యవతి!

మేఘమాల

చంద్రం తన ఆత్మీయుడు. ఇంటి పక్క ఇళ్లల్లో తామిద్దరూ వుండేవారు. ఇద్దరూ కలసి ఒక్క స్కూల్లో చదువుకున్నారు. ఇద్దరూ ఒక కంచంలోనే భోంచేయక పోయినా, రోజూ రాత్రిపూట పది గంటలదాకా చదువుకొని, వరండాలో ఒకే చాపమీద పడుకునేవారు!

అంతదాకా ఎందుకు—ఇద్దరిదీ ఒకే ప్రాణం!

చదువుకున్నంతకాలం ఎక్కడా తను లేకుండా చంద్రం కనబడేవాడు గాదు —చంద్రం లేకుండా తనూ కనబడేవాడు గాదు!

ఉద్యోగాల్లో జేరినప్పుడే విడిపోవటం జరిగింది.

తను ఉద్యోగంలో జేరిన కొత్తల్లోనే విజయవాడలో చంద్రం వివాహం జరిగింది!

కాని ఏం లాభం?

—పెద్దవాళ్లనడుమ ఎక్కడో పేచీ!

వివాహమంటపంలో ఏడుపులూ, పెడబొబ్బలూ!

తిట్టుకోవటాలు— కొట్టుకోవటాలు!

అంత అసహ్యకరంగా మారిన పెళ్లిని తను జీవితంలో ఎన్నడూ చూడలేదు!

'నాకు సిగ్గుగా వున్నదిరా త్యాగీ!' వాకిటికి దూరంగావున్న అశోకవృక్షాని అటువక్కగా తల వంచుకుని నిలబడి అన్నాడు.

తను వాడి బుజంమీద అనునయంగా చేయివేశాడు.

అతడి కంటివెంట నీరు కారుతున్నదని తనకు తెలుసు!

'ఛా! ఈ శుభ సమయంలో కంట తడి పెట్టగూడదు!— మనుష్యులు ఎంత మూర్ఖులో ఇప్పుడే నా కర్థమయింది!' అన్నాడు తను.

'నాగురించి బాధపడటం లేదు ... నా పరువు గురించి బాధపడటం లేదు ..లేత హృదయం, సుకుమారి—సత్యవతి ఈ గొడవకు భయంతో ఏ అఘాయిత్యమూ చేయదుగదా?'

మరుక్షణంలోనే రాణిని పిలిచి చెప్పవల్సినవి చెప్పి సత్యవతిదగ్గరకు పంపాడు తను

తరువాత అప్పుడప్పుడూ — అప్పుడప్పుడేం ఖర్మ—వారం వారం ఉత్తరాలు వచ్చేవి—

ఆ ఉత్తరాల్లో పెద్దలు ఎంత రాక్షసులో వాడు రాశాడు.

చంద్రం తండ్రి అన్నాడట: 'మా అబ్బాయికి పెళ్లే కాలేదని అనుకుంటాం!' అని

ఈ వార్త గాలిలో ప్రయాణం చేసి సత్యవతి తండ్రి తలలో దూరితే ఆయన, 'జరిగిందాన్ని కాదని ఎలా అంటాం... నేను మాత్రం మా అల్లుడు చచ్చాడనే చెప్పుకుంటాను!' అని అన్నాడట.

'హరిహరీ! వాళ్లు మనుష్యులేనా?— వాళ్లా మనుష్యులు?'


చంద్రం అలా రాస్తే, వాళ్ల జీవితాలు గుర్తుకు వచ్చి తనకు ఏడుపు వచ్చింది.

తరువాత రెండు నెలలకు గాబోలు వో ఉత్తరం వ్రాశాడు. 'అరేయ్ త్యాగీ! ఈ చంద్రం తన పెళ్లాన్ని—వాళ్ల వాళ్ల పెద్దల్ని గంగలో వదిలి—లేపుకెళ్లాడోయ్!' అంటూ.

తను అభినందిస్తూ వెంటనే ఉత్తరం వ్రాశాడు.

నిజంగా చంద్రాన్ని మెచ్చుకోవాలి!

పెద్దవాళ్లలాగానే తనూ ఆ అమ్మాయి



జీవితంలో నిప్పులుపోసి, తన జీవితంలోనూ నిప్పులు పోసుకోకుండా—ఎంతో ఉన్నతమైన పని చేశాడు!

తన స్నేహితుడిగా అతడు చేసినపనికి—మూర్ఖులయిన పెద్దలకు బుద్ధి వచ్చేలా అతడు చేసిన పనికి—తను గర్వపడ్డాడు—అలాంటి స్నేహితుడున్నందుకు తన మేను పులకరించింది!

'దిగండి సాబ్!'

ఉలిక్కిపడ్డాడు త్యాగరాజు.

అప్పటికే ముందు ఆగివున్న రిక్షాలోంచి సత్యవతి దిగి రిక్షావాడికి డబ్బులిచ్చేసి—పెద్ద గేటులోంచి లోపలికి వెళుతోంది.

త్యాగరాజు త్వరత్వరగా జేబులోని చిల్లరడబ్బులు రిక్షావాడి చేతిలో పడేసి ఆమె ననుసరించాడు—రెండు క్షణాల్లోనే ఆమెను కలుసుకున్నాడు గూడా.

'ఏమండీ! సత్యవతిగారు గదూ మీరు!' తన ఆలోచనలకు పాలుపోసుకుంటూ అన్నాడు.

ఆమె ఆగిపోయి క్షణం విచిత్రంగా అతడి మొఖంలోకి చూచింది.

'నన్ను గుర్తుపట్టలేదా?' నవ్వాడు త్యాగరాజు.

త్యాగరాజుకు వాళ్ళను కలవటం చాలా సంతోషంగా ఉన్నది.

'ఓహ్ ... మీరు త్యాగరాజుగారు!' ఆమె సంతోషంగా అన్నది.

'అవునండీ!' అతడు హృదయం నిండుగా నవ్వాడు. 'ఇదేమిటి ఇక్కడున్నారు మీరు?.. సాగర్‌లో వుండటం లేదా ఇప్పుడు? ఎప్పుడొచ్చా రిక్కడికి?... చంద్రం ఏడి?.. ఎక్కడికి వెళుతున్నారు మీరు?' ఉత్సాహంతో ప్రశ్నల పరంపరని గుప్పించాడు.

అతడి ప్రశ్నలు వింటూనే ఆమె ముఖం నల్లబడిపోయింది. దిగులుతో కుంచించుకు పోయింది. కళ్ళను నీటిపొరలు క్రమ్మేసినయ్.

'మీకు నేను వ్రాసిన ఉత్తరం అందలేదా?' శూన్యంలోకి చూస్తున్నట్లుగ చూస్తూ తడబడుతూ అడిగింది.

'లేదే!' అన్నాడు ఆదుర్దాగా త్యాగరాజు.

'సరి...'

'నేను చాలారోజులయింది ఈ ఊరు వచ్చి...అనుకోకుండా మిమ్మల్ని ఇందాక హోటల్లో చూచాను...అవునా, కాదా అని సంశయిస్తూ అనుసరించి వచ్చాను!...' అన్నాడు ఆదుర్దా వ్యక్తపరుస్తూ. 'ఇంతకీ ఏమైంది?'

'అయితే మీకు ఆ విషయం తెలియదా?'

'ఏమిటది?' ఏదో భయంకరమైన విషయం బద్దలవ్వ బోతున్నట్లనిపించింది త్యాగరాజుకు ఆమెమొఖం చూస్తుంటే

—గుండెల్ని బిగపట్టుకొని ముందుకు వంగాడు ఆమె సమాధానం కోసరం.

'ఆయన హాస్పిటల్లో వున్నారు!'

చటుక్కున తలెత్తాడు త్యాగరాజు.

—తన ముందున్న పెద్ద భవనం, దానిమీద రాసివున్న పేరు చూచేటప్పటికి అతడి నవనాడులూ కృంగిపోయినయి.

భగవాన్!

గుండె భయంతో మెలికలు తిరిగి పోయింది.

నోటిలోనుండి మాటల్లాడుతున్నట్లుగా. 'చంద్రానికి క్యాన్సర్ గాదుగదా?' తడబడుతూ అన్నాడు త్వర త్వరగా— అలా కాగూడదు భగవంతుడా అని ప్రార్థిస్తూ.

ఓ అందమైన గాజుపలక వికృతంగా పగిలి ముక్కలు ముక్కలయి మొఖమంతా పడింది ...

'అవును!'

తరువాత లోపలవున్న చంద్రంవద్దకు నడవటానికి త్యాగరాజుకు కొన్ని గంటలే పట్టినట్లనిపించింది.

పదాలు జివ్వున లాగుతున్నయి.

'చంద్రానికి ఎలాంటి దుస్థితి?'

—పాలరాతి గచ్చుమీద అతి చిన్నగా అడుగులు వేస్తూ, 'ఎన్నాళ్ళయింది మొదలయి!' అడిగాడు పక్కగా తలవంచుకు నడుస్తున్న సత్యవతిని.

'మొదలయి ఎన్నాళ్ళయిందో తెలియదు

మేఘమాల

... కాని, డాక్టర్లు ఆ వ్యాధిగా నిర్ణయించి ఓ నెలయింది!'

'ఈ ఊరెప్పుడు వచ్చారు?'

'వెంటనే!'

త్యాగరాజు హృదయం చంద్రాన్ని ఎప్పుడు చూద్దామా అని తహతహలాడుతోంది.

'ఈ ఊరు బయల్దేరుతునే మీకు ఉత్తరం వ్రాసి పోస్టు చేశాను!'

త్యాగరాజు మాట్లాడలేదు.

'చంద్రం!...' సర్వం మరచి గొణుక్కుంటున్నాడు. 'చంద్రా!'

తలవంచుకు నడుస్తున్న త్యాగరాజుకు నున్నటి పాలరాతి గచ్చులో మెలికలు తిరిగిపోతున్న తనపాప వికృతంగా కనబడింది.

తలెత్తాడు.

అప్పటికే సత్యవతి ఎదురుగా వున్న వో బెడ్ దగ్గర నిలబడి వున్నది.

కొద్దిగా వంగి, 'మీ మిత్రులు త్యాగరాజుగారు వచ్చారు!' చెబుతుంది

ఆమె వంగివుండటంలో త్యాగరాజుకు చంద్రం మొఖం కనపడలేదు.

ఆమెచెప్పటం పూర్తయినట్లుగా నిలబడింది.

అప్పుడే చంద్రాన్ని చూచాడు.

చూస్తూనే ఉలిక్కిపడ్డాడు.

చంద్రమేనా అతడు?

అతడు చంద్రంలా లేడు — మృత్యువుతో పోరాడుతూ, బంధాలు తెంపుకొని, విజయం సాధిస్తూ, వెళ్ళిపోతున్న ప్రాణాల్ని, ఎక్కడో లోతుకుపోయి దాక్కున్నట్లున్న చిన్న గోలీల్లాంటి కళ్ళల్లో, లేనిశక్తితో బంధించి, మిణుకు మిణుకుమంటున్న చివరి ఆశతో, గుంటలు పడి వికృతాకారాన్ని కలిగిస్తున్న చెంపలతో— వో అస్థిపంజరంలా వున్న—ఆ మానవాకారాన్ని చూస్తూ అలాగే శిలావిగ్రహంలా నిలబడిపోయాడు త్యాగరాజు.

అతడి పెదాలు వణుకుతున్నయి. అతడి కళ్లను నీటిపొరలు కమ్ముతున్నయి.

అతడు ఆ మనుష్యాకారాన్ని — తన ఆత్మీయుణ్ణి—తన మరో ప్రాణాన్ని చూచి చలించిపోయాడు.

'ఏరా త్యాగీ? ఏడుస్తున్నావా?' లోతైన నూతిలోనుండి వెలువడిన మాటలు అవి.

ఆ మాటలు వింటూనే త్యాగరాజు దుఃఖానికి అవధులే లేకపోయినయి.

'అరెరే...త్యాగీ! అదేమిటి?'

సత్యవతికి దుఃఖం పొర్లుకొచ్చింది.

ఆ బెడ్ మీదవున్న చంద్రం గుండెల మీద చేయివేసి ధారాపాతంగా కన్నీరు కారుస్తూ కూర్చున్నది.

'త్యాగీ!...ఇలారా...రారా నాన్నా ... సత్యా! కాస్త నీవు వరండాలోకి పో... వీడు మరీ నీకంటేగూడా కనాకష్టమయి పోతున్నాడే!' అన్నాడు పేలవపు నవ్వుతో 'ఇదేమిటోయ్ భగవాన్లూ! ఇది చాలా బాగుంది...మీరంతా నన్ను ఓదార్చవలసింది బోయి ... నేనే మిమ్మల్ని వోదార్చవల్సిన స్థితి వచ్చింది...ఇదేం బాగాలేదోయ్..!'

త్యాగరాజు గుండె నిబ్బరం చేసుకున్నాడు.

—ఎదురుగా సత్యవతి వున్న విషయం గుర్తుకు వచ్చి కావాలని గుండె నిబ్బరం చేసుకున్నాడు.

తనే అలా అయిపోతే ఆమె ఇంకెంతగా బెంబేలు పడిపోతుంది?

సత్యవతిలేచి వెళ్ళి పక్కనే వున్న మరో స్టూలుమీద కూర్చున్నది.

త్యాగరాజు ఆమె కాళీ చేసిన స్థలంలో కూర్చొని ఒక చేత్తో చంద్రం చేతి ఎముకలను గట్టిగా పట్టుకొని, మర్లో





చేతో సరిగ్గా సత్యవతి ఎక్కడ గుండెల మీద చేయి వేసిందో అక్కడే వేశాడు!

అతడు ఎంతగా ఆపుకుందామనుకున్నా దుఃఖం ఆగటం లేదు.

మొఖం పక్కకు తిప్పుకున్నాడు.

'అదుగో మళ్ళీనా?' చంద్రం రెట్టించాడు.

'ఉహూ...' తల అడ్డంగా తిప్పుతూ కో అబద్ధమాడాడు.

'మరీ ఇలా అయిపోయినావేం చంద్రా?'

'ఎలా అయిపోయాను?' పేలవంగా నవ్వాడు.

'చంద్రా! అలా నవ్వబోకురా!... నాకు తెలుసు అది నన్ను మభ్యపెట్టే నవ్వని...నిజం మాట్లాడు...ఒద్దు నాతో ఆటలాడబోకు!'

చంద్రం తల పక్కకు తిప్పి, 'సత్యా! ఫ్లాస్కులో కాఫీ వున్నయ్యా? నా సంగతి ఎలా వున్నా ముందు వీడికి కాసినివ్వు... అవి త్రాగింతరువాతే మాట్లాడతాను... లేకపోతే వీడు ముందు మూర్ఛపోయేలా వున్నాడు!...' అన్నాడు చిన్నగా నవ్వి.

సత్యవతి లేచి ఒక గ్లాసులో తన కోసరం తెచ్చుకున్న కాఫీ కాసినిపోసి, రెండో గ్లాసులో కాసిని పాలు పోసింది.

త్యాగరాజు గ్లాసందుకొని కాఫీ త్రాగాడు.

అతడు ఖాళీగ్లాసు స్టూలుమీద పెడుతుండగా, చంద్రం నవ్వుతూ, 'నాకు మరొకరి సహాయం లేందే పాలు లోపలికి పోదోయ్...నీ స్థానం మా శ్రీమతి గారికిచ్చి వో...!' అంటూ సగంలో ఆగిపోయాడు.

'అఖ్ఖరలేదు ... నేనైనా చేయగలను ఆ పని!' అంటూనే కొద్దిగా చంద్రాన్ని వెనకవైపుకు పైకి సర్ది, దిండ్లు ఆసరాగాపెట్టి చిన్నగా పాలుపట్టసాగాడు.

ఆ ఇచ్చిన కాసినిపాలు త్రాగటానికే కో పది నిముషాలు పట్టింది.

'థాంక్స్!'

త్యాగరాజు మౌనంగా కూర్చున్నాడు.

'ఇంతకీ క్యాన్సర్ ఎక్కడ?'

'కడుపులో!'

తిరిగి నోటివెంట మాట పెగల్లేదు.

'చెప్పు!'

'ఏం చెప్పను?'

మధుపహాలు

'ఎప్పుడొచ్చావ్ ఈ ఊరు?'

'చాలా రోజులయింది!'

'అయితే సత్యవతి వ్రాసిన ఉత్తరానికి చెప్పారు?'

సమాధానం కాదన్నట్టుగా సి రాశిగా

'లేదు!'

'అయితే నేనిక్కడున్నానని సికెవరు

'ప్రస్తుతం ఆవిడ వున్న హోటల్లోనే దిగి వున్నాను!'

'మరి రాణి? ... ఆవిడను ఎక్కడ వదిలావ్?'

త్యాగరాజు బిగుసుకు పోయాడు.

సమాధానం రాకపోవటంతో రెట్టించాడు చంద్రం.

'రాణిని నేనెక్కడ వదల్లేదు...అదే నన్ను వదిలి వెళ్ళిపోయింది!'

'అదేమిటి?' చంద్రం ఆశ్చర్యంతో కొద్దిగా ముందుకు లేవబోయాడు.

అతడి గుండెమీద వున్న త్యాగరాజు చేయి అతడిని కదలనీయలేదు.

'యక్స్‌క్యూజ్‌మీ ... ఒక్కక్షణం!' ఓ మృదువైన కంఠం అకస్మాత్తుగా వినబడింది, నర్సు వాళ్ళ సమాధానం కోసరం ఆగకుండానే చంద్రం తెరిచిన నోటితో థర్మామీటర్ పెట్టి పక్కగా రెండు నిముషాలు నిలబడింది

త్యాగరాజు పరిశీలనగా ఆ హాలంతా చూచాడు.

వీళ్ళంతా క్యాన్సర్ పేషెంట్లేనా—ఆశ్చర్యంగా అందరివంకా గుడ్లప్పగించి చూడసాగాడు.

సత్యవతి స్టూలుమీద కూర్చొని భర్త ముఖంలోకి తదేకంగా చూస్తోంది

అప్పటికే నడినెత్తికొచ్చిన సూర్యుడు హైద్రాబాదుకు అలవాటుపడ్డ పల్లెదనాన్ని మింగివేశాడు ... వరండాలో పాలరాతి గచ్చుమీద పడుతున్న ఎండ లోపలికి వెలుగు కిరణాలను విరజిమ్ముతోంది.

సిస్టర్ థర్మామీటర్ తీసుకువెళ్ళిపోయింది.

'ఇంతకీ రాణి ఏమైంది?' చంద్రం ఆత్రంగా అడిగాడు.

త్యాగరాజు ఉలిక్కిపడ్డాడు.

'టెంపరేచర్ ఎంత వున్నది?'

'ఏమో అడగ లేదు!'

'అదేం?'

'తెలుసుకొని ఏం లాభం?'

త్యాగరాజు వింతగా చంద్రం ముఖంలోకి చూడసాగాడు.

అతడి భావన ఏమిటో అర్థం కాలేదు.

'రాణి సంగతి చెప్పనే లేదు!' చంద్రం వదలలేదు.

'ఎవరితోనో వెళ్ళిపోయి పెళ్ళి చేసుకున్నది!'

చంద్రం నిట్టూర్పు విడిచాడు.

'గమ్మత్తేమిటంటే — నేను ఆ నరి నరాలను మర్చిపోదామని, ఆ బాధను దిగమింగుకుందామని ఏవిధంగా ఈ ఊరు పారిపోయివచ్చాను...అలా వచ్చినా, అవస్థ గూడా నాతోనే వచ్చినయ్ అన్నట్లుగా ఇక్కడా అలాంటి పరిస్థితులే ఏర్పడినయి—అంతే గాదు, రాణి ఈ ఊళ్ళోనే వున్నది!'

'నిజం!...మరి చూచి వచ్చావా?'

'ఆఁ...చూడవల్సి వచ్చింది!'

'ఏమన్నది?'

'ఏమంటుంది?—చివాట్లు పెట్టి వచ్చాను!'

'దేనికి?'

'లేకపోతే — అభినందించి రమ్మంటావా?' నుదురు ముడివేశాడు విచిత్రంగా.

'దానివలన లాభం?'

'నేను లాభనష్టాల పరీక్ష వేయలేదు!'

'సరే పోనీయ్..అలా ఆలోచించలేదన్నావ్...కాని, అలా చివాట్లుపెట్టిన తరువాత నీవు పొందిందేమిటి?'

'ఏదో పొందుదామని అలా చేయలేదు!'

'మరెందుకు చివాట్లు పెట్టి వచ్చినట్లు!'

తికమకపడ్డాడు త్యాగరాజు

చంద్రం మాట మారుస్తూ, — 'త్యాగి భోజనం మాటేమిటోయ్ సత్యా!' అన్నాడు.

'ఏం చేద్దామంటారు?' అన్నది సత్యవతి.

'నేను ఇక్కడే దగ్గరిలో ఏదైనా హోటల్ వుంటే భోజనంచేసి వస్తాను... మరి సత్యవతి?' అన్నాడు ఆమె ముఖంలోకి ప్రశ్నార్థకంగా చూస్తూ.

'ఆవిడకే ఈ క్యారియర్!... నేనేం తింటాను...కొస్త మజ్జిగ కలిపిన అన్నం జావలాగా త్రాగుతాను!'

జాలిగా స్నేహితుడి ముఖంలోకి చూస్తూ వుండిపోయాడు త్యాగరాజు.

'మరి వెళ్ళిరా...టైం ఒంటిగంట అవ్వబోతున్నది గూడా. దేనికి ఆలస్యం?'

త్యాగరాజు బయటకు వచ్చేశాడు.

ఆ హాస్పిటల్ వరండాలో నడుస్తుంటే గుండెలు భయంతో కొట్టుకుంటున్నాయి.

'చంద్రం తిరిగి ఇంటికి వస్తాడా?'

అన్నం సహించ లేదు

అసలే అది చిన్న హోటలు—అంతా

'బీరువా తలుపు తీసిపెట్టినందుకు చాలా సంతోషమోయ్! దాని తాళం చెవి పోయి నానా అవస్థ పడుతున్నాం!'



వానా గలీజుగా వున్నది? 'ఎందుకు వచ్చానా అక్కడికి' అని చీదరించుకున్నాడు. కప్పుతో ఇచ్చిన పెరుగును నాలుగు మెతుకుల్లో కుమ్మరించుకొని తినటం అయిందనిపించి బయటకు వచ్చేశాడు.

తిరిగి హాస్పిటల్‌కు వచ్చేటప్పటికి రెండు గంటలయింది.

అప్పటికి సత్యవతి భోజనం చేసింది.

చంద్రం మంచంమీద కూర్చొని యాపిల్ చిన్న చిన్న ముక్కలుగా కోసి చంద్రం నోటికి అందిస్తోంది.

త్యాగరాజు రాకను చూచి లేవబోతున్న సత్యవతిని వారిస్తూ స్టూలును మంచం దగ్గరికి లాక్కుని కూర్చున్నాడు.

'చెప్పరా త్యాగీ!...మనం కలసి చాలా రోజులయింది గదా...ఈమధ్య విషయాలన్నీ చెప్పాలి!'

'నా మనస్సంతా చెదిరిపోయిందిరా చంద్రా! పూర్వంలాగా నీ ఎదురుగా కూర్చొని మాట్లాడలేక పోతున్నానురా!'

'మొదలెట్టావ్ సొద...అరేయ్! మీరంతా ఎందుకూ పనికిరార్రోయ్ భగవాన్లూ! ఇంత చిన్న విషయాన్నే అంత సీరియస్‌గా తీసుకొని మనుష్యులు గుల్లయి పోతారేం?'

'ఇది చాలా చిన్న విషయమా?' కొద్దిగా కోపం తెచ్చుకొని అన్నాడు త్యాగరాజు.

చంద్రం మాట మారుస్తున్నట్లుగా, 'అరేయ్! త్యాగీ!...ఈ రోజున—నాకు జబ్బు వచ్చిన తరువాత మొదటిసారిగా—సత్య రెండుమెతుకుల అన్నం తృప్తిగా తిన్నదిరా!' అన్నాడు భార్య కళ్లలోకి ప్రేమగా, మృదువుగా, జాలిగా చూస్తూ.

త్యాగరాజు మాట్లాడలేదు.

'నీవు వచ్చావుగదా ఇక! కొండంత ధైర్యం...నాకు జబ్బే తగ్గినంత సంతోషంగా వున్నదిరా దానికి!'

'ఎంత మందిమి వుండి ఏం చేయగలంరా?'

'అలా అనబోకు!' అని మరుక్షణంలోనే భార్యమొఖంలోకి చూస్తూ ఆశ్చర్యంగానూ, ఆతృతతోనూ, 'అరె అదేవిటోయ్! ... ఎందుకా కన్నీరు? ఇంకా మనకు భయం దేనికోయ్ పిచ్చిదానా... దేవుడిలా త్యాగి వచ్చాడు...మనకు మంచి రోజులు వచ్చినయ్యన్నమాట ... వెయ్యిమంది మనుష్యుల పెట్టు వాడు!' అన్నాడు.

ఆమె వెన్నుమీద చిన్నగా రాయసాగాడు చంద్రం.

హైద్రాబాద్ నగరాన్ని చీకటి చుట్టివేసింది.

లైట్లు వెలిగినయి.

సత్యవతి చంద్రానికి ఇవ్వవల్సిన ఆహారాన్ని ఇచ్చింది.

మెడవరకూ దుప్పటి కప్పింది.

'మరి ఇక వెళ్లిరానా?' కంటివెంట నీరు గిర్రున తిరిగింది.

'రేపు నువ్వొచ్చేటప్పటికి నవ్వుతూ నీకోసరం ఎదురు చూస్తూ వుంటాను!' చిరునవ్వును పెదాలమీద అంటించుకొని కొద్దిగా చేయెత్తాడు.

సత్యవతి చేతిలోకి క్యారియర్, రెండు ఫ్లాస్కులనూ తీసుకున్నది.

'రాత్రిపూట నీకేమైనా కావాల్సి వుంటే?' త్యాగరాజు అడిగాడు.

'సిస్టర్సు వున్నారుగాని నా కోసరం దిగులు పడబోకండోయ్ భగవాన్లూ!'

'గుడ్‌నైట్ చంద్రం!'

'గుడ్‌నైట్ త్యాగీ!'

ఇక ఒక్కక్షణం కూడా స్నేహితుని మొఖంలోకి చూడలేక పోయాడు.

గిరుక్కున తిరిగి అప్పటికే రెండడుగులు ముందుకు వేసిన సత్యవతిని అనుసరించాడు.

కొయ్యలా బిగుసుకుపోయి సత్యవతి వెనుక హాస్పిటల్‌మెట్లు దిగాడు.

సత్యవతే రిక్షాలు పిలిచింది.

ఇద్దరూ చెరొకటి ఎక్కారు.

పదినిముషాల్లోనే రిక్షాలు హోటల్ ముందు ఆగినయ్.

త్యాగరాజు రెండు రిక్షాలకూ డబ్బులిచ్చాడు.

ముందు త్యాగరాజు నడుస్తుండగా, వెనుక సత్యవతి క్యారియరూ, రెండు ఫ్లాస్కులు పట్టుకొని నడుస్తోంది.

ఇద్దరూ హోటల్ మెట్లెక్కారు.


తమ గదులకు వెళ్లేందుకుగాను వరండా మలుపు తిరిగారు.

తన గది ముందు భాగంలోకి చూస్తూనే త్యాగరాజు ఉలిక్కి పడ్డాడు.

కాళ్లు వాటంతటవే ఆగిపోయినయి.

అక్కడ కుర్చీలు వేసుకొని—రాజేశ్వరి, శకుంతల, రాణి—కూర్చొని వున్నారు!

(ఇంకా ఉంది)



తుఫాను

(38 వ పేజీ తరువాయి)

ఆగటంలేదు. జనం కేకలు పెడుతూనే వున్నారు. నేను ఆందోళనతో చూశాను. ఒక యువతి రైలుతోపాటుగా వేగంగా పరుగెత్తుతున్నది ... ఎక్కడ వీలయితే అక్కడ ఎక్కేందుకు ప్రయత్నిస్తున్నది. పరుగెత్తుతూనే ఫుట్‌బోర్డులమీద నిలబడి వున్నవారిని ప్రాధేయ పడుతున్నది. నేను చివరి పెట్టెలోనుంచి అంతా చూశాను. నాకు అంతలో వెర్రిబలం వచ్చింది నా వెనుకవారిని బలమంతా ఉపయోగించి లోపలికి నెట్టివేశాను. ఫుట్‌బోర్డుమీద కొంచెం ఖాళీవచ్చింది. ఆమె అందుబాటులోకి రాగానే చేయిచాపి రెట్ట పట్టుకుని ఒక్క లాగు లాగాను. ఆమె కూడా వెనుదిరిగి చూసి అందుకు సంసిద్ధంగా ఉన్నందువల్ల సహకరించింది. ఒక కాలు ఫుట్‌బోర్డుమీద ఆనించి చేత్తో కమ్మీ పట్టు చిక్కించుకుని ఆయాసంతో వగర్చుతూ విసురుగా నామీద వచ్చిపడింది. నేను ఎడమచేయి ఆమె చుట్టూవేసి గట్టిగా పట్టుకున్నాను జనం కొంచెం లోపలికి సర్దుకున్నారు ఆమె వెక్కివెక్కి ఏడుస్తున్నది.

అంతలో రైలు ఒకచోట వంపు తిరగడంవల్ల మామీద మసక వెన్నెల పడింది. నేను అకస్మాత్తుగా బాగా దగ్గరగా ఉన్న ఆమె మొహంలోకి చూశాను. అంతే! కళ్ళు తిరిగినట్టయింది. తూలి పడబోయి తమాయించుకుని 'సీతా!' అని అరిచాను.

ఆమె నివ్వెరపోయి తలఎత్తి కన్నీళ్ళ పొరగుండా నావంక చూసింది. మరుక్షణంలో మెరుపు మెరిసినట్టయి అంతలోనే పెద్దగా ఏడుస్తూ నన్ను బల్లిలా కరుచుకుపోయింది. నేను ఎన్నో ప్రశ్నలు వేశాను. ఆమె ఏడుస్తూనే అన్నిటికీ సమాధానాలు చెప్పింది. 'అమ్మ చచ్చిపోయింది. నిన్నరాత్రి...ఇంటిమీదికి జనం వొచ్చి పడ్డారు...రాళ్ళురువ్వి బూతులు తిట్టారు. అమ్మ విరుచుకుని పడిపోయింది...నేను పారిపోయి వచ్చేశాను ఒక బండివాడికి పదిహేను రూపాయిలిచ్చి... ఇంకా యిద్దరు ముగ్గురు వొస్తూవుంటే వాళ్ళతో వొచ్చేశాను ... వాళ్ళిక్కడ స్టేషనుదగ్గర దిగిపోయారు...ఇందాకే ఇద్దరు మనుషులు మెడలో గొలుసు యిమ్మన్నారు...ఇచ్చేశాను...వాళ్ళు నన్ను పట్టుకోబోయారు. పారిపోయివచ్చేసి...జనంలో కలిసిపోయి వాళ్ళ కంటబడకుండా... గడిపాను...' అని మాట్లాడుతూనే పెద్దగా ఏడ్చింది.

జనం మమ్మల్ని లోపలికి రానిచ్చారు. సీతను ఒక పక్క క్రిందనే కూర్చోపెట్టాను ఆమె వెక్కుతూ మధ్య మధ్య నీళ్ళు నిండిన కళ్ళతో నావైపు చూస్తూ అంతలోనే నిద్రపోయింది ఆమె జుట్టు చెదిరిపోయి వుంది ముఖం వన్నె తరిగి వుంది. దుస్తులు మాసిపోయి ఉన్నాయి. నిద్రలోకూడా ఉండి ఉండి ఉలిక్కి పడుతున్నది నుదుట చెమటకు కొన్ని వెంట్రుకలు అంటుకుపోయి ఉన్నాయి నిద్రలో కూడా నా చెయ్యి మాత్రం వదలలేదు నేను అలాగే ఆమెవైపు చూస్తూనే రైలు కుదుపుకు ఊగుతూ, జోగుతూ కూర్చుండిపోయాను. అంతలోనే నాకళ్ళు మూతలు పడ్డాయి.

రైలు ఎక్కడ ఆగిందో, ఎక్కడ ఆగలేదో, ఎక్కడ జనం రైలును ఆపేందుకు ప్రయత్నించారో, ఎక్కడ పోలీసులు గాలిలోకి తుపాకులు పేల్చారో — ఆ వివరాలేవీ మాకు తెలియవు.

నాకు మెలకువ వచ్చేసరికి తెల్లవారుతున్నది. సీత నా చేతిని గట్టిగా పట్టుకుని యింకా నిద్రపోతూనేవున్నది. అంతలో నా వెనక నవ్వు వినిపించింది. వాసుదేవరావు ఇంకా అలాగే నిలబడి ఉన్నాడు ఆయన పక్కనే ఆ టీచరు.. వాళ్ళిద్దరూ రాత్రి అంతా అలాగే నిలబడే ఉండి ఉంటారు.

వాసుదేవరావు నవ్వి 'లేవండిక...బెజవాడ ఎంతో దూరం లేదు...అయిదు నిముషాల్లో వచ్చేస్తుంది..' అన్నారు. నేను లేచాను. సీత కళ్ళువిప్పి చూసింది

రైలు యిప్పుడు వేగంగనే పోతున్నది. మరి కొద్దిసేపట్లో సిమెంటు ఫ్యాక్టరి, స్టేషనుయార్డు గడిచి వచ్చాము మరోక్షణంలో రైలు ఆగింది. నేను సీత చేయి పట్టుకుని జనాన్ని బతిమిలడుకుని సందుచేసుకుని దిగాను. సీతకూడా నా వెనకనే దిగి కళ్ళు పెద్దవిచేసుకుని చూస్తున్నది. మా వెనుకనే వాసుదేవరావుగారూ, ఆ టీచరుగూడా దిగారు. ప్లాట్‌ఫారంమీద కొందరు వలంటీర్లు తిరుగుతున్నారు. మరికొందరు ఇలా వలస వచ్చేవారిని చూడటంకోసం గుమికూడుతున్నారు ఆ టీచరు చుట్టూ క్షణంలో ఎంతోమంది జనం చేరారు. అతడు పెద్ద గొంతుకతో 'ఇదుగో చూడండి నా మీసం...ఇది నా అనబడే రాష్ట్రంలో నాకు జరిగిన గౌరవం...' అని అరుస్తున్నాడు నేను వాసుదేవరావుగారి వంక చూశాను ఆయన నవ్వి 'మీరు అదృష్టవంతులు. నేనింకా నెల్లూరుదాకా వెళ్ళాలిగా' అన్నాడు.

స్టేషనునిండా జనసమూహం...కట్టుబట్టలతో వలస వచ్చిన జనం లెక్కలేనంతమంది ఎక్కడపడితే అక్కడ సర్దుకున్నారు. అటువంటివారికి అన్నపొట్లాలు సమకూర్చుతూ సహాయం చేస్తూ కొందరు స్వచ్ఛంద సేవకులు, అక్కడక్కడ పోలీసులు...అంతా గందరగోళంగా ఉంది.

సీతా నేనూ ఆ జనసముద్రంలో పడి మా ప్రయత్నం ఏమీ లేకుండానే స్టేషను యివతలికివచ్చి తేలాము. తర్వాత యిద్దరం చేయీ, చేయీ పట్టుకుని బందరు రైలు కట్టమీద నడుస్తూ ఒక చోట ఆగి ఒకరివంక ఒకరం చూసి నవ్వుకున్నాము.

ఎదురుగా సూర్యబింబం బంగారు బంతిలా ఉదయిస్తున్నది పక్షులు ఆహ్లాదకరంగా హాయిగా విన్యాసాలు చేస్తున్నాయి.

నేను సీత చేయి పట్టుకుని, దూరంగా చూపిస్తూ 'సీతా! అదుగో మన యిల్లు...' అన్నాను. సీత నవ్వింది.

నేనూ నవ్వుదామని ప్రయత్నించాను, కాని నా మనసులో అనేక ప్రశ్నలు ... జరిగిందేమిటి? ఎందుకిలా జరిగింది? ఎవరీ చిచ్చును రగిల్చినవారు? ఈవైరం ఎందుకు? దీని ఫలితం ఏమిటి? ఈ తుఫాను ఎప్పటికి తగ్గుతుంది?

నాకు నవ్వు రాలేదు ●

నరబలిలో సాధువుల పాత్ర!


నరబలి కోసం చిన్నపిల్లలను ఎత్తుకు పోవడంలో సాధువులు ప్రధాన పాత్ర వహిస్తున్నారట బళ్ళారిలో. వూరంతా భయంతో గజగజలాడి పోతోందట. ఈ సందర్భంలో అనుమానించి ఓ నలుగురు సాధుగార్లను ఎవర్కొట్టు ప్రాంతంలో స్తంభాలకు కట్టి చితకబాది, ఆనక వారిని పోలీసులకు వప్పచెప్పారట ఆవూరు ప్రజలు. కొట్టలేపిటి? నరబలి కోసం పసిపిల్లలను ఎత్తుకు పోయే కిరాతక చర్యను అరికట్టడానికి పోలీసు చర్య తీసుకుని, "ప్రజలారా భయపడ వద్దు." అని చెపుతున్నారట ఆమాత్రం అభయంతోనే భయం పోతుందా!

* * *

యునైటెడ్ స్టేట్స్ ఆర్మీకి చెందిన ఒక సోల్జరు జర్మన్ దేశానికి చెందిన తన ప్రియురాలిని కలుసుకుని "గుడ్‌బై" అని గమ్మున ఆమె మీద ఏ ద్రవం పోసి నిప్పంటించేశాడట. పలు గాయాలతో ఆమె ఆసుపత్రిలో వుందట. ఇది కానల్‌లో, జరిగింది. అతన్ని చట్టం అరెస్టు చేసింది. ఇతని ప్రియురాలైన ఆ జర్మన్ వనిత భర్తను వదలిన ఇద్దరు పిల్లల తల్లట. ఇతని కన్నా వాలుగైదేళ్ళు పెద్దదట—సో వాట్!

ముద్దు-అనారోగ్యం

"ముద్దిక వద్దు" అని సోవియట్ ప్రభుత్వం గోల పెట్టిందట. అదేమంటే మాస్కోలో విజృంభించిన ఇన్ఫ్లుయంజా వ్యాధియీ ముద్దుల ద్వారా వ్యాపిస్తోందని, ఆ వ్యాధిని అరికట్టాలంటే కనీసం కొంతకాలం ముద్దులు పెట్టుకోడం మానుకోడం మంచిదనీ ప్రజలకు విజ్ఞప్తి చేసిందట—ముద్దెంత ముప్పు తెచ్చింది! లెనిన్‌గ్రాడ్, మాస్కో పట్టణాలలో చాలా భయంకరంగా యీ వ్యాధి వ్యాపించిందని కూడా వారు వెల్లడించారట.



ఒక వారం విపరీతం శోలాక్షుడు

కారణం తెలియని కిరాతకం

జపానుకు చెందిన షింబారా అనే చోట షిన్‌షో హోషినా అనే అతను తన పాకకు నిప్పు అంటించి తల్లిని, భార్యను, యిద్దరి పిల్లలను ఆ మంటలకాహుతి చేసి, ఏ మేనమామ యింటికి వెళ్ళి అయిన్ని అయిన భార్యను కాల్చి చంపి, మరో మేనమామను గాయపరచి, రివ్వున సముద్ర పొడ్డుకు వెళ్ళి తనను తను కాల్చుకుని చనిపోయాడట. ఇంత కిరాతకానికి కారణం మాత్రం చెప్పకుంతా పోయాడట అతను.

* * *

పత్తేనపల్లి పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్, కాంగ్రెసు వ్యక్తి అయిన చతుర్వేదుల సీతారామశాస్త్రి గారి శవం మొన్న 27 వ తేదీ గుంటూరు స్టేషను ప్రాంతంలో దొరికిందట. రాజకీయ విరోధాలతో యీయనను ఎవరో హత్య చేసి వుంటారని అభిప్రాయ పడుతున్నారు. ఈయన పార్టీకి, వెంకటేశ్వర్లు అనే మరో ఆయన పార్టీకి చాలా విరోధాలున్నాయని, కనుక వారే యీ పని చేసుండవచ్చని, అనుమానం మీద వెంకటేశ్వర్లుని అరెస్టు చేశారట.

బ్రహ్మచారి జీవితాన్ని భరించలేక కానిస్టేబుల్ ఆత్మహత్య

మద్రాసులో పీతాంబరం అనే పోలీసు కానిస్టేబుల్ తన బ్రహ్మచారి జీవితానికి విమోచన లేదని, తన బ్రతుకు వ్యర్థమనీ నిశ్చయించుకుని, ఆత్మహత్య చేసుకున్నాడట అతను రాసి పెట్టిన వుత్తరంలో తనకో ఎక్కని అమ్మాయిని చూసి పెళ్ళి చేస్తామని తనను అయినవారో నలుగురు మోసం చేశారని, పెళ్ళిగీత లేని తన జీవితం వ్యర్థమనీ వుందట.

* * *

గర్భస్రావాన్ని చట్టబద్ధం చేసిన నాటి నుంచి ఎంత లేదన్నా వారానికి వెయ్యి గర్భస్రావాలు జరుగుతున్నాయని, ఒక్క డిశంబరు నెలలోనే 6001 స్రావాలు జరిగాయన్నీ యీ మొత్తంలో 1300 స్రావాలు కేవలం 15 సంవత్సరాలు, అంతకు లోపు కన్యలకు (!) సంబంధించినవనీ బ్రిటన్ ఆరోగ్యశాఖ బయట పెట్టిందట.

* * *

గుండెమార్పిడి చేశాక 595 రోజులు బ్రతికి, జీవితాన్ని భరించ లేక చనిపోయిన డాక్టర్ బ్లెయిబర్గ్ భార్య తన భర్త బ్రతికిన రోజులని గురించి చెప్తూ, "ఆయన బ్రతికిన 595 రోజులలో 248 రోజులు చావుబ్రతుకుల మధ్య పోరాడుతూ ఆసుపత్రిలో గడిపారనీ, మిగిలిన రోజుల్లో సుమారు 95 రోజులు ఇంట్లో పక్క మీద గడిపారని, రోజూ 32 నుంచి పంద, వరకూ మాత్రలు మింగి ఏ యంత్రంలా, జీవించారని చెప్తూ, యీమాత్రం దానికి ఫలానా ఆయన్ని 595 రోజులు బ్రతికించాము మేము ఎరువు గుండెలో అని చెప్పుకోడానికి తప్ప ఆయన బ్రతికిన అన్నిరోజుల్లో ఖుషాసాగా నవ్వుతూ వున్న ఏ ఘడియ లేదన్నదటామె.

పోలీసులపట్ల నగ్నసుందరీమణుల సానుభూతి!


సిడ్నీకి 90 కిలోమీటర్ల దూరంలో కురింగ్ అనేచోట ఏ పండుగ వంటి సంబరం జరిగిందట ఇందులో సుందరాంగనలు శరీరంలో పై భాగాని ఆచ్ఛాదన లేకుండా కొందరూ, క్రింద భాగం కూడా ఆచ్ఛాదన లేకుండా మరికొందరు యిష్ట మొచ్చిన రీతిలో గడిపారట నగ్న నృత్యాలు, ఈతలూ వగైరాలు కూడా జరిగాయట. ఈ ప్రాంతానికి కొంచెం దూరంలో అనధికారంగా వున్న ఏ గుడారాన్ని చూసి పోలీసులు అక్కడికి వెళ్ళి చూసేసరికి ముగ్గురు నగ్నసుందరీ మణులు పోలీసులను 'విష్' చేశారట. "అమ్మాయిలూ, కనీసం బయట వున్నప్పుడైనా ఏ చిన్న బట్ట కట్టరాదూ" అని వారడిగితే ఆ ముగ్గురు అమ్మాయిలూ పోలీసుల అమాయకత్వానికి సానుభూతిగా నవ్వుకున్నారట.



ఒకవారం విపరీతం


వార్ధక్యం-పుంసత్వం!

వయస్సు మళ్ళిన మగవారిలో పుంసత్వం వుండదని, వారు కేవలం నిర్వీర్యులని అనేమాట కేవలం హాస్యాస్పదమని, వయస్సు మళ్ళినవారు యీ మాయదారి సంఘానికి కట్టుబడి, తమ కోర్కెలనూ, వాంఛలను అణచుకుంటున్నారని— 35 వ ఏట మగతనం అనిపించుకునే పని 65 ఏట పోకిరి తనమనీ, ఇదేం బుద్ధి బాబూ అని అనిపించుకుంటుందన్న భయమే కారణమని బోస్టన్‌లో డాక్టర్ మార్టిన్ బెరిజన్ అన్నారట,



ఊరికొక పెళ్ళి

సిల్వార్‌పట్టి అనే వూరుకు చెందిన 27 ఏళ్ళ రామరాజా అనే అతను పొట్ట పోసుకోడం కోసం వూరూరా నిర్విరామంగా సైకిలు తొక్కి ప్రదర్శన, లిస్తూ— అంతతో ఆగక, వూరుకో అమ్మాయి చొప్పున పెళ్ళాడుతూ వచ్చాడట. సుబ్రహ్మణ్య పురంలో పార్వతి అనే అమ్మాయిని, ఉట్టణం పట్టిలో సరసు అనే ఆమెను, ఉసిలంపట్టిలో ముత్తుక్కని అనే ఆమెను, తూత్తుకూడిలో సరోజనూ, కడయ్యలూరులో మల్లికను, దిండిగల్లులో రాణిని, తంబినాయకన్‌పట్టిలో వేలమ్మాల్‌ను, పత్తలకుండులో రాజాతిని వెరసి ఎనమండ గుర్ని పెళ్ళి చేసుకున్నాడట— (భూప్రదక్షిణ చేసిన అర్జునుడి కథలు గుర్తుకొస్తే తప్పు లేదు) దీంతో ఆదాయం చాలక, దొంగతనం వ్యాపారంగా పెట్టుకుని, పరిగెత్తే రైలులో హో దొంగతనం చేస్తూ పట్టుబడ్డాడట—పాపం! ●



బ్రెయిన్ డ్రెయిన్ అనబడు అమెరికా మజిలీ కథలు

పెం.వి.యస్. శర్మ



(గత సంచిక తరువాయి)

సిక్స్త్ సెన్సయిన ఇంట్యూషన్‌కి మారుపేరు మేఘనాథ్. చిన్నప్పుడు మేఘాలమీద రిసెర్చి చేస్తుండేవాడు. పెద్దయ్యాక అందరు ప్రొఫెసర్లలాగనే ఎడ్మినిస్ట్రేషన్‌లోను కాంగ్రెసు మినిష్టర్ల రాకలతోను తీరక రిసెర్చి మానుకుని విద్యార్థుల్ని గైడు చేస్తున్నాడు. ఏమని చెప్పానిందాక! ఆఁ... ఆయన చిన్నప్పుడు మేఘాలమీద రిసెర్చి చేస్తుండేవారు. అంటే మనలా ఉన్న రోజుల్లో. మనలా ఉన్న రోజుల్లో అన్నాను కదూ! అంటే ఆయనింకా అప్పటికి సబ్జెక్టు మర్చిపోలేదని అర్థం. చాలా విషయాలు ఆయన చేతివేళ్లమీద అంటే ఫింగర్ టిప్స్ మీదుండేవి. తెలుగులో దీన్నే కరతాలమలకం కాబోలు అంటారు. అంటే చేతిలో ఉసిరికాయ అన్నమాట. అంతేనా? కాకపోతే ఉస్తికాయ ఏదో ఒక కాయ నా తలకాయ. ఆయనకి సబ్జెక్టు గుర్తుండడంచేత రిసెర్చిలో తప్పులు చేసి దిద్దుకోవాల్సిన అవసరం ఉండేది కాదు. ఎక్కడ చూసినా ఆయన పేరే! ఎవరు చెప్పుకున్నా ఆయన పేరే! పైగా ఈయన ఇంట్యూషన్‌వల్ల అనుకున్న లాప్ అంటే సూత్రాలు నిజమైపోతూ ఉండేవి. ఇంట్యూషన్, అంటే తెలుగులో... ఏదో ఒకటి... దానిమీద అందరికీ గౌరవం పెరిగింది.

అందరితోపాటు ఆయన కూడ తన ఇంట్యూషన్ మీద గౌరవం పెంచుకున్నాడు. ఆ పైన ఓ కన్విక్షనేర్పరుచుకున్నాడు. కన్విక్షనంటే తెలుగులో గట్టి నమ్మకం అన్నమాట. నా కిల్లా ఇంగ్లీషులోది తెలుగులో చెప్పడం అంటే సరదా. చెప్పగలిగినప్పుడు బోల్డు గర్వంగా ఫీలవుతాను. ఫీలవడం అంటే... రేపు ఆంధ్రా యూనివర్సిటీవాళ్లు థీసిస్సులు తెలుగులో వ్రాయలంటే స్టూడెంట్సు చస్తారు.. ఇంతకు మేఘనాథ్‌గారి కన్విక్షనేమిటంటే తను ఇంట్యూషన్‌వల్ల చెప్పింది నిజమై తీరుతుందని. మరికొన్నాళ్లకి ఏదైనా విషయం చెప్పి 'దిస్ ఈజ్ మై ఇంట్యూషన్' అంటే చాలు దాంట్లో ఉన్న మంత్రశక్తివల్ల తనన్నది కరెక్టయిపోతుందని నమ్మకం ఏర్పడింది. మరి కొన్నాళ్లకి తను ఈ శతాబ్దంలో పుట్టాల్సినవాడు కాదని, ఏదో బ్రహ్మ పొరపాటువల్ల అల్లా జరిగిందని తన నోటంట వచ్చే ప్రతీమాట తరువాతికాలంలో శాస్త్రీయంగా ఋజావు చేయబడుతుందని అప్పుడు ప్రజలు 'దీన్ని మేఘనాథ్‌గారు రెండు వందల ఏళ్ల క్రితమే ఊహించార'ని చెప్పుకుంటారని నమ్మటం మొదలు పెట్టాడు. ఆయన, తన్ని జూల్‌వెర్న్‌తోను హెచ్. జి. వెల్సుతోను పోల్చుకుంటాడు. అసలు చిక్కు ఇక్కడే మొదలైంది.

ఎల్లా అంటే ఆయన ఆరోజునుంచి తన స్టూడెంట్సుని పట్టుకుని తను పార్టీల్లోను మీటింగుల్లోను నిద్రలోను ఆఫీసులోను యధాలాపంగా అన్నవన్నీ ఇంకా అప్పటికి కనుక్కోబడని సత్యాలని అవన్నీ సశాస్త్రీయంగా కనుక్కునే బాధ్యత వాళ్లదని అల్లా చేస్తే మేఘశాస్త్రంలో మేఘనాథ్ పేరు, ఆయన స్టూడెంట్సు పేర్లు సువర్ణాక్షరాలతో లిఖింపబడుతాయని చెప్పి వాళ్ల నెత్తిన ఆ బరువు పెట్టాడు.

అందులో అతిముఖ్యమైనది మేఘనాక్స్ థీరి ఆఫ్ క్లౌడ్సు. దాన్ని ఆయన స్వంతభార్య పుట్టినరోజునాడు సిగెరెట్టు కాలుస్తూ పాస్ట్యులేట్ చేసాడు. ఆపైన ఓ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్సులో ప్రపోజ్ చేసాడు. ఆయనదగ్గర పనిచేసే కొందరు విద్యార్థులు ఎక్స్‌పెరిమెంట్లుచేసి ఆయన

బ్రెయిన్ డ్రెయిన్

రిని పరిశోధన చేస్తూ పేపర్లు వ్రాసేవాడు. అవి ప్రపంచఖ్యాతి పొందాయి. అప్పైన ఆయన పేరు పుస్తకాల్లో ఎక్కింది. నేను చదువుకున్న పుస్తకంలో ఆయన థీరి గురించి చదివాను.

ఎమ్మెస్సి పూర్తిచేసి ఎకాఎకిని ఈ వూరు వచ్చాను ఆయన్దగ్గర పి.హెచ్.డి. చేద్దామని. సరిగ్గా నే వచ్చే సమయానికి ఆయన విదేశాల్లో లెక్చెర్లిస్తున్నాడు. ఏం చెయ్యాలో తెలియక లాబ్‌లో తిరుగుతుంటే మరో తెలుగు కుర్రాడు కన్పించాడు. తన పేరు ఎస్ హరిశ్చంద్రుడు అని చెప్పుకుని,

'మీరు మరో మిడతా?'— అని అడిగాడు

'అంటే' అన్నాను.

'అంటే మేఘనాథ్ అన్న దీపం చేత ఆకర్షింపబడ్డ శలభానివా? అని అర్థం'

'కాదు సూర్యుడిచేత ఆకర్షింపబడ్డ పద్మాన్ని' అన్నాను.

అతను పగలబడి నవ్వాడు ఆ శబ్దం మేఘాలు ఒరుసుకున్నప్పుడయ్యే శబ్దంలా ఉంది. 'ఏం చూసి ఆయన్ని సూర్యుడితో పోల్చావు తమ్ముడూ! లేక నీకు సూర్యుడి మీద కోపం ఉందా?' అని అడిగాడు

'ఏం చూసా! ఆయన థీరి ఒక్కటి చాలు ఆయన్ని సూర్యుడితో పోల్చేందుకు. ఆ సూర్యుడు పగలు మాత్రమే ప్రకాశిస్తాడు. ఈయనకి దివారాత్రాలతో పని లేదు.'

'నువ్వు తెలుగువాడివి కనుక ఆయన నీ శంలో లేదు కనుక నేను నీకో రహస్యం చూపిస్తాను' అంటూ టేబుల్ డ్రాయర్లోంచి ఓ కట్ట గ్రాఫులు తీసాడు. అవి నాకు చూపిస్తూ 'ఇందులో థిక్‌లైన్సు ఆయన థీరి ప్రకారం గీసినవి. ఈ పాయింట్లు నా ఎక్స్‌పెరిమెంట్ల వల్ల వచ్చినవి.' అన్నాడు

'పాయింట్లన్నీ థీరెటికల్ వాల్యూస్‌కి మైలుదూరంలో పడ్డాయి' అన్నాను ఆశ్చర్యపోతూ. 'అందుకేను, ఇది లాగ్ లాగ్ ప్లాట్. మరింతకు పూర్వం ఆయన్దగ్గర పనిచేసిన స్టూడెంట్సు ఎక్స్‌పెరిమెంటల్ ఎగ్రిమెంటుందన్నారే!'


'అందులో ఒక్కవెధవా నిజంగా ఎక్స్‌పెరిమెంట్లు చెయ్యలేదు. మేఘనాథ్‌గారి థీరి తప్పవుతుందా? దానికెన్ని గుండెలు అంటూ కిట్టించారు. ఆ విషయం నేను ఆయనకి చెప్పాను ఆయన ఒప్పుకోలేదు. ఆ రోజుల్లో వాళ్ళు ఎక్స్‌పెరిమెంటుచేసి ఉండటానికి వీల్లేదని సహేతుకంగా బుజువు చేసాను.'

'ఎల్లా చేసారు?'

'ఏముంది వాళ్ళు వాడామని పేపర్లలో వ్రాసిన ఎక్విప్‌మెంటు వాళ్ళీ దేశాన్ని పైదేశాలకోసం వదిలిపెట్టి వెళ్ళిన కొన్నాళ్ళకి, అంటే నేను వచ్చిన కొన్ని రోజులకి ఫారినెక్స్ఛేంజిలాంటి బాలారిష్ట దోషాలను గడిచి, మా లాబ్‌ని చేరింది ఆయనకి తన తప్పు ఒప్పుకునే గుండె ధైర్యం లేదు. అక్కడే వచ్చింది గొడవ. అందుకనే ఫారినర్సుకి మన ఇంటిగ్రిటీ పైద నమ్మకం లేదు. అందుచేత ఈ అబద్ధాల శాస్త్రాల ప్రచారానికి మనవ్వ దూరంగా ఉండు మీ ఊర్కి వెళ్ళిపో!' అని సలహా ఇచ్చాడు.

'అదే లాభంలేదు ఇప్పుడు మా ఊరు వెళ్తే అందరు మేఘనాథ్‌గారు నన్ను తీసుకోడానికి నిరాకరించారని చెప్పుకుని మురుస్తారు. మంచో చెడో ఇక్కడే ఉంటాను' అన్నాను.

'అయితే మేఘనాథ్‌గారికి తెలియని సరికొత్త టాపిక్‌మీద దానిమీద నా



థీసెస్ చెయ్యి. నాతో మాట్లాడినట్టు ఎవరికి చెప్పకు' అంటూ హెచ్చరించాడు.

ఇది జరిగిన వారం రోజులకి మేఘనాథ్‌గారు పైదేశాలనుంచి తిరిగి వచ్చారు. అక్కడ ఆయనకి ఆయన థీరికి బ్రహ్మరథం పట్టారుట. అందుకని ఆయన థీరీయే రైటు హరిశ్చంద్రుడి ఎక్స్‌పెరిమెంట్లే తప్పని నిర్ణయం తీసుకున్నాడు. ఇంకో వారం రోజులకి సత్యహరిశ్చంద్రుడు లాబ్ వదిలి వెళ్ళాడు.

అందుచేత నేను ఎందుకైనా మంచిదని మేఘనాథ్‌గారికి అసలేం తెలియని ఫీల్డులో ఓ టాపిక్కు సెలక్టు చేసుకున్నాను

5. తిరిగొచ్చిన థీసిస్ కథ

గజని కథ కొనసాగించాడు.

'నేను మేఘనాథ్‌గారి వీక్‌నెస్‌ని త్వరలోనే పోల్చుకున్నాను మనమేం చేసినా సరిగ్గా మీరు చెయ్యమన్నట్టే చేసాననడం మన కేరిజల్ట్సు వచ్చినా అవ్వి మీరు ఇంట్యూషన్ ప్రకారం ప్రిడిక్టు చేసినట్టే రిజల్ట్సు వచ్చాయనటం చేస్తే చాలు ఆ ప్రగల్భకివి పొంగిపోతాడు. ఒకవేళ తనలాంటి పనేం చెయ్యలేదని పోల్చుకున్నా తనకు అయాచితంగా వచ్చే క్రెడిట్ పోగొట్టుకోడు కొన్నాళ్ళకి ఆయన ఇంట్యూషన్లు తను బయటకి చెప్పకుండానే నా కర్థమైపోతున్నాయన్న భ్రాంతి ఆయనకి కలిగించాను.

ఇల్లా ఎంతో తెలివితేటలతో ప్రవర్తించినా నా తలరాతెవ్వరు తప్పించలేకపోయారు.' అంటూ కాసేపు గజని విచారిస్తూ కూర్చున్నాడు. చెట్టంత మనిషి బాధపడుతుంటే మాట్లాడించటం ఏం బావుంటుందని గోపాల్రావ్ మాట్లాడించలేదు

గజని కాస్సేపటికి 'ఇందాక ఏమంటున్నాను' అని అడిగాడు

'నా తలరాతన్నారు' అంటూ అందించాడు గోపాల్రావు.

'అవును నా తలరాతన్నాను. వ్రాతన లేదు. అందుకేకాబోలు బ్రహ్మ నా నొసట పి. హెచ్ డి యోగం రాయలేదు. నేను చచ్చి చెడి థీసిస్ రాస్తే అందులో

ఏముండి చచ్చిందో మేఘనాథ్‌గారి కర్మమైచావలేదు. ఇన్నాళ్ళుగా నేను చెప్తున్నవి విని తలాడించాడు కాని తల కెక్కించుకో లేదు. అందుకనే దాన్ని ఉట్టినే చదివాడుకాని విలువ కట్టలేక పోయాడు. అందుకని అటువంటి పరిస్థితుల్లో అందరు గైడ్సు చేసినట్టే ఫుల్‌స్టాపులు కామాలుదిద్దాడు. దాంతో నా థీసిస్ ఎప్రూవ్ అయింది. అక్కడి రూల్సు ప్రకారం థీసిస్ ఇద్దరు ఫారినెగ్జామినర్సు దగ్గరకు వెళ్తుంది. ఇద్దరూ ఒప్పుగుంటే డిగ్రీ వస్తుంది. ఇద్దరూ ఒప్పుకోకపోతే మరో యూనివర్శిటీకి స్టూడెంటు మకాం మార్చేయాలి. అందులో ఏ ఒక్కరు ఒప్పుకోకపోయినా దాన్ని వారు చెప్పిన విధంగా మార్చి రాయాలి. మొత్తం ఆరు కాపీలు తయారు చేస్తే రెండు ఎగ్జామినర్సుకి, ఒకటి మనకి, ఒకటి గైడుకి, మరొకటి ఆఫీసుకి ఇంకొకటి లైబ్రేరికి. మధ్యలో ఎగ్జామినర్సుని మార్చడానికి వీల్లేదు. అల్లా చేస్తే థీసిస్‌ని రిజెక్టు చేసిన ఎగ్జామినర్‌ని ప్రొఫెసర్లు రిజెక్టు చేస్తారని అల్లా చేస్తే చెత్త థీసిస్సు లన్నింటికి పి. హెచ్. డి. వస్తుందని ఈ యూనివర్శిటీ నమ్మకం.

నా ఎగ్జామినర్సులో ఒకడు అమెరికన్. పేరు రోజ్ ఉడ్. రెండోవాడి పేరు హే ఉడ్. వీడు ఆస్ట్రేలియన్. వీళ్ళిద్దరిని మేఘనాథ్ ఆ మధ్య విదేశాలకి వెళ్ళినప్పుడు కలుసుకున్నాడు. వాళ్ళిద్దరికి పరిచయం ఉందని మేఘనాథ్‌గారికి తెలియదు. మా యూనివర్శిటి అధికారులు వాళ్ళిద్దరిని ఎగ్జామినర్సుగా ఉండమని కోరుతూ ఫలానా గజనీ థీసిస్ ప్రపంచంలో ఉన్న బెస్టు యూనివర్శిటీల థీసిస్‌ల స్టాండర్డులో ఉంటేనే పి. హెచ్. డి. ఇమ్మని లేకపోతే వద్దని వ్రాసింది.

వాళ్ళిద్దరు ఒప్పుకున్నారు ఎగ్జామినర్సుగా ఉండటానికి. రోజ్‌వుడ్ థీసిస్ అందిన నెలరోజుల్లో ఆ థీసిస్ ప్రపంచంలోని బెస్టు యూనివర్శిటీల్లో ఒకటైన తన యూనివర్శిటిలో పి. హెచ్. డి. తెచ్చుకునే థీసిస్‌ల స్టాండర్డులో ఉందని కనుక డిగ్రీ ఇవ్వొచ్చునని వ్రాసాడు. హేవుడ్ ఎన్నాళ్ళకి ఏమీ వ్రాయలేదు. దాంతో మేఘనాథ్‌గారు హేవుడ్‌కి 'శ్రీ



రోజ్‌వుడ్‌గారప్పుడే డిగ్రీ ఇవ్వొచ్చునని వ్రాసారు. ఈ థీసిస్ వాళ్ల యూనివర్శిటిలో ఆమోదించే థీసిస్‌ల స్టాండర్డుకు ఉందని వ్రాసారు మీరుకూడా త్వరలో అల్లానే వ్రాయాల్సింది' అని ఉత్తరం వ్రాసారు.

అసలు నిజానికి హేవుడ్ అంతవరకు పని తొందరలో నా థీసిస్ మాట మర్చిపోయాడు. కాని ఈ ఉత్తరంతో గుర్తుకు తెచ్చుకున్నాడు. ఆ ఉత్తరం అందిన సమయంలో హేవుడ్ దొరకి రోజ్‌వుడ్ దొరకి అంత సయోధ్యగాలేదు. అందుకని హేవుడ్ దొర తనకు దేవుడిచ్చిన అవకాశాన్ని వదులుకోదల్చుకోక 'ఇది రోజ్‌వుడ్‌గారి యూనివర్శిటిలో డిగ్రీలు వచ్చే థీసిస్‌ల లెవెల్‌లో ఉందని నేను ఒప్పుకుంటున్నాను. కాని మా యూనివర్శిటి లెవెల్‌కి రావాలంటే మాత్రం ఇంకా ఎక్కువ వర్కు చెయ్యాలి' అని వ్రాసాడు.

దాంతో తప్పనిసరిగా నేను మరి కొంచెం వర్కుచేసి తిరిగి సబ్మిట్ చేసాను ఈసారి హేవుడ్‌దొర 'కితంసారి అనవసరంగా నాకు రోజ్‌వుడ్ మీదున్న కోపాన్ని గజనిమీద చూపించాను.' అని వొచ్చుకుని థీసిస్ అందిన మర్నాడు డిగ్రీ ఇవ్వమని వ్రాసాడు అయితే రెండుసార్లు అతడు థీసిస్ చదవలేదన్నది వేరే విషయం. కాని ఈసారి రోజ్‌వుడ్ రిపోర్టు అన్యాయంగా వచ్చింది. 'హేవుడ్‌గారి సలహాప్రకారం థీసిస్‌ను లావుగా తయారు చేసి సబ్మిట్ చెసాడు గజని. లావుగా

ఉన్న థీసిస్‌లలో చెత్త చెదారం ఉంటే విషయం అందరికి తెలిసిందే. ఇటువంటి వాటికి ఆస్ట్రేలియాలో పి. హెచ్. డి. ఇవ్వొచ్చునుగాని మా దేశంలో ఎమ్మెస్సి కూడా ఇవ్వం' అని.

ఇప్పటికె మొత్తం నాదగ్గర ఓ డజను కాపీలు తయారయ్యాయి. అందుకని ఒక సంవత్సరంపాటు జాగ్రత్తగా ఆలోచించి మరీ పెద్దది, మరీ చిన్నది కాని థీసిస్ తయారు చేసాను. నేను చాలా తెలివైనవాణ్ణని సంతోషించాను. కాని ఈసారిద్దరు వుడ్డుదొరలు ఎవరి జాగ్రత్తలో వాళ్ళు ఉండి ఇద్దరు థీసిస్ రిజెక్టు చేసారు. ఈ కొత్తగా రిజెక్టయిన థీసిస్ కాపీలతో వెరసి మొత్తం పద్దెనిమిది కాపీలు నాదగ్గరకు చేరాయి. అవే మీ ఎదుటి సీటుకిందనున్న గ్రంథ రాజాలు ఇప్పుడు చెప్పిందేటి తిరిగొచ్చిన నా థీసిస్‌ల కథ' అంటూ ముగించాడు గజని.

'ఎందుకైనా మంచిది మీరు బ్రాసు—సారేడు. కథ చదవండి' అన్నాడు గోపాల్రావ్.

'లాభంలేదు చదివాను. బ్రాసు కథలో ఎగ్జామినర్సు రారు' అన్నాడు గజని.

'తిరిగొచ్చేటప్పుడీ జంక్షన్లో దిగుతామంటావురా అబ్బీ?' అని అడిగాడు — సిద్దయ్య.

'అనవసరం మావయ్యా!' అన్నాడు గోపన్న.

ఆపైన గజనీకి గోపాల్రావు థాంక్సు చెప్పాడు. సిద్దయ్య చచ్చి అతని కడుపున పుడతానని చెప్పాడు. గజని మొహమాటపడి వద్దన్నాడు

మూడవ మజిలి

మిగిలిన మూడుదిక్కులు అచ్చి రాలేదని ఉత్తరదిక్కుగా ప్రయాణంచేసి ఢిల్లీ చేరారు సిద్దయ్య అయన మేనల్లుడు గోపన్నాను. అక్కడ చుట్టాలింట్లో దిగారు. ఆ చుట్టానికి సెంట్రల్ గవర్నమెంటులో పెద్దుద్యోగం. ఆయనకి తెలియని కథా కమామీషులు లేవు. అయితే ఆయన్ది ప్రభుత్వోద్యోగం కనుక ఆ కథ అందరితో చెప్పడానికి వీల్లేదు. అందుకని చుట్టాలెవరైనా వస్తే 'మొన్న

పేపర్లో ఆ విషయం గురించి తర్వాత చదివి వారు గవి అసలు కథది. ఫలానా స్టేటు మెంటు ప్రెస్సు కిచ్చినప్పుడు ఫలానా మినిష్టరు తాగున్నాడు. ఫలానా సినిమా తార ఇల్లు పోలీసులు రెయిడు చేసి నప్పుడు గోడదూకి పారిపోయినది వో మాజీ హైకోర్టుజడ్జి.' ఇల్లా చెప్పు కుంటూ పోతాడు. వీళ్లు వెళ్లిందాది వారం కనుక ఇవన్నీ చెప్పాడు. సిద్ధయ్య కాసినిమాతారపేరు ఊరు తెలుసుకుందా మన్న సరదా ఉన్నా పరాయి పెద్దమనిషి, అందులోను తెలిసినవాడు ఏమను కుంటాడో అని భయపడి ఊరుకున్నాడు.

సోమవారం పొద్దున్నే గోపాల్రావ్ వీధిలో పడ్డాడు. అసలుద్దేశం ఆ ఊళ్లో తనకేమైన రిసెర్చి చేసే అవకాశం ఉందేమో విచారిద్దాం అని అయితే గోపా ల్రావ్‌కి కూడా యంగ్‌మాన్ అవడంచేత హృదయముంది. అది అందమైన అమ్మాయిల్ని చూస్తే గోపాల్రావ్‌మాట వినకుండా రెపరెప లాడుతుంది. ఢిల్లీలో అమ్మాయిల అలంకరణ గోపాల్రావ్ అనే యంగ్‌మాన్ మతిని పోగొట్టింది. అల్లా మతిపోయిన గోపా ల్రావ్ కళ్లని మీసాలు లేని అమ్మాయి పంజాబీ డ్రెస్సులో ఉండి ఆకర్షించింది. అతనాశ్చర్యపోయాడు. ఏ సౌతిండియన్ బ్యూటీయో ఆ డ్రెస్సులో అందం ఒలక బోస్తూ ఉండి ఉండాలని ఊహించాడు. అయినా వలకబోస్తున్నది అందం కనుక అది నేలపాలు కాకుండా కళ్లతో తాగేస్తూ వెంటబడ్డాడు. ఆ అమ్మాయి బస్సె క్కింది. గోపాల్రావు కూడా ఎక్కాడు. ఆ అమ్మాయి ఓ బజార్లో దిగింది. అతనూ దిగాడు. ఆ అమ్మాయి నడుస్తూ నడుస్తూ వో గవర్నమెంటాఫీసు దగ్గర మాయమైంది. ఆ అమ్మాయికోసం వెతుకుతున్న గోపాల్రావ్‌కు వో యువకుడు పొడుగాటి కాయితంతో సిగెరెట్టు వెలి గించుకోడం కనబడింది.

గోపాల్రావ్ ఆ వింతను చూస్తూ పంజాబి అమ్మాయి సంగతి మరిచిపోయాడు. కుతూహలం చంపుకోలేక ఆ యువకుడి దగ్గరకు నడిచి 'ఇదేమిటి సార్ ! కొత్త రకం సిగెరెట్టు లైటరా?' అని అడిగాడు.

'అవును దీన్ని అయిదేళ్లు శ్రమపడి

బ్రెయిన్ డ్రెయిన్

తయారు చేసాను. అయితే ఇది ఆఖరికి ఒక్కటంటే ఒక్కటి మాత్రమే సిగెరెట్టు వెలిగించుకోడానికి పనికొచ్చింది' _ అని జవాబిచ్చాడు ఆ యువకుడు.


'చాల ఎక్స్‌పెన్సివ్.'

'అవును దీనికోసం ప్రభుత్వం నెలకి ఒండొందలాభై చొప్పున అయిదేళ్లు తగలేసింది. అది చాలక దీనిమీద నేనో రెండువేలు తగలేసాను.'

'అయ్య బాబోయ్! అంత ఖరీదే!'

'మరేమిటనుకున్నావ్?'

'అందులో ఏముందండీ, మండే వజ్రాలా ?'



'కాదు నాప్రాణం. అది నా పి. హెచ్. డి. డిగ్రీ. అయితే బొత్తిగా ఇండి యన్ పోడంచేత సిగెరెట్టు వెలిగించు కోడానికి తప్ప పనికిరాలేదు.' అన్నాడా యువకుడు బాధపడుతు.

'మరీ మరీ అల్లా ఇండియన్ పి హెచ్.డి.ని చిన్నబుచ్చటం బాగా లేదు' అన్నాడు గోపాల్రావ్ బాధగా. అది అతని నమ్మకానికి గొడ్డలిపెట్టు.

'ఎవరూ కావాలని స్వంతడిగ్రీని అవ మానం చేసుకోరు. కాని తప్పలేదు. ఈ ఆఫీసు గుమ్మాని కవతలి వైపున్న రాతి ఫలకం చూస్తే నువ్వే ఒప్పుకుంటావు' అంటూ ఏదో వ్రాసి ఉన్న రాతి ఫలకాన్ని చూపించాడు.

గోపాల్రావ్ ... ... వెళ్లి ఇల్లా చదివాడు.

విదేశీ మారకం రేటు

1 అమెరికన్ కిలో గ్రాముకి	15 ఇండియన్ కిలో గ్రాములు
1 ఇంగ్లీష్ పౌండుకి	5 ఇండియన్ ,,
1 జర్మన్ కిలో గ్రాముకి	5 ,, ,,
1 ఫ్రెంచి ,,	3 ,, ,,
1* ఇతరదేశాల ,,	2 ,, ,,

* అరబ్బు ఆఫ్రికన్ దేశాలు మినహాయించి అంకెలుమాని బరువులో చెప్పండి.

గోపాల్రావ్ ఆశ్చర్యపోయాడు. ఒక దేశంలో కిలోగ్రాము తూగింది మరో దేశంలో మరోలా తూగుతుందా అని.(పాఠ కులు తొందరపడి కేకలు వేయొద్దు. గురుత్వాకర్షణలో ప్రదేశానికి ప్రదేశానికి తేడా ఉన్నా ఇంతలా ఉండదన్న విషయం గోపాల్రావ్‌కి తెలుసును) ఈ వింతగురించి ఆ యువకుడి నడుగుదామని వెళ్లిచూస్తే అతడు లేడు.

ఈ సందేహాలతో సతమౌతూ ఇంటికి చేరిన గోపన్నకి సిద్ధయ్యగారావ అవి తీర్చటానికి ఏవిధంగా ప్రయత్నించక 'చుట్టంగారొస్తే అన్నీ తెలుస్తాయి' అన్నాడు బద్ధకంగా. అందుకని ఆయన వచ్చాక ఆయనదగ్గరెత్తాలి విషయాన్ని. ఆయన వెంటనే ఏదోనంబరు డయల్‌చేసి ఫోన్లో అవతలివాళ్లకా కథంతా చెప్పాడు. ఫోనుమూతికి చెయ్యడ్డుపెట్టి గోపా ల్రావుని ఆ యువకుడి ఎత్తు, బరువు, రంగు, వయస్సు, పుట్టుమచ్చలు అడిగి అతనికి గుర్తున్నంతవరకు చెప్తే అవి ఫోనులో అవతలవాళ్లకి చెప్పి 'ఆఁ.ఆఁ రేపు మా ఆఫీసుకు ఫోనుచేసి చెప్తారా? బాగుంది అల్లాగే చేయండి' అంటూ చుట్టం ఫోను పెట్టేసాడు.

'అయితే ఆ కథ రేపు చెప్తారా?' అన్నాడు హతాశుడై గోపాల్రావ్.

'అక్కర్లేదు. ఇవాళ సగం చెప్తాను. వచ్చేరోజు మిగతా కథ చెప్తాను. ఇవాళ చెప్పే సగం కథపేరు'రాతిఫలకం కథ' అంటూ ... మొదలు పెట్టాడు.


8. రాశిఫలకం కథ

'నువ్వు చూసిన రాశిఫలకం గుమ్మం పక్కన గలిగిన ఆఫీసు గురుప్రభుత్వో ద్యోగుల ఎన్నికశాఖ వారి కార్యాలయం. వారు పెద్ద ఉద్యోగాలలోకి ప్రజల్ని తిన్నగాకూడా తీసుకుంటారు. అనుభవము లేని ముడి విద్యార్థులకిది ఓ కల్పవృక్షం. ఆ శాఖ వాళ్లకామధ్య అందరికి న్యాయం సమంగా చెయ్యాలన్న కోరిక కలిగింది. అయితే వాళ్లకి కాండిడేట్ల పరిశోధనా శక్తి కలిగి ఉండాల్సిన ఉద్యోగాల విష యంలో ఇబ్బంది వచ్చింది, ఎల్లా నిర్ణ యించటమా అని. ఆ కాండిడేట్లు కనుక పూర్వమే రిసెర్చిచేసి పేపర్లు అచ్చేసి ఉంటే అప్పుడు వాళ్లకి కావలసిన శక్తి ఉన్నట్టే అని నిర్ణయించుకున్నారు.

అయితే నిరుద్యోగసమస్య దండిగా ఉండటంచేత రిసెర్చి లాబుల్లో హెల్పర్ ఉద్యోగాలకికూడా పేపర్లు అచ్చేసిన కాండిడేట్లు రావటం మొదలుపెట్టారు. వచ్చిన అందరు అభ్యర్థులకి పేపర్లుంటె నిర్ణయించటం ఎల్లా. అందుకని పేపర్ల సంఖ్యనుబట్టి నిర్ణయం తీసుకోవాలనుకున్నారు. అది తెలిసిన తెలివైన ఘటాలు ఒకపేజి, అర్ధపేజి పేపర్లు వందలుకొద్ది అచ్చేసి ఉద్యో గాలకి దరఖాస్తు పెట్టడం మొదలు పెట్టారు: నువ్వు విశాఖపట్నంలో పూర్ణా మార్కెట్టులో దొండకాయలు వందలెక్కల్లో బేరమాడితే ఏం చేస్తుంది ఆ అమ్మి? చిన్నచిన్నవన్నీ వేస్తుంది. ఇక్కడా అంతే. అందుకనేగా భారత ప్రభుత్వం అన్ని క్రయ విక్రయాలు తూకంలో చెయ్యాలని అంటున్నారు. విశాఖపట్నం రేషన్‌షాపుల్లో శేర్లతో కొలిచి పోస్తున్నారంటే ఆ ఊళ్లో ప్రజల అమాయకత్వం, ప్రభుత్వం నిర్లక్ష్యం కారణం అనుకో, అది వేరే విషయం. ప్రభుత్వం శాసనాలు చేస్తుంది. అది అసలు జరపకపోతే మనతప్పు. అది సరేలే, అందుకని గురు ప్రభుత్వోద్యోగుల శాఖకి గూడా ఓ త్రాసు వచ్చింది. అది చూసి కొంతమంది అది న్యాయదేవత త్రాసనుకున్నారు! ఇవన్నీ నాకెల్లా తెలుసు అంటావేమో. వెయిట్సు ఎండ్ మెషర్సు డిపార్టుమెంటులో నాకు స్నేహితులున్నారు. ఈ డిపార్టుమెంటు మినిష్టర్ల పాలిటి వరం. నిజాయితీగల అయ్యేయస్సాఫీసర్లందరు మినిష్టర్ల కిబ్బందిగా తయారవుతున్నారు అల్లాంటి వాళ్లందర్ని ఎడ్మినిస్ట్రేషన్‌లోనుంచి తప్పించి ఈ డిపార్టు మెంటులో పారేస్తే సరి హాయి. రేపోమాపో అజిత్‌సింగ్ కూడా వస్తాడు, ఈ డిపార్టుమెంటుకి.

ఇంతకు ఏం చెప్తున్నాను! అది న్యాయదేవత త్రాసని కదూ! నిజానికది అల్లాంటిదే. అయితే ఇండియన్లు జీని యస్సులు. దేంట్లోనైన లూప్ హోల్సు కనిపెట్టడంలో నిపుణులు. 'అంకెలు బదులు బరువుల వాడకం వచ్చాక అందరు కిలోగ్రాములకొద్ది పేపర్లు వ్రాయటం మొదలు పెట్టారు. ఎల్లాంటే ఒకచోట అచ్చేసిన దాన్నే కొంచెం మార్చి మరో దాంట్లో అచ్చేసి, పైగా కొంచెం పెద్ద ప్రింటు మొద్దు కాగితం ఉన్న జర్నల్సులో అచ్చేయడం మొదలుపెట్టారు. న్యాయ దేవత త్రాసు దాంతో తప్పుగా తూగటం మొదలుపెట్టింది. ఇల్లాంటి రిపీటెడ్ పబ్లికేషన్లు ఇండియన్ జర్నల్సులోనే ఎక్కువగా జరుగుతున్నందువల్ల, ఇండి యన్ జర్నల్సులో పబ్లిష్ అయినా వాటి కెక్కువ విలువ నివ్వరాదని నిర్ణయించు కుంది ఆ శాఖ. అయితే ఇండియన్ జర్న ల్సులో కొన్ని మంచివి లేకపోలేదు, అవి కూడ జగన్నాథ రథచక్రాల కింద పడ్డాయి. పేపరు అచ్చయిన దేశంబట్టి విలువ ఇవ్వటానికిగాను ఆ మారకం రేటు తయారు చేసింది. అమెరికాలోనూ థర్డు రేటు జర్నల్సున్నాయి. వాటిల్లో పబ్లిష్ చేసినా లాభసాటిగా తయారైంది. కాని ఏమాత్రమైన యూనిఫారమ్‌గా వాడితే అన్యాయం తక్కువ జరుగుతుందని ఆ శాఖ నమ్మింది. ఆ శాఖ దాన్ని పుట్టించిన ప్రభుత్వంకంటే నయం. సెక్యులర్ స్టేటయిన మనదేశంలో రెలిజన్‌బట్టి మొగొగిమి లా వర్తిస్తుంది. ఇల్లా ఎన్నో చెప్పొచ్చు మన నాన్‌యూనిఫార్మిటికి. అన్నట్టు పొద్దుపోయింది రేపు పైకథ చెప్తాను' అని చుక్కం కబుర్లనుంచి లేచాడు.

(ఇంకా ఉంది)



'ప్రేమ గుడ్డిది'

'లవ్ ఇజ్ డివైన్' అంటారు పెద్దలు 'లవ్ ఇజ్ బ్లైండ్' అన్నారు మరికొందరు, ఈ రెండూ నిజమేనని మనం ఒప్పుకోక తప్పదు ప్రేమకు సారధి అంటూ యేదీ లేదు ఇదంతా ఎందుకని మీరడగొచ్చు

హీరో కృష్ణ భారతిని మనసారా ప్రేమించాడు ఆమెను తనదాన్ని చేసుకుందా మనుకున్నాడు అతని మనస్సులో, మాటలో ఆమే గోచరించింది తన ప్రియురాలికి పుట్టినరోజు వచ్చింది ఆ వేడుకలో కృష్ణ ముఖ్య అతిథిగా పిల్చాన్నాడు పియానోపై తన ప్రియురాలిని వర్ణిస్తూ ఒక కమ్మటి పాట పాడాడు

'ఓ హంస నడకదానా
అందాల కనులదానా
నావలపు తెలుపుకోనా
నీ మనసు తెలుసుకోనా
నీ పెదవిపై చిరునవ్వునై
కలకాలం వుండిపోనా' అంటూ

కృష్ణ పాడుతుంటే భారతి, గీతాంజలి పాటకు తగ్గట్టు అభినయించారు 'కట్'


సినిమా

అనడంతో ఎక్కడివాళ్లు అక్కడే నిలబడిపోయారు ఈ పాటను దాశరథి వ్రాసారు, చలపతిరావు పి బి శ్రీనివాస్‌చే పాడించారు ఈ ట్యూను తయారు చెయ్యడంలో చలపతిరావు విశేషప్రజ్ఞా ప్రాభవాలను ప్రదర్శించారు ఈ పాట 'అఖండుడు'లో మీరు వింటారు

పహిల్వాన్ కాంతారావు, హుస్సేన్లు నిర్మిస్తున్న 'అఖండుడు' చిత్రానికి వి రామచంద్రరావు నిర్దేశకత్వాన్ని, స్వామి ఛాయాగ్రహణ దర్శకత్వాన్ని, చలపతిరావు సంగీత సారధ్యాన్ని, కుమార్ కళా దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు ఈ చిత్రం పూర్ణా ద్వారా ఏప్రిల్‌లో విడుదలవుతుంది

'చంద్రుని చేరిన మానవుడు'

'ఇది మానవుడు పెట్టే తొలి అడుగు; కానీ మానవజాతికి యిది గర్వింపదగిన సువర్ణ అడుగు' అని.



'అలీబాబా నలభై దొంగలు'లో జయలలిత.

అమెరికా వీరులు చంద్రమండలంపై కాలు పెట్టినప్పుడు చెప్పిన దాన్ని వివరించే రీతిలో ఒక ఇంగ్లీషుపాట రికార్డు చెయ్యబడింది ఈపాటను పి బి. శ్రీనివాస్, ఎస్ జానకి పాడారు ఈ పాటను ఎప్పుడు యిది ప్రసిద్ధ హాలీవుడ్ గాయకులు పాడారా అనిపించింది


* * *

మద్రాసు గిండీలో వెలసివున్న 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ' జరిపిన [illegible] వుత్సవంలో శ్రీనివాస్, జానకిల గానకచ్చేరి జరిగింది

అప్పుడు 'అముదకురలోనే అరసన్' అనే బిరుదును శ్రీనివాస్‌కు, 'గానక్కురల్ అరసి' అనే బిరుదాన్ని జానకికి ఆ సంఘ కార్యకర్తలు ప్రసాదించారు. జానకి, శ్రీనివాస్‌లు వివిధ భాషల్లో, వివిధ రాగాల్లో పాటలు పాడి కొన్నివేల మంది సదస్యుల మన్ననలందుకున్నారు.

* * *

శారద, శోభన్‌బాబుకు ప్రేమించి



పద్మశ్రీ ఘంటసాల చలనచిత్ర జీవిత రజతోత్సవంలో ఎన్. టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు.
(ఫోటో : సాయినాథ్, హైదరాబాదు)



"లక్ష్మీకటాక్షం"లో
యన్. టి. రామారావు.

పెండ్లి చేసుకుంది; తన భర్త 'మంచివాడు, పరోపకార పరాయణుడు' అని అందరిచే అనిపించుకోవాలని ఆశపడింది. కానీ భగవంతుడు ఆమె మొర ఆలకించ లేదు; ఆలకించలేదు సరికదా యెదురు దెబ్బ కొట్టాడు. శోభన్‌బాబును 'దుర్మార్గుడు, సంఘ విద్రోహి' అని అందరూ దుయ్యబట్టారు. శారదమనస్సు చిన్నబోయింది, హృదయం ఆవేదనతో నిండింది; బ్రతుకుపై ఆశపోయింది.

'ఇదేలా ఓ౦యా నెల రాజా
కనులలోన కరుగుబాధ
కాంచలేవా' అంటూ వాపోయింది.

'కట్' అన్నారు దర్శకుడు సుబ్రహ్మణ్యం. ఈ హృద్యంగమమయిన సన్నివేశం ఉషశ్రీ 'పసిడిమనసులు' చిత్రంలో కనిపిస్తుంది. పైపాటను ఉషశ్రీ వ్రాయగ, సుశీలచే అశ్వద్ధామ పాడించరు. ఈ చిత్రానికి కన్నప్ప కెమెరాను కదిపిస్తున్నారు.

'పసిడి మనసులు' షూటింగు దాదాపు పూర్తయింది. ఉషశ్రీ వ్రాసిన కథకు, ఆరుద్ర మాటలను సమకూర్చారు. పి. చిన్నప్పరెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను శోభన్‌బాబు, శారద; గుమ్మడి, రాజబాబు, చంద్రమోహన్, రామ్మోహన్, ఏడిద నాగేశ్వరరావు, కె వి చలం, కె కె శర్మ, విజయలలిత, మీనాకుమారి, పుష్పకుమారి, మాలతి, పద్మాంజలి, పెరుమాళ్ళు పోషిస్తున్నారు.

ఆటలో అకట్టుకున్న మగువ

ఒక పెద్ద ఎస్టేటుకు స్వంతదారుడు సత్యనారాయణ. అతనివద్ద మేనేజరు గిరి చేస్తుంటాడు ప్రభాకరరెడ్డి; ఆటపాటల్లో ఆరితేరిన జాణ విజయలలిత ప్రభాకరరెడ్డిని తనవలపు బాణాలతో అకట్టుకోవాలనుకుంది. అందుకే అందంగా ముస్తాబయింది; ప్రభాకరరెడ్డిని సమీపించింది. అతన్ని సూటిగా చూచింది. తనదగ్గరికి రప్పించుకుంది.

ఆమె ఆటపాటలకు ప్రభాకరరెడ్డి ముగ్ధుడయ్యాడు. ఆమె అందించిన మధువును గ్రోలాడు. ఆమె అందాన్ని తనలో యిముడ్చుకున్నాడు 'కట్' అన్నారు దర్శకుడు కుటుంబరావు. 'ఓకే' అన్నారు కెమరామెన్ లాల్. ఈ రసవత్తరమయిన దృశ్యం రవిచిత్ర 'పగ సాధిస్తా' చిత్రంలో కనిపిస్తుంది.

వై. వి. రావ్ నిర్మించే ఈ క్రైమ్ థ్రిల్లర్‌కు అప్పలాచార్య మాటలను, సత్యం మ్యూజిక్‌ను, కుటుంబరావు దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. పూర్ణా పిక్చర్స్ విడుదలచేసే ఈ చిత్రంలోని ముఖ్య భూమికలను విజయనిర్మల, కృష్ణ, రాజబాబు, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, సంధ్యారాణి, విజయలలిత, అనిత, ఛాయాదేవి, విజయభాను ధరిస్తున్నారు.

'కుటుంబ నియంత్రణను ఆచరించని ఘనుడు'

అల్లు రామలింగయ్య అరుగుమీద కూర్చుని న్యూస్‌పేపరు తిరిగేస్తుంటాడు. రాధాకుమారి యింట్లోనుంచి కేకలు వేస్తుంది.


రాధాకుమారి: ఏమండోయ్ మిమ్మల్నే బొట్టుపెట్టి పిలిస్తేనేగాని భోజనానికి రారా ఏమిటి. ఏమిటంత యిదిగా చదువుతున్నారు.

అల్లు రామలింగయ్య: కుటుంబ నియంత్రణ.

రాధాకుమారి: అది చదవవలసిన నన్ను



చలనచిత్ర జీవిత రజతోత్సవ సందర్భంలో పద్మశ్రీ ఘంటసాలకు వహీదా రెహమాన్ వీణ బహూకరిస్తున్న దృశ్యం.
(ఫోటో: సాయిప్రసాద్, హైదరాబాదు)



"జైజవాన్"లో నాగేశ్వరరావు గుమ్మడి.



ఉత్తమచిత్ర వారిచిత్రం లో లిపాట రికార్డింగ్ సందర్భంలో నిర్మాత కోగంటి కుటుంబరావు, శ్రీ దుక్కిపాటి మధుసూదనరావుగారు, శ్రీ ఎ. వి. సుబ్బారావుగారు, డైరక్టర్ శ్రీ ప్రత్యగాత్మగారు

సినిమా డైరీ

- ఎస్. ఆర్. పిక్చర్స్ "లక్ష్మీ కటాక్షం" చిత్రం జయలక్ష్మి పిక్చర్స్ ద్వారా ఫిబ్రవరి 12 న విడుదలైంది.
- భవానీ ఫిలింస్ నిర్మిస్తున్న సాంఘికానికి "మాయని మమత" అనే పేరును ఖాయం చేశారు. కమలాకర కామేశ్వరరావు దర్శకుడు.
- ఉమశ్రీ "పసిడి మనసులు" చిత్రంలో "గుమ్మడి హౌస్ సెట్టు"లో వర్కు ఎనిమిది రోజులు సాగింది. సుబ్రహ్మణ్యం దర్శకుడు.
- వాణిశ్రీ ద్విపాత్రాభినయం చేస్తున్న జెమినీ మణిగారు నిర్మిస్తున్న టెక్నికలర్ తెలుగుచిత్రం యొక్క అవుట్‌డోర్ షూటింగ్ మైసూర్‌లో జరిగింది. శ్రీ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎస్. ఆర్. పుట్టన్న దర్శకుడు.
- కె. బి. ఆర్. ప్రొడక్షన్స్‌వారి జానపదం షూటింగు గతవారంలో వాహినీలో మూడు రోజులు జరిగింది. శ్రీ రామారావు పాల్గొన్నారు. బి. విఠలాచార్య దర్శకుడు.

సినిమా

యంలో పడకటింటి ముచ్చట్లు చదివి కొంప ముంచారు

రామలింగయ్య లేదే కొంప నింపాను.

రాధాకుమారి చాల్లెండి పెద్ద ఘన కార్యం చేసినట్టు మురిసిపోతున్నారు

రామలింగయ్య ఏమే ఏం? నేను గొప్ప వాణ్ణే ఎదురింటి ఏకాంబరాన్ని పక్కింటి పర్వతాలుని, వెనుకింటి వరహాల తారలను చూశావా? మరి నాకు 11 పిల్లలేగా

రాధాకుమారి పదేళ్లండి మీకింకా తెలీదేమో? నా కిప్పుడు మూడో నెల (పొట్ట నొక్కుకుంటూ దగ్గరకు వస్తుంది)

రామలింగయ్య ఇదుగో చెయ్యి తియ్యి అట్లా చూడకు

ఆ చూపులే ఇలా నెంబర్లను ఒకటి నుంచి పన్నెండు వరకు పెంచాయి (పిల్లలు ఏడుస్తారు)

రాధాకుమారి ఏమర్రా దిక్కుమాలిన పిల్లలు ఆ పదకొండో నెంబరు అలా ఏడుస్తుంటే ఎవరూ సముదాయించరేం ఒరే 1, 4, 7 కాస్త ఆగోల ఆపండ్రా. అబ్బబ్బ! ఎక్కడ చచ్చార్రా

రామలింగయ్య వాళ్లనెందుకు తిడతావే దేవుడు బుద్ధిలేకనా నన్ను ఎలిమెంటరీ టీచర్ని చేశాడు బళ్లోకన్నా మనింట్లో ఏదో ఒక మోతాదు ఎక్కువ, అంతే (అని ముగించాడో లేదో కాదర్ బేబిరాణిని తీసుకొచ్చాడు) 'పంతులోరు' అంటాడు 'కట్' అన్నారు దర్శకుడు రామచంద్రరావు ఈ హాస్యఘట్టాన్ని నటి వాసంతి నిర్మిస్తున్న 'భలే పాప'లో చూడొచ్చు

శ్రీ కల్పనాలయ నిర్మించే 'భలే పాప'కు ఆరుద్ర మాటలను, ఎ. వి. ఎం. సందర్శనం సంగీతాన్ని, స్వామి ఛాయను, కుమార్ కళను నిర్వహిస్తున్నారు ముఖ్య పాత్రలను కె. ఆర్. విజయ, ఎస్వీ రంగారావు, హరనాథ్, పద్మనాభం, జ్యోతిలక్ష్మి, విజయలలిత, బేబిరాణి, కె. వి. చలం, ప్రసాద్ మరియు రేలంగి, కొండలరావులు ధరిస్తున్నారు, శ్రీ ఫిలింస్ విడుదల చెయ్యనున్న ఈ చిత్రానికి రామచంద్రరావు నిర్దేశకుడు.

★ STAR QUIZ

రు. 3,000 గెలుపొందండి

OFFICIAL ENTRY FORM OF STAR QUIZ No. 1

Address: STAR QUIZ, Opp Hotel Sudha (2nd Floor), Chikkadpalli, Hyderabad-20 (A.P.)

ముగింపు తేదీ : 25—2—1970

నిబంధనలు :— 1 ఆధారముల సహాయముతో మీకు తప్పు అని తోచిన పదమును సిరాతో కొట్టివేయండి. 2 మీరు పంపదలచిన కూపనులను × మార్కుతో కొట్టివేయండి. 3. ఒకే పేపరుమీద ఎన్ని కూపనులైనా పంపవచ్చును. 4 ఎంట్రీ రుసుము M O. / I.P.O. / Cash Receipt ద్వారా పంపవచ్చును. రశీదులు కూపనుకు జతపరచి పంపవలెను. అట్లు జతపరచని ఎంట్రీలు పోటీకి అంగీకరించబడవు. 5 పోస్టల్ ఆర్డరు క్రాస్ చేయకూడదు. అది "STAR QUIZ' No 1, Hyderadad-20 వారికి చెల్లునట్లు వుండవలెను. 6. విజేతల లిస్టు, కీ సొల్యూషన్ కావలసినవారు 20 పైసల స్టాంపులు పంపి పొందవచ్చును 7. తెల్ల కాగితముపై పదములు వరుస క్రమములో వ్రాసి పంపినను అంగీకరించబడును. 8 ప్రతి మూడు కూపనులకు 2-50 మాత్రమే 9 విజేతల పేర్లు ముగింపు తేదీనుండి వారం రోజులలోగా ఆంధ్రప్రభ దినపత్రికలో ప్రకటించబడును. 10 క్రమము తప్పక పాల్గొని గెలుపొందండి.

1	Re 1		2	Re 1		3	Re 1	
1	శీలము	ధనము	1	శీలము	ధనము	1	శీలము	ధనము
2	చింత	వంత	2	చింత	వంత	2	చింత	వంత
3	సొమ్ములు	లజ్జ	3	సొమ్ములు	లజ్జ	3	సొమ్ములు	లజ్జ
4	తపము	యశము	4	తపము	యశము	4	తపము	యశము
5	శస్త్రము	శాస్త్రము	5	శస్త్రము	శాస్త్రము	5	శస్త్రము	శాస్త్రము
6	నయము	వినయము	6	నయము	వినయము	6	నయము	వినయము
7	స్వార్థము	మదము	7	స్వార్థము	మదము	7	స్వార్థము	మదము
8	స్వరాజ్యము	స్వారాజ్యము	8	స్వరాజ్యము	స్వారాజ్యము	8	స్వరాజ్యము	స్వారాజ్యము
9	మంత్రము	తంత్రము	9	మంత్రము	తంత్రము	9	మంత్రము	తంత్రము
10	సాంఘిక	రాజకీయ	10	సాంఘిక	రాజకీయ	10	సాంఘిక	రాజకీయ

మూడు కూపనులకు 2.50 మాత్రమే

పేరు (block letters) ————————————

చిరునామా ————————————

————————————

1

ఈ క్విజ్ యొక్క నిబంధనలకు కట్టుబడినై పోటీ నిర్వాహకుల తుది నిర్ణయమును కట్టుబద్ధముగా అంగీకరించుచు ఈ పోటీలో పాల్గొనుచున్నాను. M. O./I. P. O/ Cash Receipt జతపరచుచున్నాను.

దాని నెంబరు ....

* మొదటి బహుమతి :

Rs. 1,500/-

* రెండవ బహుమతి ఒక తప్పుకు

Rs. 1,000/-

* మూడవ బహుమతి : రెండు తప్పులకు

Rs. 500/-

ఆధారములు

1. గౌరవమునిచ్చునది శీలము/ధనము
2. మానవుని కృంగదీయునది చింత/వంత
3. స్త్రీలకందము నిచ్చునది సొమ్ములు/లజ్జ
4. కష్టసాధ్యమైనది తపము/యశము
5. ఆపదలనుండి కాపాడునది శస్త్రము/శాస్త్రము
6. కార్యము సాధించుటకు నయము/వినయము అవసరం
7. ధనము స్వార్థమును/మదమును పెంపొందించును
8. సుఖము నిచ్చునది స్వరాజ్యము/స్వారాజ్యము
9. రాజులచే రక్షింపదగినవి మంత్రము/తంత్రము
10 నేటి విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి సాంఘిక/రాజకీయ పరిస్థితులు ఆటంకములు

ఏజెంట్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ అంతట ప్రతినిధులు లేని చోటలో ఏజెంట్లు కావలెను

KIRON



“భలే పాప”లో బేబీరాణి, రేలంగి.

టి. ఎస్. ఆర్. కో—డైరెక్టరు.

* * *

సినిమా

జమున నాగేశ్వరరావులు నాయకీ నాయకులుగా నటిస్తే ప్రేక్షకులు ఆ చిత్రాన్ని విశేషంగా అభిమానిస్తారు. వెండితెరపై అక్కినేని, వాణిశ్రీ జంటగా నటించిన చిత్రాలన్నీ ప్రజాదరణ పొంది వున్నాయి. కన్నులపండువయిన జంటగా ప్రజలు పై యిద్దర్నీ నిర్ణయించారు. ప్రేక్షకుల అభిరుచిని తీర్చడానికి ఉత్తమ చిత్ర ముందంజ వేసింది. నాగేశ్వరరావు, జమునలకు నాయక, నాయకీ భూమికల



‘అఖండుడు’లో భారతి.

నిచ్చింది. కె. ప్రత్యగాత్మ దర్శకత్వంలో ఒక షెడ్యూలు షూటింగును కూడా ఉత్తమచిత్ర పూర్తిచేసింది. ఈ సంస్థ అధినేత కోగంటి కుటుంబరావు ఒకప్పుడు జర్నలిజంలో దిట్ట. ఆయనకు మంచి చిత్రాలను నిర్మించాలనే ఉద్దేశం కలిగింది. తన మనస్సులో ఎలాంటి చిత్రాన్ని, ఎలాంటి దర్శకుడ్ని, ఎలాంటి తారాగణాన్ని వూహించుకున్నారో, అలాగే జరగడం కూడా అదృష్టమే.

ఉత్తమచిత్ర నిర్మిస్తున్న పాంఫీకానికి ప్రముఖ దర్శకుడు ప్రత్యగాత్మ కుమారుడు శ్రీనివాసరావు కథను, ఆచార్య ఆత్రేయ మాటలను వ్రాశారు. శ్రీ ఫిలింస్ విడుదలచేస్తే యీ చిత్రానికి రామకృష్ణారావు ఛాయను, పెండ్యాల సంగీతాన్ని, జి. వి. సుబ్బారావు శిల్పాన్ని,



“మా నాన్న నిర్దోషి”లో శశి, శ్రీదేవి.

మీకు తెలుసా?

టి. ఆర్. రాజకుమారి నాయికగా నటించిన మొదటి చిత్రం 'కచ దేవయాని'. ఈమె నటించిన కడపటి చిత్రం 'పెరియయిడత్తుపెణ్'.

నటి భారతికి ఈతరాదు కాని సినిమాల్లో ఈదవలసి వచ్చినప్పుడు బెల్టు నుపయోగించి చాలా ధైర్యంగా నటిస్తుంది.


హాలివుడ్ నటుడు రిచర్డ్ బర్టన్ మూడు మాసాలకు ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో 'లిటరేచర్' ప్రొఫెసర్‌గా పనిచెయ్యడానికి అంగీకరించారట.

నటి మాలాసిన్హా ఎక్కడకి వెళ్ళినా, ఆమె భర్త ప్రక్కనే వుంటారట; అలాగే తన భర్తను ఆమెకూడా ఒక్కక్షణమయినా విడచి వుండలేదట!

శ్రీహరిరావు కూర్పును, వాసు సహకార దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. కె. ప్రత్యగాత్మ నిర్దేశకత్వంలో నిర్మిత మయ్యే ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను నాగేశ్వరరావు, జమున, జగ్గయ్య, పద్మనాభం, రామకృష్ణ, చంద్రమోహన్, రమణారెడ్డి, గీతాంజలి, సూర్యకాంతంగార్లు పోషిస్తున్నారు.

'దసరా బుల్లోడు'

ఆంధ్రదేశంలో 'దసరా బుల్లోడు' అంటే తెలియని వారంటూ వుండరనుకుంటా. ఆంధ్రులకు అభిమాన పాత్రుడయిన 'దసరాబుల్లోడు' వెండి తెరపై కనిపించే అదృష్టాన్ని పొందగలిగడు. 'అదృష్టవంతులు' చిత్రాన్ని నిర్మించిన శ్రీ వి. బి రాజేంద్రప్రసాద్ జగపతి ఆర్టు పిక్చర్స్ బ్యానర్ లో 'దసరా బుల్లోడు' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి నాల్గవవారంలో షూటింగు ప్రారంభం కానున్న 'దసరాబుల్లోడు' చిత్రంలో టైటిల్ పాత్రను (26 సంవత్సరాల యువకుడు) శ్రీ అక్కినేనిధరిస్తారు. ఇతర ముఖ్య భూమికల్లో





సినిమా

ఎస్వీ. రంగారావు, గుమ్మడి, నాగభూషణం, పద్మనాభం జయలలిత, చంద్రకళ, అంజలీదేవి, సూర్యకాంతంగార్లు కవి పిస్తారు. ఈ చిత్రానికి ఆత్రేయ రచనను, మహదేవన్ సంగీతాన్ని, వెంకటరత్నం కెమెరాను, జి. వి. సుబ్బారావు శిల్పాన్ని నిర్వహిస్తారు.

* * *

'విందుమనసులు' చిత్రం దర్శకుడు ఎస్. డి. లాల్‌కు మంచిపేరు తెచ్చిపెట్టింది. 'నేనే మొనగాణ్ణి' చిత్రం లాల్ ధైర్యాన్ని చాటి చెప్పింది. ఇప్పుడు 'స్వర్గానికి నిచ్చెనలు' చిత్రం నిర్మిస్తున్నాడు. ఈ చిత్రానికి శ్రీ కె.కె. శర్మ (కాగడా) సంభాషణలని రాశారు. మొదటి వారంలో సెట్సుకు వెళ్లనున్న ఈ యువ ప్రయోజనాత్మక చిత్రానికి ఫిలిప్స్ సంగీతాన్ని, బాబు ఛాయా గ్రహణాన్ని చేపట్టారు. ఈ చిత్రంలో నటించే వారంతా వెండితెరకు కొత్తవారే.

సంఘ శ్రేయస్సుని కాంక్షించే ఇతివృత్తం

ఎందరో త్యాగమూర్తుల కృషి ఫలితంగా వచ్చిన మనదేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకునే బరువు, బాధ్యత భారతీయ పౌరులందరిపైనా వుంది. ఈ బాధ్యతను గుర్తించిన వాళ్లే నిజమయిన దేశభక్తులు. 'దేశం ఏమయితే మనకేం, మన పొట్టలు నిండితే చాలు, మన ఇనప్పెట్టెలు నిండితే చాలు' అని భావించే స్వార్థపరులు వుంటే మనదేశం గతి ఏమవుతుంది? ఆపత్సమయంలో, త్యాగబుద్ధిని ప్రదర్శించేవాడే దేశభక్తుడు. మనపై చైనా పాకిస్తాన్‌లు దురాక్రమణలు జరిపాయి. ఆ సమయంలో మన దేశాన్ని విరోధుల బారినుండి కాపాడిన వీర జవాన్లు కోకొల్లలు. వారిలో ఒకడే అన్నపూర్ణా పిక్చర్స్ 'జై జవాన్' కథానాయకుడు. నానాటికీ దిగజారిపోతున్న సంఘంలో మంచిని స్థాపించాలనే వుద్దేశ్యం మనలో కొంతమందికయినా కలిగితే మన సంఘాన్ని, జాతిని, దేశాన్ని ఎవ్వరూ, ఎప్పుడూ, ఏమీ చెయ్యలేరు. సాంఘిక శ్రేయస్సును ఆకాంక్షించే ఇతివృత్తంకల 'జై జవాన్' చిత్రానికి యద్దనపూడి సులోచనారాణి కథ వ్రాసారు. మాటలను డి. వి. నరసరాజు సమకూర్చారు. సంగీతాన్ని రాజేశ్వరరావు, శిల్పాన్ని జి. వి. సుబ్బారావు, ఛాయాగ్రహణాన్ని సెల్వరాజ్ నిర్వహించిన ఈ యువ ప్రయోజనాత్మక చిత్రానికి శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు నిర్మాత మాత్రమేగాక, స్క్రీన్‌ప్లేను కూడా తీర్చిదిద్దారు; డి. యోగానంద్ దర్శకత్వంలో తయారయిన ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను నాగేశ్వరరావు, గుమ్మడి, నాగభూషణం, పద్మనాభం, కృష్ణంరాజు, భానుప్రకాష్, అల్లు రామలింగయ్య, భారతి, చంద్రకళ, సూర్యకాంతం, జి. వరలక్ష్మి, లిక్ష్మీ ధరించారు. ఈ చిత్రానికి నవయుగా పంపిణీదారులు.


'పెళ్లి సంబంధం'లో విజయనిర్మల, వాణిశ్రీ

—శ్రీనివాస్

అ పి - య పి...

కవిసామ్రాట్ విశ్వనాథవారికి భారతప్రభుత్వం పద్మభూషణ బిరుదాలంకృతులను గావించిన సందర్భాన్ని పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ సంస్థ ఘనంగా సన్మానించింది. జనవరి 31వ తేదీన శనివారం సాయంత్రం 6—00 గంటలకు సంస్థ ఆవరణలో కపిల కాశీపతిగారి అధ్యక్షతన జరిగిన సన్మాన సమావేశంలో పద్మభూషణ్ నాయిడుపూడి వెంకటరంగయ్య, శివశంకరస్వామి, గురజాడ రాఘవశర్మ, డా. సి. నారాయణరెడ్డి, దాశరథి, ఉత్పల సత్యనారాయణ, గుంటూరు శేషేంద్ర శర్మ, నాయని కృష్ణకుమారి, పూటుకూరి లక్ష్మీకాంతమ్మ గారలు ప్రసంగించారు.

సంస్థ తరఫున శ్రీ రావుగారు సన్మానపత్రం సమర్పించారు. దుశ్శాలువలు బహూకరించారు.

పద్మభూషణ్ విశ్వనాథసత్యనారాయణగారు ఉచితరీతిని ప్రసంగించారు.

ప్రముఖ రచయితలు, కవులు, పండితులు హాజరైన సమావేశం, అల్పాహారవిందు తర్వాత, శ్రీకృష్ణమూర్తి వందన సమర్పణతో ముగిసింది. (ఓ. వి.)

* * *

సంగీత శిరోమణి, తంజావూరు, కూచిపూడి నాట్య ప్రవీణులు అయిన శ్రీ ఎం. వి. నరసింహాచార్యుల యాజమాన్యమున, శ్రీమతి అద్దంకి సుందరమ్మగారిచే నిర్వహింపబడుతున్న 'భరత విద్యాలయ' కళాసంస్థ మద్రాసులో పెద్దల ప్రశంసలను అందు కుంటున్నది.

క్రిందటి సంవత్సరం కూచిపూడి నాట్యశాఖ ప్రారంభోత్సవం కళామూర్తి శ్రీ వి. వి. రాజమన్నార్‌గారు జరపడం, పద్మశ్రీ నాగయ్య అధ్యక్షత వహించడం కళాభిలాషులకు విదితమే.

ఈ కళాసంస్థ విశేషాలను విని, ప్రఖ్యాత చిత్ర శిల్ప కళాకారులు శ్రీ టి. వి. ఎస్. శర్మగారు 25 జనవరినాడు 'భరతవిద్యాలయ' సంస్థ చిహ్నాన్ని కళాత్మకంగా రూపొందించి, సంస్థ దర్శకులైన శ్రీ నరసింహాచార్యులకు బహూకరించారు.

ఈ సందర్భమున శ్రీ శర్మ దంపతులను విద్యాలయంవారు చందన తాంబూలాది శాలువలచే సత్కరించారు.

సంస్థ నిర్వాహకులైన శ్రీమతి అద్దంకి సుందరమ్మగారు స్వాగతం పలికారు.

నాట్యాచార్యులు శ్రీ పసుమర్తి కృష్ణమూర్తి కళను గూర్చి ముచ్చటించారు.

శ్రీమతి వసంతా నరసింహాచార్యులు, చిరంజీవి శివాని నాట్య ప్రదర్శనం గావించారు. (ఓ. వి.)

* * *

"నా పేరుతో ఉన్న సంఘాలు నాపట్లకన్నా, యితరులపట్ల ఎక్కువ అభిమానం చూపాలి. నేడు యిక్కడ నాపట్ల చూపిన గౌరవాభిమానాలు నా సోదరుడు పద్మశ్రీ ఎన్. టి. రామారావు పట్ల చూపాలి. అలా చేయనప్పుడు నన్ను అవమానించినట్లుగా భావిస్తాను" అని నటసామ్రాట్ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఫిబ్రవరి 2న కృష్ణాజిల్లా ఉయ్యూరు శ్రీలక్ష్మీ టాకీసులో జరిగిన సభలో చెప్పారు.

శ్రీ లలితకళాసమితి (ఉయ్యూరు) ఏర్పాటు చేసిన ఈ సభకు ప్రముఖ జర్నలిస్టు శ్రీ విడియాల చంద్రశేఖరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ అక్కినేని తమ ప్రసంగంలో:

"ఇంతకాలము అభిమానుల ఆశీస్సులతో పెరిగానేగాని, అభిమాన సంఘాలవల్ల పెరగలేదు నేను. ఈ అభిమాన సంఘాలు ఒకరిపట్ల అభిమానం, మరొకరిపట్ల దురభిమానంతో వ్యవహరించటం కళకు, కళాకారులకు కళంకం ఆపాదించటమే. నా పేరుతో ఏర్పడిన సాంస్కృతిక సంఘాలు, కళాసమితులు— కళలను, కళాకారులను తీర్చిదిద్దేటట్లగాను, కళాకారులను ఆహ్వానించి, గౌరవించి ఉత్తమ నాటకాల ప్రదర్శనలతోపాటు, ఉత్తమకళాకారులుగా తయారు చేసేందుకు కృషి చేయాలి. ఈ పని చేసే సంఘాలకు నసివేలరూపాయల ఆర్థికసహాయం చేయగలనని" హర్షధ్వానాలమధ్య శ్రీ అక్కినేని హామీయిచ్చారు,

ఉయ్యూరు లలితకళాసమితి పక్షాన శ్రీసుబ్బరామశాస్త్రి, సన్మానపత్రం, లక్ష్మీటాకీసువారు నూతన వస్త్రాలు శ్రీ అక్కినేనికి సమర్పించారు.

సభాధ్యక్షులు శ్రీ విడియాల చంద్రశేఖరరావు మాట్లాడుతూ "కళారంగంలో నవరసాలను వేరు వేరుగా నటించే నటులున్నారు. కాని ఒకే చిత్రంలో ఒకే పాత్రద్వారా విభిన్న సంఘటనలో, సంఘర్షణలో నవరసాలను ఒక్కసారిగా నటించిన మహానటుడు అక్కినేని ఒక్కరేనని, కళారంగానికి ఆయన కీర్తి ఆరనిజ్యోతి లాంటిదని, రసానుభూతిని కల్పించి రసజ్ఞలోకంలో అన్ని విధముల ఆనందింపజేసే నటుడు అక్కినేని అని అందరూ గుర్తించారని" అన్నారు.

శ్రీ శివరావుమన్నె వందన సమర్పణ చేశారు. సామ్రాజ్యంలో మోటారువర్కర్సు, కంకిపాడులో ఎ. ఎస్. ఆర్. సాంస్కృతిక సంఘాలు, అక్కినేనిని సన్మానించారు. —పిడుగు రామలింగయ్య ●

బెర్ట్రాండ్ రస్సెల్

(8 వ పేజీ తరువాయి)

మానాన్ని, మత సిద్ధాంతాలవల్ల ఏర్పడే అన్యాయాలనీ ఎదిరించటం, అడుగంటిన వారి తరఫున ప్రచారం—ఇవిటిలో బెర్ట్రాండ్ రస్సెల్ చేసిన సేవ అనర్ఘనీయం. (ఇదంతా గత ఏభయి, అరవయి ఏళ్ళలో పాశ్చాత్య దేశాలలో అతను చేసినది: అంటే, ఆధునిక పరిణామాలు ఆ దేశాలలోకూడా ఆంత సంచలనం కలిగించాయన్నమాట. ఎన్నోవిధాల వెనుకబడిఉన్న మన దేశంవారికి రస్సెల్ చెప్పేవి ఎన్నో, ఎన్నోవిధాల వర్తిస్తాయని భావించినా తప్పులేదు. బ్రిటిషు పరిపాలనద్వారా రస్సెల్ వంటివారి రచనలని చదవగలిగే అవకాశం భారతీయులకి కలగటం ఎంతో అదృష్టం — సామ్రాజ్యవాదాన్ని ఆవేశంతో ఖండించేవారు అసలయిన బ్రిటిష్‌వ్యక్తి బెర్ట్రాండ్ రస్సెల్ తీవ్ర దేశాభిమానం గురించి రాసినదానిని చదవటం అవసరం!)

'సిటిజన్‌కి విశ్వ మానవప్రేమ అంటే అవజ్ఞ; ప్రపంచంలో నేను కోరే వాటన్నిటినీ నడిపించేశక్తి అదేనని నేను అనుకుంటాను,' అని బెర్ట్రాండ్ రస్సెల్ ఒకచోట అన్నాడు. అతను ఎప్పుడూ విశ్వమానవ ప్రేమకోసమే బతికాడు. అతని జీవితంయొక్క అవశేషం అతని మాటలలోనేకాక అతను సాధించిన వాటిలో ఎన్నిటిలోనో ఎన్నోవిధాల జీవిస్తుంది. (ఓ. వి.) ●



కవిసామ్రాట్ విశ్వనాథ వారికి పద్మభూషణ్ బిరుదుప్రదాన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ సంస్థవారు జరిపిన సన్మానసభలో శ్రీ దాశరథి ప్రసంగిస్తున్న దృశ్యం

పుస్తకాలు

సాహిత్య ప్రయోజనం (వ్యాసావళి)

ప్రచురణ: విశాలాంధ్ర పబ్లిషింగ్ హవుస్, ఏలూరురోడ్డు, విజయవాడ—2.

రచన: శ్రీ కొడవటిగంటి కుటుంబరావు.

వెల: రు. 3—50.

"కొడవటిగంటి కుటుంబరావుగారికి 1969 అక్టోబరుతో అరవయ్యేండ్లు" నిండిన సందర్భంలో ఆయన వ్రాసిన వ్యాసాలలో కొన్నింటిని ఈ పుస్తకంగా విశాలాంధ్ర ప్రచురణాలయం ప్రచురించింది కుటుంబరావుగారు అప్పుడప్పుడు వ్రాసిన వ్యాసాలు ఇవి. ఈ 32 వ్యాసాలలో ఎక్కువభాగం, సాహిత్యం గురించి. విశేషించి అభ్యుదయ సాహిత్యం గురించి రచయిత అభిప్రాయాలను పరిచయం చేస్తవి

"అభ్యుదయ సాహిత్యం ఒక ప్రబలమైన సామాజిక శక్తి." "ప్రతితరం వాళ్ళు తమకు కావలసిన సాహిత్యాన్ని తాము సృష్టించుకోవాలి"—ఇవి కుటుంబరావుగారి అభిప్రాయాలు. పరిచయం 13వ పుటలో "కుటుంబరావు గారి భాష పచ్చి వ్యావహారికమని" శ్రీరాచమల్లు రామ చంద్రారెడ్డిగారు వ్రాశారు పచ్చి వ్యావహారికమనే మాట అంత సరసంగా లేదేమో ననిపించింది. పచ్చి రక్తం, పచ్చి నిజం వంటిమాటల సరసన పచ్చి వ్యావహారికమనే మాటను చేర్చటం సమంజసమా? కుటుంబరావుగారి వ్యావహారికం పచ్చి వ్యావహారిక భాషకాదనుకొంటాను పండుతున్న వ్యావహారికమే. అందుకు ఉదాహరణ 19వ పేజీలో వారు వ్రాసిన వాక్యం "కాని మానవుడి మనః పద్మం అనుక్షణమూ వికసిస్తూనే ఉంటుంది"— (భారతిలో 1937 ఆగస్టులో వెలువడిన వ్యాసంలోనివాక్యం)—26వ పుటలో "అడిచినట్లయితే" అని ఉన్నది అదే వ్యాసం 28వ పుటలో "పొగరు అణచటానికి" అని ఉన్నది.

కొన్ని అభిప్రాయాలు "సాహిత్యానికి రాజకీయాల స్పర్శ ఉండరాదనే మూఢ విశ్వాసం మొదటి నుంచీ ఉన్నదికాదు. వాల్మీకి వ్యాసుడూ పచ్చి రాజకీయాలే రాసేశారు. పైపెచ్చు గెలుపొందిన పక్షాన చేశారు. (136వ పేజీ) "అయితే సాహిత్య కళకి చెందిన శిల్పం యొక్క(?) ఆశయం ప్రజలను మభ్యపెట్టడం కాదు. వారి దృష్టిని జీవితకష్ట సుఖాలు దగ్గర్నుంచి మరల్చి వాటి వెనక ఉండే కారణాల మీదికి మరల్చడం" (53వ పేజీ)

"ఒక సంఘటనను చిత్రించేది చిన్నకథ ఒక జీవిత భాగాన్ని చిత్రించేది నవల" (56వ పేజీ)

"సాహితి, శారద, ఏకి, భారతి, జయంతి, ఉదయిని, తెలుగుతల్లి అభ్యుదయం, ప్రతిభ మొదలైన సాహిత్య పత్రికలకు ఆంధ్రలోకం చూపిన ఆదరం చూస్తే దేశంలో సాహిత్య ప్రియులంటూ ఎవరైనా ఉన్నారా అనే సందేహం ఎవరికైనా కలుగుతూంది." (73 వ పేజీ)

"హాస్యాన్ని ఈ మూడు తరగతులుగా విభజించవచ్చుననుకుంటాను. (1) బుద్ధిని రంజింప జేసేది (2) హృదయాన్ని రంజింపజేసేది (3) చెవి కింపయినది" (109 వ పేజీ)

"జీవిత సత్యం", 'హాస్యవికత', 'అభ్యుదయం' మొదలైన మాటలు రాజకీయ పరిభాష అని అపోహ పడేవారు ఈనాడు కూడా చాలామంది ఉండడం శోచనీయం" (133 వ పేజీ).

"మద్రాసులో సాహితీపరుల వెంట తిరుగుతూ సాహిత్య గోష్ఠులలో పాల్గొనే ఒక "దొరసాని" నన్ను "నువ్వింకా కమ్యూనిస్టు కథలు రాస్తున్నావా?" అని ఒకసారి అడిగింది "నేను కమ్యూనిస్టును కాను మార్క్సిస్టు నన్నాను" (177 వ పేజీ)

"ఆట్టే ఆలోచిస్తే, జీవితం ఎంతగా మారినా, రచయిత కూ సమాజానికీ గల సంబంధంలో మార్పు రాలేదేమోననిపిస్తున్నది. వేదకాల పురుషులు సరిఅయిన రచనలే చేశారు" (215వ పేజీ)

1937 ఆగస్టులో భారతిలో వెలువడిన కుటుంబరావుగారి వ్యాసంతో యీపుస్తకం ప్రారంభమయింది. 1969 అక్టోబర్‌లో సంవేదన పత్రికలో వెలువడిన కుటుంబరావుగారి "కల్పనకు హద్దులు" అనే వ్యాసంతో పూర్తయింది. ఈ వ్యాసం ముగింపులో ఉన్న వాక్యాలు ఇవి "ఈ విషయాలన్నీ చెప్పటంలో నేను రెండు నమ్మకాలకు కట్టుబడ్డాను ఒకటి, సాహిత్యానికి సాంఘిక ప్రయోజనం ఉండాలన్నది. రెండోది, జీవిత చిత్రణ వాస్తవికంగా ఉండాలన్నది

ఒక రచయిత అభిప్రాయాలను పాఠకులకు పరిచయం చేసే పుస్తకాలను ప్రచురించుతున్నందుకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హవుస్‌ను అభినందించాలి. సాహిత్య ప్రయోజనం గురించి శ్రీ కొడవటిగంటి అభిప్రాయాలను తెలుసుకొనగోరే అభిమానులందరూ, తదితరులు కూడా చర్చించవలసిన అంశాలు చాలా ఉన్నవి ఈ 222 పుటల పుస్తకంలో.

—వి ఎస్, అవధాని

ప్రాచీన దాంపత్య సుఖము

విద్వాన్ మణిమంగళము పద్మనాభమ్‌గారు ప్రాచీన దాంపత్య సుఖము అనే ఈ పుస్తకంలో విలువైన కుటుంబ నియంత్రణ సూచనలు పొందు పరిచారు బిడ్డలు గలిగే విధం దగ్గరనుంచి సంతాన నిరోధం వరకు అనేక ప్రక్రియలను, పాటించతగ్గ ఆరోగ్య సూత్రాలు సమగ్రంగా వివరించారు, శ్రుతి, స్మృతి ఉపనిషదాది ఉద్గ్రంథములనుంచి ఇచ్చిన ఉదాహరణలు రచయిత కృషికి ఆయన పాండిత్యానికి నిదర్శనంగా వుండడమే గాక, గ్రంథప్రాశస్త్యాన్ని విడమరచి చెబుతాయి. యువతీయువకులందరూ చదువతగ్గ పుస్తకం. 116 పేజీల పుస్తకం. వెల రెండు రూపాయలు. ప్రతులకు ఎమ్. పద్మనాభమ్, 1/55 కృష్ణప్పనాయకన్‌గుంట వీధి, కొండితోపు, మద్రాసు—1. (ఊ. వ.)

గృహ వైద్యం

కర్త: శ్రీ వారపరాజు కోదండరామయ్య పాకెట్ సైజు 198 పేజీలు. వెల. రు. 1—50. ప్రచురణ · విర్ అండ్‌కో, రేపల్లె.

ఆంకపొంకాలుగా జనాభా పెరిగిపోతున్నా ఈ రోజుల్లో ఎంతమంది డాక్టర్నంటే మటుకు సరిపోతారు? డాక్టర్ బిల్లులు చెల్లించి వైద్య సౌకర్యం పొందగలవారేపాటి మంది - ఈ సమస్యల పరిష్కారం కోసమే గృహవైద్యం.

తియ్యటి మందులు, అందుబాటు ధర, చికిత్స సదుపాయం వల్ల ఇటీవల హోమియోపతి వైద్యం, పలుకుబడి సంపాదించుకుంది. ఇప్పుడీ చిన్న పుస్తకంలో కోదండరామయ్యగారు తమ 40 సంవత్సరాల అనుభవంతో నిత్యావసరాలైన అరవై మందుల, కీలక లక్షణాలను వివరించారు.

ఈ మందులు మోతాదు కాస్త హెచ్చినా తగ్గినా ఫరవాలేదు, నిరపాయకరమైనవి— అని డాక్టరుగారు అభయ మిచ్చినా, 'గృహవైద్యం' అమలు చేయటాని క్కూడా తగినంత అనుభవం ఉండే తీరాలి.

సర్దార్ భగత్‌సింగ్

రచన. శ్రీ 'శంకర్' 110 పేజీలు. రు. 2.50. ప్రచురణ శంకర్ పబ్లికేషన్స్, సూర్యారావుపేట, విజయవాడ—2.

విప్లవ వీరుడు భగత్సింగ్ జన్మదినోత్సవ సందర్భంగా మన భారత ప్రభుత్వం 19—10—68న స్మారక తపాలా బిళ్ళ విడుదల చేసి ఆయన్ని గౌరవించింది.

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రను విజయవంతం చేసిన మహాయోధులలో అగ్రగణ్యుడు భగత్‌సింగ్ అతడు ఉన్నత జ్యోతి, త్యాగమూర్తి, దేశసేవా దురంధర చక్రవర్తి ఉరిశిక్షకు కూడా వెనుదీయని మేటి ధీరుడు.

'ఈ పోరాటం నాతో మొదలవ లేదు, నాతో అంతం కాదు ధనికవర్గం, పెట్టుబడిదారీ వర్గం అంతరించి సోషలిస్టు ప్రభుత్వం ఏర్పడే వరకూ సాగుతూనే వుంటుంది మేమీ పోరాటపు గొలుసులో లింకుల వంటివారం'—ఇవి భగత్సింగ్ కడపటి మాటలు.

శాంతి సమరం జరిపిన గాంధి మహాత్ముడి పేరు వున్నంత కాలమూ భగత్‌సింగ్ పవిత్ర నామం మనకు వినిపిస్తూనే వుంటుంది భగత్సింగ్ పేరు నిమిత్తమాత్రంగా సమగ్రమైన విప్లవోద్యమ చరిత్ర వివరింపబడింది పుస్తకంలో.

శివకుమారి

శ్రీ వేంకటేశ్వర ప్రార్థన

పద్యశతకం. వేంకటేశ్వరా అన్న మకుటంతో 109 పద్యాలూ చక్కని శైలిలో సాగిపోయిన ఈ శతక రచయిత శ్రీమణిమంగళము పద్మనాభమ్. వెల 62 పైసలు. ప్రతులకు ఎమ్. పద్మనాభమ్. 1/55 కృష్ణప్పనాయకన్ గుంటవీధి, కొండితోపు, మద్రాసు—1.

Edited Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

ఫలితాలని నిర్ణయిస్తుంది. పోటీలో పాల్గొనేవారందరూ ఆ నిర్ణయానికి బద్ధులై ఉండాలి ● ఈ సందర్భంగా ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపబడవు ● 1969 లో విడుదలైన తెలుగు చిత్రాలననుసరించి పోటీదారులు బాలట్ పత్రాలని సిరాతో రాసి పంపాలి (చిత్రాల జాబితాని 16-1-70 సంచికలో వేశాము). ● పోటీ ఫలితాలు 'ఆంధ్రసచిత్రవారపత్రిక ఉగాది ప్రత్యేకసంచిక'లో ప్రకటించబడతాయి. ● బాలట్ పత్రాలను 'ఆంధ్రసచిత్రవారపత్రిక-సింథాల్ పోటీ', కేరాఫ్ ఆంధ్రసచిత్రవారపత్రిక, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1కి పంపాలి. కవరు మీద "ఆంధ్రసచిత్రవారపత్రిక - సింథాల్ పోటీ" అని స్పష్టంగా రాయాలి.

గమనిక: ఈ పోటీకి మావద్ద సరైన సమాధానం అనేది ఏదీ లేదు. పోటీదారులు బాలట్ పత్రాలలో యిచ్చిన ప్రాముఖ్యతనుబట్టి సరైన సమాధానాన్ని తయారుచేయడం జరుగుతుంది.

బాలట్ పత్రం

ఉత్తమ చిత్రం	ఉత్తమ దర్శకుడు	ఉత్తమ నటుడు	ఉత్తమ నటి

ఉత్తమ సహాయనటుడు	ఉత్తమ సహాయనటి	ఉత్తమ హాస్యనటుడు	సంగీతదర్శకుడు

ఆంధ్రసచిత్రవారపత్రిక అంటే నాకు ఎందుకు యిష్టం (6 మాటలకు మించకుండా) ------------------------

----

సింథాల్ సబ్బు అంటే నాకు ఎందుకు యిష్టం (6 మాటలకు మించకుండా) ------------------------

----

మీ నిబంధనలన్నింటికీ నేను బద్ధుడను/బద్ధురాలను. పోటీదారుని సంతకం ------------

పోటీదారుని పూర్తి పేరు ------------------------

పూర్తి చిరునామా ------------------------

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

